
4-2-66



రాజనీతికి రూపకల్పన చేసిన నాటికీ, నేటికీ
అభిమానధనుడైన ఏకైక రారాజుగా
మదిలో నిలిచిపోయిన సుయోధన
సార్వభౌముని సుమనోహరగాథ!
నేడే చూడండి!
రామకృష్ణ : ఎన్. ఎ. టి కంబైన్స్ వారి
శ్రీకృష్ణపాండవీయం
యన్.టి. రామారావు B.A. నిర్మాత: త్రివిక్రమరావు

ఉత్తరాలు

వ్యాసాలు

21—1—66 ఆంధ్ర పత్రిక వార పత్రికలో ప్రచురించిన "క్రికెట్ సర్వజ్ఞుడు విజ్జీ" అన్న వ్యాసం నన్నెంతో ఆకర్షించింది. శ్రీ గోపాలరత్నంగారు, భారత దేశ క్రికెట్ ఆట పితామహుడైన 'విజ్జీ'ని గురించి చక్కగా వ్రాశారు చాలా మందికి 'విజ్జీ' కేవలం క్రికెట్ 'విజ్జీ' గనే తెలుసు. శ్రీ గోపాలరత్నంగారు, విజ్జీకి ఇతర విషయములలో గల ప్రాముఖ్యాన్ని కూడా చక్కగా తెలియపరచారు

బి. ఆర్. ఎస్. ప్రసాద్ (విజయవాడ)

వనితాలోకం

14—1—66 సంచికలో ప్రచురించిన 'పాశ్చాత్యానుకరణ ఎంత వరకూ?...' అన్న విశాఖగారి వ్యాసం చక్కగా వుంది.

పాశ్చాత్యులనుంచి మనం నేర్చుకున్నది చాలా వుంది. ఇంకా నేర్చుకోవలసింది కూడా ఎంతో వుంది. యుక్తా యుక్త విచక్షణా జ్ఞానం లేకుండా గుడ్డిగా వారి ఆచార వ్యవహారాలను అనుసరిస్తూ, మనం చెడిపోవడానికి కారణం పాశ్చాత్యుల ప్రభావమేనని దుయ్యబట్టడ మంత దౌర్భాగ్యపు పని మరొకటి లేదు.

అయితే, రచయిత్రి స్నేహితురాలు (అమెరికా) చేసిన విమర్శ సహేతుకంగా లేదు. వేష భాషలు అధునాతనంగా ఉంచుకొన్నంత మాత్రాన మన సత్సంప్రదాయాలనూ, ఆచారాలనూ మరచిపోవాల్సిన అగత్యం ఏముంది? ఎక్కడున్నాసరే, మన ఆచారాలను అమల్లో పెట్టగలగడంలో సిగ్గూ, సంకోచం, ఉండకూడదు. అయితే అందరూ అలా వేషాలను విడిచి పెట్టలేకపోతున్నారు. అది దురదృష్టకరమైన విషయం అసలు నిశిత దృష్టితో ఆలోచిస్తే ఆచార వ్యవహారాల ఆచరణకూ, ఆధునికతకూ ఏమీ సంబంధంలేదు. ఇది సత్యం.

మహతి (ఉప్పలపాడు)

* * *

ఆర్. వెంకటరెడ్డిగారి "యువతీ యువకుల్లో పఠనాసక్తి" నన్నెంతో ఆకర్షించింది. నిజంగా అటువంటి వ్యాసం ఈ మధ్య రాలేదు అంటే అతిశయోక్తి కాదు. కాని వ్యాసంలో ఒకచోట "యువతులు చదివే ఎక్కువ భాగం పనికి రాని చెత్త. వాస్తవానికి దగ్గరిగా ఉండేది కూడా కావు" అని చాలా నిశితంగా యువతులను విమర్శించారు. ఇది నా దృష్టిలో మాత్రం ఏమీ బాగులేదు. ఈ పై వాక్యం తప్ప మిగతా భాగం చాలా చాలా బాగుంది. రచయితకు నా ధన్యవాదాలు.

వసుమతి (న్యూఢిల్లీ)

శిరోజాలంకరణ

గొడుగు ముడి (నాల్గవ బొమ్మ నాకు) బాగా కుదిరినది. మావారు కూడ చాల బాగుందని మెచ్చుకున్నారు. కాని పొడుగాటి శిరోజాలు కలవారికి మాత్రమే ఈ ముడి వేసికొనుటకు వీలుగా ఉంటుంది.

శ్రీమతి రాధా మురళీధరరావు (పూనా)

కథలు

శ్రీ లక్కుండి వేణుగోపాలరావుగారు రచించిన 'తప్పు చేశాను' బాగున్నది కథకులు ఆ పది రూపాయలు ఇవ్వకపోతే కథ ఎలా ఉండేదో! ఇవ్వకపోయినా బాగుండేది. అందుకే పశ్చాత్తాపపడ్డారు తప్పు చేసినందుకు. ఒకప్పుడు మంచి చేయకపోతే చెడు ఎదురు వస్తుంది. అలాగే జరిగింది. కాని పది రూపాయలు ఇవ్వటంలో మంచి పెద్దల కలయిక వుంది ఒకటి పాపకు రక్షణ దొరకటం— తాత పోవటం.

శ్రీ భమిడిపాటి వెంకట రమణగారి "వాన" కూడ బాగున్నది.

వాణి సబ్బవీసు (హైదరాబాదు)

* * *

21—1—66 సంచికలో ప్రచురించిన శ్రీ భమిడిపాటి వెంకట రమణగారి కథ "వాన" కాదు. కన్నీటి వాన! ఎంతో చక్కని సీరియస్ రచన. ఇటువంటిది ఇటీవల తెలుగులో చదివి చాలా రోజులయింది. రచయితకి అభినందనలు. రచన చివరన బాబుగాడు అన్న మాటలు "ఏటిలో మునిగి పోయినా మన ఇల్లే బాగుంది నాన్నా!" బాలవాక్కయినా బ్రహ్మ వాక్కు. రచయితకి 'కసి' ఎంత వుందో అంత నిగ్రహం కూడ ఉండడం ఎంతో మెచ్చుకో తగ్గ విషయం.

చిర్రావూరి సర్వేశ్వరశర్మ (విజయనగరం)

* * *

21—1—66 సంచికలో కళ్యాణి కథలో శకుంతల ముకుందరావు ఒక కారులో కూర్చుని మద్రాసు వెళుతుంటారు 39 వ పేజీ మొదటి పేరాలో శకుంతల ముకుందరావుతో సంభాషిస్తూ, "నా ఇంట్లో దానికి ఆ భావం రాలేదు. రాదు కూడా! అంటూ గంభీరమైన చూపులతో ఆమె ఆనందరావును ముంచివేసింది" అని వ్రాశారు. అక్కడికి ఆనందరావు ఎలా వచ్చాడు?

జె. గోవింద చౌదరి (బళ్లారి)

* * *

"నిత్య జీవితంలో మనం ఎన్నో సంఘటనలను చూస్తుంటాం. రోడ్డు ప్రక్కన, బిచ్చం అడుక్కునే వాళ్ల దుస్థితిని, హృదయానికి హత్తుకొనేలా రచన చేశారు శ్రీ వేణుగోపాలరావుగారు "తప్పుచేసాను" కథ చదువుతున్నంతసేపు కళ్లు కన్నీళ్లతో నిండిపోయాయి. నిజంగా చాల బాగుంది. రచయితకు నా అభినందనములు తెలుపుతూ, ముందు ముందు కూడ ఇటువంటి కరుణరస ప్రధానమైన, కథలను మా కందిస్తారని ఆశిస్తూ—

నిర్మల, రవి, శాంతి (హైదరాబాదు)

సినిమా

సంక్రాంతి సంచికలో మీరు సినిమా శీర్షికలో, మన్రో గురించి ప్రచురించిన వ్యాసంలో, వేసిన చిత్రము మన్రోది కాదు బహుశా అది రీటా హేవర్త్‌ది అయివుంటుంది.

యింటి చంద్రశేఖరరావు (విజయవాడ)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 4-2-66

విశ్వావసు నా॥ సం॥ మాఘ మాస శుద్ధ చతుర్థి

సంపుటము: 58 సంచిక: 23

స్థాపితము
1908

*

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

క్రొత్తరేట్ల ననుసరించి 14-1-1966 మొదలు ఆంధ్రసచిత్ర వారపత్రిక చందా వివరాలు.

భారతదేశం

	పోస్టుద్వారా
	రూ. పై.
సంవత్సర చందా	19.25
6 మాసముల చందా	9.62
3 మాసముల చందా	4.80

ఇతర దేశాలకు

ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	24.50
అర సంవత్సర చందా	12.25

రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కాక విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం కూడా లేదని గుర్తించ ప్రార్థన.

సం॥

మనలో మాట

ఈవారం శ్రీ శ్రీకృష్ణ తమ 'ఢిల్లీలేఖ' పంపారు. ఇటీవలే జరిగిన ప్రధాన మంత్రి ఎన్నికమీద ఆయన చేసిన వ్యాఖ్యానం ఇంతదాకా వెలువడని కొన్ని విషయాలు తెలుపవచ్చు...

* * *

1966లో భారతదేశం రెండురంగాలలో ఇద్దరు నాయకులని కోల్పోయింది. శ్రీ హోమీ జహంగీర్ భాభా మరణం దేశానికి తీరనిలోటు. ఆయన జీవిత చరిత్రని టూకీగా చెప్పే చిన్న వ్యాసం ఒకటి ఇదే సంచికలో వేస్తున్నాము...

* *

గత వారం ప్రచురించిన 'ఇంగ్లండ్ అంటే ఇంతేనా' వ్యాసం రచయిత్రి శ్రీమతి జంధ్యాల రుక్మిణీ రామకృష్ణగారు ఆక్స్‌ఫర్డ్‌లో ఉంటున్నారు. ఇంతకు ముందు ఆమె రాసిన కథ ఒకటి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో పడింది....

* * *

శ్రీ కె. కామరాజ్ దేశంలోకల్లా ఎక్కువ పలుకుబడికల వ్యక్తి అనటంలో అతిశయోక్తి లేదు. కొత్త ప్రధాన మంత్రి ఎన్నిక కావటానికి ఆయనే ఎక్కువ కారకులు అని అందరూ అనుకుంటున్నారు. ఈ రాజకీయాలలో ఆయన పాత్రని గురించి 'ఒక విలేఖరి' ఇచ్చిన చిన్న వ్యాసం ఒకటి ఈ వారం ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురిస్తున్నాము.

* * *

సినిమా నటిగా అఖిలభారత ప్రసిద్ధి పొందిన శ్రీమతి భానుమతీ రామకృష్ణ ఆమె 'అత్తగారి' కథలకోసం సాహిత్య అకాడమీ వారి బహుమతి పొందటమే కాక నటిగా 'పద్మశ్రీ' బిరుదు కూడా సంపాదించుకున్నారు. హైదరాబాదులో శ్రీమతి భానుమతికి జరిగే సన్మానం గురించి పైవారం ఒక ప్రత్యేక వ్యాసం వేద్దామనుకుంటున్నాము...

విషయానుక్రమణిక

ముఖచిత్రం: 'మొనగాళ్లకు మొనగాడు' చిత్రంలో నటి రత్న.

ప్రధాని పదవి అంటే మాటలా?


















న్యూ ఢిల్లీ లేఖ

మంత్రివర్గం నిర్మాణం కిటుకు: ప్రధాని పదవికి సంజీవరెడ్డి పేరు సూచన!

జనవరి 24 వ తేదీ శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆరోజు ఒక కొత్త దశ ప్రారంభమయింది.

కొత్త మంత్రివర్గం నిర్మాణం బయటికి కనిపించినంత తేలికగా జరగలేదు. రెండు 'రాజీలు' బయటపడక తప్పలేదు— శ్రీ జగ్ జీవన్‌రామ్ మంత్రి కావటం, శ్రీ సుఖాడియా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కావటం. శ్రీ ఎ. పి. జెయిన్‌మాత్రం తొందరపడి తన 'భవిష్యత్తు'ని పాడు చేసుకున్నారు. కేరళ గవర్నర్ అయి లోక్‌సభ సీటుని ఎలాగూ పోగొట్టుకున్నారు. మళ్లీ మంత్రి పదవికోసం ఆశపడి గవర్నర్ గిరి పోగొట్టుకున్నారు. కొంత కాలం ఆయన రాజకీయంగా 'అరణ్యవాసం' చెయ్యవలసిందే.

శ్రీయుతులు పట్నాయక్ (ఒరిస్సా,) డి. పి. మిశ్రా (మ. ప్ర.) కూడా కొన్ని బేరాలు చేశారుట. అవి ఎటువంటివో ముందు ముందు తెలుస్తుంది.

"సిండికేట్"లో ప్రముఖస్థానం కల శ్రీ సంజీవరెడ్డిగారు ప్రధానమంత్రి పదవికి అభ్యర్థిగా నిలబడదలచి కొంత దెబ్బ తిన్నారు. సాధారణంగా కాబినెట్‌స్థాయిలేని 'రవాణా, సివిల్ విమాన రవాణా' శాఖ ఆయనకి ఇచ్చారు. వెనువెంటనే శ్రీ భాభా విమాన ప్రమాదంలో చనిపోయారు....

దక్షిణ ప్రాంతాల అయికమత్యం కూడా దెబ్బతిన్నది. శ్రీ హనుమంతయ్య మైసూరు వోట్లు విడిపోయేట్లు చేశారు. అంటే దక్షిణ దేశం 'బాల్కనయిజ్' అవటం మొదలయిందన్నమాట. రెండు సంవత్సరాల క్రితం ఈ ప్రాంతం రాష్ట్రాలు కలిసి కట్టుగా ఉండేవి. నేడు అంత కలిసిలేవు— శ్రీమతి గాంధి ఎన్నికవల్ల.

అందుకని ఉత్తరదేశం రాష్ట్రాలూ, హిందీ రాష్ట్రాలూ ఎంతో అయికమత్యం చూపించాయనికాదు. అంతేకాక, సంజీవ రెడ్డి అభ్యర్థిత్వాన్ని తోసి పుచ్చి దక్షిణ ప్రాంతాలవారితో భేదాలు పెంచుకున్నాయి.

తను ఓడిపోతానని శ్రీ మొరార్జీదేశాయికి ముందే తెలుసు. ఆయనకి 169 వోట్లు వచ్చాయి. వీటిలో చాలా మైసూరు, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, యు. పి. బీహార్‌లనుంచి వచ్చాయి. అసలు నూరు వోట్లు ఉన్నా ఆయన పార్టీలో గమనించ తగ్గ వ్యక్తిగా ఉండేవాడు.

శ్రీమతి గాంధికి స్వంత వ్యక్తిత్వమంటూ లేకపోలేదు. ఈ సంగతి నందాకి అంతరంగికశాఖ మంత్రిత్వం ఇవ్వటానికి ఆమె ఇష్టపడకపోవటంతోనే తెలిసిపోయింది ఢిల్లీలో వారికి. చివరికి ఆయనని రక్షించింది ఆయన జ్యోతిష్కుడు శ్రీ హవేరీ రావ్‌కాదు, శ్రీ కామరాజ్. ఇంకా అనుభవం చాలలేదు కాబట్టి శ్రీమతి గాంధి శ్రీ కామరాజు వత్తిడికి లొంగవలసి వచ్చింది. కాని, శ్రీ నందా ప్రధాన మంత్రికి దూరమయిపోయారని అందరూ గ్రహించారు. ఈ పాఠాన్ని ఆయన మరవకుండా ఉంటే మంచిది.

శ్రీ సత్యనారాయణసిన్హా సంగతే అంత బాగాలేదు. 'కమ్యూనికేషన్స్' శాఖ ఆయనకి ఇవ్వటానికి ప్రధానమంత్రి ఇష్టపడలేదు.

ఇక జగ్‌జీవన్‌రామ్‌గారి సంగతి. ప్రధాన మంత్రి ఆప్తులు కొందరు ఆయన్ని తీసుకోవద్దన్నారు. ఆఖరికి, "కామరాజ్ జట్టు," జగ్‌జీవన్‌రామ్, సచీంద్ర చవుదరి, అశోకమెహతా 'లోపలికి' వచ్చారు. హుమయూన్ కబీర్, అశోకసేన్‌లు 'బయటికి' వెళ్లారు — ఎన్నికలు త్వరలో రానున్నాయి కాబట్టి శ్రీదేశాయిని బలపరిచే పనులుగాని, ఎన్నికల విరాళాలు తగ్గించే పనులుగాని చెయ్యరాదన్న సిద్ధాంతాన్ని అనుసరించి.

కొత్త దశ వచ్చిందని ముందే అన్నాను. ఈ దశ ఎలా ఉంటుందో. శ్రీమతి గాంధి విధానాలే నిర్ణయిస్తాయి. తన తండ్రిలాగే దేశ ప్రజల ప్రేమాభిమానాలు ఆమెకి ఉన్నాయి. ఆయన పద్ధతులు తనూ చూపింది. విదేశాలలో ఆమె పేరు అపరిచితంకాదు.

అయితే శ్రీ నెహ్రూకి, సర్దార్ పటేల్, గోపాలస్వామి అయ్యంగార్, మవులానా అజాద్ వంటి నాయకుల సహాయం ఉండేది. అటువంటివారు ఒక్కరూ శ్రీమతి గాంధి పార్టీలో నేడు లేరు. అయినప్పటికీ కొందరి సహాయం ఆమెకి అవసరం. అమెరికాలోవలె ఒక "మేధావుల సభ" ని ఏర్పరచుకుంటే మంచిదని కొందరు అంటారు. ఈ సభలో ఎటువంటివారు ఉండాలి? అమెరికాలో భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ, రష్యాలో ఈ దేశం రాయబారి శ్రీ టి. ఎన్. కవుల్‌లు కాక మాజీ ఆర్థిక మంత్రి టి. టి. కృష్ణమాచారి ఆమెకి మంచి సలహాదార్లుగా ఉండగలిగినవారు.

పై వారాలలో ఆమె అభిప్రాయాలు, వ్యూహాలు ఎలా ఉన్నాయో తెలుసుకుంటాము. శ్రీ దేశాయి బలాన్ని ఆమె చులకన చెయ్యటం మంచిదికాదు, తనకి వోటు వేసిన వారి విశ్వాసాన్ని అతిగా నమ్మటమూ మంచిది కాదు. నిజం చెప్పాలంటే ఆమె అనుచరులు కొందరు శ్రీ నెహ్రూ దేశానికి వదిలిన దురదృష్ట గ్రహాలు!

శ్రీమతి ఇందిరా గాంధికి దేశ ప్రజల శుభాకాంక్షలు కావలసినంత ఉన్నాయి. ఆమె విజయం దేశంలోని ప్రజాస్వామ్యానికే విజయం.

—శ్రీ కృష్ణ

హెచ్. జె. భాభా



"దేశ జనాభివృద్ధి ప్రభుత్వం ఆశయం కాబట్టి గణిత, తత్వ, రసాయన, దేహ నిర్మాణశాస్త్రాలు(వేద్య)... పాశ్చాత్య పద్ధతిని ప్రోత్సహిస్తుంది" అని 1823 లో బెంగాల్ లో భారతీయులకోసం ఒక సంస్కృత పాఠశాల స్థాపించాలని అప్పటి కమిటీ సిఫార్సు చేసిన సందర్భంలో రాజా రామమోహనరాయ్ అన్నారు. అటువంటి వ్యక్తులకి అప్పటినుంచి ఇటువంటి భావాలు లేకపోతే ఈ శతాబ్దంలో హోమీ జహంగీర్ భాభా వంటి శాస్త్రజ్ఞులు పైకి రావటానికి ఇంకా తక్కువ అవకాశాలు ఉండేవేమో! మనదేశం ఇంకా ముందుకు సాగాలంటే వైజ్ఞానికాభివృద్ధి ఎంతో కావాలి. బొంబాయివద్ద పరమాణు పరిశోధన కేంద్రం శ్రీ భాభా కృషికి, ప్రతిభకి ఒక గొప్ప నిదర్శనం. చిన్నాం, కొంతకాలం క్రితం ప్రపంచంలో ఏటంబాంబులని నిర్మించగల అయిదారు దేశాలలో భారతదేశం ఒకటని ఐక్య రాజ్యసమితి ఒక రిపోర్టులో చెప్పింది. అంటే భారతదేశం సాంకేతికంగా అంత దాకా పురోగమించిందన్నమాట. కాని, మన విధానాలవల్ల ట్రాంబేలో అణ్వస్త్రాల నిర్మాణ ప్రయత్నాలు జరగటానికి వీలు లేకపోయింది. విధ్వంసక శక్తికన్నా నిర్మాణాత్మక శక్తినే పెంపొందించటం అవసరం అని గుర్తించిన నాయకులలో శ్రీ భాభా ఒకరు. ఈ సిద్ధాంతాన్ని ఆయన పూర్తిగా పాటించారు. పరమాణువులకి సంబంధించిన పరిశోధన ఆయన నాయకత్వంకింద ఉత్సాహంగా సాగింది. జనవరి 24 వ తేదీ యూరప్ లో కూలిపోయిన ఎయిర్ ఇండియావిమానంలో ప్రాణాలు కోల్పోయిన శ్రీ భాభా వయస్సు 56 సంవత్సరాలు. ఆయన తండ్రి ఒక బొంబాయి లాయరు. బొంబాయిలో చదువుపూర్తి చేసి హోమీ భాభా కేంబ్రిడ్జిలోని కాయస్ కాలేజిలో పరిశోధనలు జరిపారు. 'మెసాన్' అనే పరమాణు కణం కనిపెట్టటానికి తోడ్పడ్డారు. హైట్లర్ తో కలిసి విశ్వకిరణాలకి సంబంధించిన సిద్ధాంతాలని ప్రతిపాదించారు. రెండవ ప్రపంచయుద్ధం సమయంలో బెంగుళూరులోకి వచ్చి అక్కడ ఇండియన్ ఇన్స్టిట్యూట్ లో మరికొంత పరిశోధన జరిపి, చివరికి బొంబాయిలో (తనే స్థాపించటానికి ఎంతో కృషిచేసిన) టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసర్చిలో చేరారు. తరువాత ట్రాంబే లోని ఎటామిక్ ఎనర్జీ కమిషన్ సంస్థకి అధిపతి అయ్యారు. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రధాని అయినప్పుడు మంత్రివర్గంలోకి రమ్మన్నారుటకాని శ్రీ భాభా ఇష్టపడలేదుట. ఈ వైఖరి మనదేశంలో చాలా అరుదు. వైజ్ఞానిక పరిశోధనకోసం ఉన్నత ఉద్యోగాలని వదులుకునేవారు ఎవరో కాని ఉండరు.

హోమీ భాభా గొప్ప శాస్త్రజ్ఞుడే కాదు. సంగీతంలో మంచి అభిరుచికల మనిషి. చిత్రకారుడుకూడా! ఇటువంటి సమయంలో ఆయన్ని కోల్పోవటం మన దురదృష్టం. ఇకముందు కూడా ఆయన నెలకొల్పిన సంస్థలని మరింత అభివృద్ధి చెయ్యటంఆయన స్మృతికి మనం చెయ్యగలిగిన గౌరవం.

కె. ఖాదర్.

శ్రీమతి ఇందిర...



మాజీ ఆర్థికమంత్రి, ఏకైక ప్రత్యర్థి అయిన శ్రీ మొరార్జీ దేశాయ్‌ని ఓడించి, కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకత్వానికి శ్రీమతి ఇందిరా గాంధి 186 వోట్ల మెజారిటీతో ఎన్నిక అయినారు. జనవరి 19 వ తేదీ మధ్యాహ్నం గం. 11—30 నిముషాలకు యీ ఎన్నిక ప్రారంభమయింది. శ్రీమతి గాంధికి 355 వోట్లు రాగా, శ్రీ దేశాయ్‌కి 169 వోట్లు మాత్రమే వచ్చాయి. రెండు వోట్లు చెల్లలేదు. కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకత్వానికి ఎన్నిక జరగటం భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యానంతరం యిదే ప్రథమం.

శ్రీమతి ఇందిరాగాంధి అభ్యర్థిత్వాన్ని తాత్కాలిక ప్రధాని శ్రీ నందా ప్రతిపాదించగా, మంత్రి శ్రీ సంజీవరెడ్డి బలపరిచారు. శ్రీ దేశాయ్ పేరును శ్రీ హనుమంతయ్య ప్రతిపాదించగా, శ్రీ తిక్కారాం పాలీవాల్ బలపరిచారు. ఈ ఎన్నిక సమావేశం ముందు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ ప్రసంగించారు.

నూతన ప్రధాని

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఏకైక పుత్రిక శ్రీమతి ఇందిరా గాంధి. 1917 సంవత్సరంలో జనవరి 19 వ తేదీన అలహాబాదులో జన్మించిన శ్రీమతి ఇందిరకు చిన్ననాటినుంచే రాజకీయాలలో మంచి ప్రవేశం వుంది. తాతగారైన శ్రీ మోతీలాల్ నెహ్రూ, తండ్రిగారైన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు యిద్దరూ ఆనాటి స్వాతంత్ర్యోద్యమాలలో సన్నిహిత సంబంధాన్ని కలిగినవారు కావటం ఇందుకు ఒక కారణం. ఆ రోజుల్లో తమ ఇల్లు 'ఆనందభవన్'లో స్వాతంత్ర్య పోరాట కార్యక్రమానికి సంబంధించిన విర్ణయాలు జరుగుతుండేవి. ఒకరకంగా యీ 'ఆనంద భవన్' అప్పటి రాజకీయ నాయకులకు కేంద్రం. అందువల్లనే, శ్రీమతి ఇందిర కూడా ఆ వాతావరణంలోనే నివసం అయిపోయారు. 'క్విట్ ఇండియా' ఉద్యమ కాలంలో ఆమె ఒక సంవత్సరంపాటు 'కారాగారం'లో ఉండిపోయారు.

శ్రీమతి గాంధి 1955 లో కాంగ్రెస్ కార్యవర్గ సభ్యురాలయినారు. క్రమేణా, కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో అవకాశం లభించింది. అప్పటినుండే కాంగ్రెస్ సంస్థతో విడదీయరాని సంబంధాన్ని ఏర్పరచుకొన్నారు.

1959 లో వారు కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎన్నికయినారు. దీనితో ఆ కుటుంబంలో మూడవ వ్యక్తికి (మోతీలాల్, జవహర్‌లాల్ తరువాత) శ్రీమతి గాంధికి యీస్థానం లభిస్తున్నది.

శ్రీమతి గాంధి 1942 లో శ్రీ ఫిరోజ్ గాంధిని వివాహం చేసికొన్నారు. ఎక్కువ సంవత్సరాలుగా లోక్‌సభలో సభ్యులుగావున్న శ్రీ ఫిరోజ్ ఇటీవలనే అకాల మృత్యువు కి గురి అయ్యారు. వీరికి యిద్దరు పిల్లలు—రాజీవ్, సంజీవ్. ఇద్దరూ ఇంగ్లండ్‌లో చదువుకొంటున్నారు.

శ్రీమతి గాంధి ప్రపంచంలోని పలు దేశాల్లో విస్తృతమైన పర్యటనలు చేశారు. సంఘ సేవకురాలుగా కూడా వారు మంచి కీర్తి ప్రతిష్ఠలను సంపాదించారు.

శ్రీమతి గాంధి కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వుండే రోజుల్లో, జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ యిలా అన్నారు: ఇందిర నాకు మొదట స్నేహితురాలు, తర్వాత నాకు అనుయాయిని, ఇప్పుడు నాకు నాయకురాలు.

—ఒక విలేఖరి



ప్రజల నాయకుడు

కొన్ని దేశవాళీ పద్ధతులని బహిరంగంగా అలవాటు చేసుకోనక్కర లేని భారత రాజకీయ నాయకులలో శ్రీ కామరాజ్ ఒకరు. విరుధునగర్ మునిసిపల్ ఎన్నికలతో ప్రారంభించి భారతదేశానికి ఎవరు ప్రధానమంత్రి అవాలో నిర్ణయించగలిగినవారిలో ముఖ్యులు కాగలిగినా ఆయన వాలకంలో పెద్ద మార్పు లేవీ వచ్చినట్లు కనిపించవు. అదే నిరాడంబర వైఖరి, తక్కువ ప్రసంగం ఇంకా గమనించవచ్చు. ఇంగ్లీషు కులానికి చెందినవాడు కాదని జవహర్‌లాల్ నెహ్రూ ప్రశంసించిన శ్రీ కామరాజ్ ఒక విధంగా చూస్తే నిజమయిన 'ప్రజా నాయకుడు.' కాని ఆయన నిరాడంబర వైఖరి వెనుక దాగి ఉన్న రాజకీయ నైపుణ్యం ఇప్పుడు బయట పడిన సత్యం కాదు. మద్రాసులో ఆయన 'కింగ్ మేకర్'గా ఎప్పుడో కీర్తి సంపాదించుకున్నారు. కుమారస్వామి రాజా, ఓమాండూర్ రామస్వామి రెడ్డియార్, సి. రాజగోపాలాచారి వరసగా ముఖ్యమంత్రులయి తర్వాత తప్పుకోవలసి రావటమే ఈ కీర్తికి కారణం అని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఆంధ్ర ప్రాంతాలలో కాంగ్రెసుపార్టీ దెబ్బ తిన్నప్పుడు శాసన సభలో ప్రతిపక్షం వారిని అరికట్టేందుకు మళ్ళీ శ్రీ రాజగోపాలాచారిగారిని తీసుకురావలసి వచ్చినా సమయం వచ్చేసరికి ఆయనని పంపించి వెయ్యటం జరిగింది. ఆ తర్వాత శ్రీ కామరాజ్ స్వయంగా ముఖ్యమంత్రి పదవిని చాలా కాలం అలంకరించారు. ఆయన పాలనలో మద్రాసురాష్ట్రం ఎంతో ముందుకు సాగింది. ఇది చాలావరకూ దేశ ప్రజల కృషిమీద ఆధారపడినదేకాని రాజకీయ [illegible]

విధానాలు కూడా తోడ్పడ్డాయన టంలో సందేహంలేదు. 1962 ఎన్నికల తర్వాత ఏర్పరచిన మంత్రివర్గాలలోకెల్లా చిన్నది మద్రాసు మంత్రివర్గం! ఇది శ్రీ కామరాజు రాజకీయ నైపుణ్యానికి తార్కాణం. ఇంతేకాక, 'కామరాజు పథకం' కింద రాజీనామా చేసి, శ్రీ భక్తవత్సలమే ముఖ్యమంత్రి కావాలనుకున్న వర్గాన్నే బలపరచటం ఈ నైపుణ్యానికి మరొక తార్కాణం.

రాజకీయాలలో—తక్కిన విషయాలలో వలెనే—ఏది ధర్మమయిన పద్ధతో ఏది కాదో చెప్పటం కష్టం. 1964లో తాము అభ్యర్థిగా నిలబెట్టిన శ్రీమతి గాంధీని సుమారు 68 శాతం వోట్లతో గెలిపించారు. శ్రీమతి గాంధీది మంచి గెలుపే, ఆమెకి ఎదురుగా వోట్లు వేసినవారి ధైర్యాన్ని కొంత దాకా మెచ్చుకోవలసినదే—కాని మామూలుగా పాటించే రాజకీయ పక్షాల ఎన్నిక నిబంధనలని ఈవిధంగా పక్కకితోసి వెయ్యటంవల్ల ఏర్పడటానికి అవకాశం ఉండే పరిణామాలు ఎటువంటివి అయి ఉంటాయి? ఎంత, 'రాజకీయాలేకదా' అనుకున్నప్పటికీ కొన్ని 'సభ్యత'లని పాటించకపోవటంవల్ల పార్టీ 'ఆరోగ్యం' కూడా [illegible] ఒక [illegible] ప్రవేశించింది. ఈ కథ నిజమయినా కాకపోయినా చివరి చివరిదాకా జవహర్‌లాల్ నెహ్రూ కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధిని శ్రీ మొరార్జీదేశాయ్‌కి ప్రత్యర్థిగా నిలబెట్టాలనే యుక్తి ఎవరికీ తట్టలేదనిమాత్రం అనిపిస్తుంది. ఎవరి వోట్లవల్లనైతే అంత పెద్ద మెజారిటీతో శ్రీమతి గాంధి పార్టీ నాయకురాలిగా ఎన్నిక అయ్యారో ఆ రాష్ట్రాల నాయకుల మధ్య, 'ఎవరిని మొరార్జీకి ఎదురుగా పెట్టి చేయించా'లనే విషయమంపై పెంపుకై



భారతప్రధానికి, కాంగ్రెస్ ప్రధాని అభినందనలు.

తో 'కాన్సెన్సస్' యుక్తితో లాల్‌బహదూర్‌శాస్త్రిని ప్రధానమంత్రి చేసినప్పుడు శ్రీ కామరాజ్ అవాంఛనీయమయిన పద్ధతిని అవలంబించారని ఎందరో అన్నారు. అందరినీ హడావుడి పెట్టి సరయిన నిర్ణయం రాకుండా చేశారని ఆరోపించారు. ఇది ఎంతదాకా నిజమో చెప్పటం కష్టంకాని 1966లో 'ఏకగ్రీవంగా' ఎన్నిక జరగాలని పట్టుపట్టినవారి ప్రయత్నాలు విఫలం అయ్యాయి. అయినా శ్రీ కామరాజ్ వెనక్కి తగ్గలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రుల, పి. సి. సి. చెసే అవకాశం ఉంటుందా? ఈ ప్రశ్నలు ఎందరో అడుగుతున్నారు. రాబోయే ఎన్నికల టిక్కెట్ల పంపిణీలు, ఎన్నికలలోని ఫలితాలు ఈ ప్రశ్నలకి సరయిన సమాధానం ఇవ్వవచ్చు. ఇంతలోపల మద్రాసురాష్ట్రంలో జరిగినట్లే అడ్డంగా నిలబెట్టిన వ్యక్తి తప్పుకోవలసి వచ్చినప్పుడు అసలు మనిషి అధికారం స్వీకరించడమూ జరగవచ్చు. లాల్‌బహదూర్ శాస్త్రీ పోగానే శ్రీ కామరాజ్ విమానంఎక్కి ఢిల్లీ వెళ్ళారు. దారిలో "ఏంచెయ్యా

ఒక స్థిరమయిన అభిప్రాయం కలగలేదని వార్తాపత్రికలలో పడిన వార్తలనిపట్టి ఊహించవచ్చు. బలంగా కనిపించే ఐకమత్యం వెనక ఎన్నో చీలికలు దాగి ఉండవచ్చు. వీటినీ, పార్టీలోపలేఉన్న ప్రతికూల శక్తులనీ పక్కబెట్టి అందరికీ వచ్చేప్పుక పోతే పాశ్చాత్య దేశాలవద్దనుంచి మనం కష్టపడి తెచ్చుకున్న ప్రజాస్వామ్య సంస్థలకే ముప్పు రావచ్చు. ఈ ప్రమాదాన్ని గుర్తించి జాగ్రత్తపడే బాధ్యత 'అందరితోపాటు శ్రీ కామరాజ్‌కీ ఉంది.



ఉన్నాయన్నయ్యగా ఎన్నాళ్ళ పరిచయం ఉన్నా సరే మిత్రులు అన్నదమ్ములవని ఎవరైనా సరే తేలిగ్గా చెప్పగలిగేవారు. కాని నో మూడు రోజులు మా ఇద్దరితోనూ కలిసి తిరిగితే, ఆ మిత్రులు అన్నదమ్ములేనా అని వాళ్ళకే సందేహం వచ్చేది!

అన్నయ్య చాలా మంచివాడని, నేను వాడికి వ్యతిరేక పదార్థాన్నని చెప్పుకునేవారు కొందరు! అన్నయ్యలా ప్రవర్తించడానికి ప్రయత్నించమని, నాకు సలహా ఇచ్చేవారు మరికొందరు! 'అది నా స్వాతంత్ర్యం కాదు, క్షమించండి!' అనేయడమే అలవాటయింది కాని, అన్నయ్యలా మంచిపేరు తెచ్చుకుందామని ఎప్పుడూ అనిపించేది కాదు. అసలు సొసైటీ అంటేనే నాకు పరమ చిరాకు. ముఖ్యంగా, నా పూర్వులు వాళ్ళన్నా, మా బంధువులన్నా నాకు ప్రత్యేకమయిన చిరాకు. వాళ్ళ నేమాటలు నే నెప్పుడూ లెక్కచేయలేదు— నా వ్యక్తిత్వం నాది. నా ఆలోచనలు నాకున్నాయి. నా స్నేహితులు నాకున్నారు. నా కిష్టమయిన పనులు నేను చేస్తాను. ఇతరులు ఏమో అనుకుంటారని, అంటారని, నే చేయదలచుకున్న పనులు నే నెప్పుడూ మానలేదు! అలాగే, ఎవళ్ళ మెప్పు పొందాలని నా కిష్టంకాని పనులు నే నెప్పుడూ చేయలేదు! అయితే అన్నయ్య విషయము అలా కాదు! పెద్దపేరంటే ఇంతు తాడు. ఎవరైనా తన గురించి కాస్త పెద్దగా చెప్పుకున్నారని తెలిస్తే చాలు, తెగ బాధపడిపోతాడు. అక్కడే మా ఇద్దరికీ బాగా తేడా కనుపిస్తుంది.

"నీ వ్యక్తిత్వం గురించి నువ్వు ఆలోచించుకో నేమిరా?" అని అడిగేవాణ్ణి అన్నయ్యని.

"మనిషిగా బ్రతికి మంచిపేరు తెచ్చుకోకపోతే, ఇంక మనం బ్రతకడ మెందుకురా?" అనేవా డన్నయ్య.

ఇంతకూ నేను మాట్లాడేది నో మూడేళ్ళ క్రిందటి మాట! ఇప్పటి పరిస్థితి గురించి తర్వాత చెప్తాను.

మా ఇద్దరి మధ్యా అంత తేడా ఎందుకు ఉండేదో, ఈ క్రింది విషయాలు చదివితే, మీకే తెలుస్తుంది.

మేం పుట్టింది తూర్పు గోదావరి జిల్లాలోని నో పల్లెటూళ్ళో! మా నాన్నగారు పూర్వకాలపు బియ్యే చదువుకుని కొంతకాలం రాజకీయాల్లో పనిచేసి, తర్వాత వ్యవసాయంలోకి దిగిపోయారు. క్రొత్త అనుభవాలంటే ఆయన కిష్టం. అందుకే మమ్మల్ని ఆయనకు చాలా దూరంగా ఉంచే చదివించారు. ఆరోక్లాసు వయసప్పటికి అన్నయ్యని మద్రాసు పంపించేశారు, పెదనాన్నగారి ఆధ్వర్యంలో నో కాన్వెంటు స్కూల్లో చదివించడానికి. అలాగే నన్ను ఆరేళ్ళు నిండకుండానే బొంబాయి తోలేశారు. పెద్దమ్మగారింట్లో ఉంచి అక్కడి 'ఆంధ్రా సొసైటీ' వాళ్ళ స్కూల్లో చదివించడానికి.

ఏడాదికోసారి మాత్రం మమ్మల్నిద్దర్నీ మావూరు రప్పించుకునేవారు. ముఖ్యంగా వేసవి సెలవల్లో నెల్లాళ్ళు మావూళ్ళో గడప నిచ్చేవారు. వెంటనే మా ఇద్దర్నీ చెరో వైపుకీ పంపించేసేవారు—పాపం, మా అమ్మ కన్నీళ్ళు నాన్నగార్ని ఏమాత్రం కదిలించలేకపోయేవి.

చిన్నప్పటిరోజులా లాగా జరిగిపోయాయో జరిగిపోయాయి! నాకు ముఖ్యంగా పదహారేళ్ళు వచ్చిన దగ్గర్నుంచీ జరిగిన విషయాలన్నీ బాగా గుర్తున్నాయి. మావూరు నో చిన్న పట్టణంగా తయారయింది. హైస్కూలు, ఆస్పత్రి మొదలైనవన్నీ వచ్చేశాయి. బొంబాయి నుంచి నేను, మదరాసు నుంచి అన్నయ్యా వేసవి సెలవలకి అక్కడికి వెళ్ళే నాటికి కాలక్షేపానికి కావలసినవన్నీ ఉండేవి. పూర్వంలా ఇళ్ళందరూ మమ్మల్ని కొంచెం వింతగానే చూసేవారు. వచ్చినవాడో, ఆ మర్నాడో మా చుట్టాలందరిళ్ళకీ వెళ్ళి కనుపించి వచ్చేవా డన్నయ్య. నన్ను తన కూడా రమ్మనేవాడు. అక్కడే మా ఇద్దరికీ

అడాయి మొదలయేది—నే రాననేవాడిని. ఎందుకో చెప్పమంటారా? అచ్యుతం బాబయ్యగారింటికి వెళ్ళాననుకోండి. "అంత దూరాన్నుంచి వచ్చావు. ఎలాగుంటున్నావో ఏమిటో, వచ్చి పలకరిద్దామని నిన్న రాత్రి నుండి ప్రయత్నం! మాయపిల్లలూ, మాయ సంసారమూను. ఒక్క నిమిషం ఖాళీ కనుపించ దనుకో. చంటిదానికి రాత్రి నుంచి ఒకటే జ్వరం. ఇదిగో చూశావా పీడి నాలకం, తీరి కూచుని అరుగుమీదించి పడ్డాడు ప్రొద్దున్నే! మొహంమీద యింత బొప్పి కట్టేసింది. వాళ్ళు కుదురుగా ఉండరు. మనల్ని కుదురుగా ఉంచరు. మాయ సంతానం. అబ్బబ్బ, ఘడియ వో గండంగా గడుస్తోందనుకో! సరేలే! నా పోదంతా మాటకేంగాని, ఏం క్రిందటి మాటొచ్చినప్పుడు కంటే కొంచెం చిక్కిపోయావు. వంటల్లో బాగుంటంలేదా?" అంటూ తన కుశలప్రశ్నలలోని మొదటి అధ్యాయం ముగించేది ఆ పెద్దమ్మ! ఆ తర్వాత వినడమే తరవాయి గాని, అధమం వో గంట సేపైనా అలా నిలబెట్టి సునాయాసంగా చెప్పుకుపోయేది. "ఇంక చాల్లే!" అనేద్దామనే సమయం వచ్చాక గాని వదిలేదికాదు. అలాటి అనుభవం నాకు తెలిసొచ్చాక ఒకే ఒకసారి అనుభవించాను. అంతే, ఆ యేటి నుండి అలా వెళ్లడం మానేశాను. అన్నయ్య సంగతి ఫేరని ముందే చెప్పేనుగా!

క్షమించండి, అసలు విషయం వదిలి పెట్టేస్తున్నానేమో! ఈ పై విషయాలన్నీ మీ కొకందుకు చెప్పవలసి వచ్చింది. మే మిద్దరం అన్నదమ్ములమైనా, ఇద్దరం వొకర్ని వొకరు అర్థంచేసుకుందుకు మా కెప్పుడూ సావకాశం లభించలేదు. ఏడాదికోసారి కలుసుకునేవాళ్లమేమో, ఒకళ్ళ మీద ఒకళ్ళకి ఎంతో ప్రేమ, జాలి కలిగేవి. ఆ నెల్లాళ్ళూ, అప్పుడప్పుడు దెబ్బలాడుకున్నా గాని ఇద్దరం చాలా దగ్గరగా మసిలేవాళ్లం.

* * *

మూడేళ్ల క్రితం నా వయసు సమంగా ఇరవై యేళ్ళు. బియస్సీలో చేరాను. అప్పటికే అన్నయ్య ఎం. ఏ. పూర్తి చేశాడు. ఉద్యోగం కోసం సిద్ధంగా ఉన్నాడు. అన్నయ్య యూనివర్సిటీ చదువు మాత్రం తిరుపతిలో జరిగింది.

నేను ఎమ్మెస్సీలో జేరిన మూడు నెలలు తిరక్కుండానే అన్నయ్య నుంచి ఉత్తరం వచ్చింది—విశాఖపట్నం జిల్లాలో వో పల్లెటూరు, పట్నవాసం కానివూళ్లో తనకు ఉద్యోగం దొరికిందని రాశాడు. దీపావళి సెలవులకు నన్ను ఆవూరు రమ్మని ఆహ్వానించాడు.

అన్నయ్య ఉత్తరం నాకు కొంచెం ఆశ్చర్యాన్ని కలిగించింది—'ఎం.ఏ. ఎకనామిక్స్ ఫస్టు క్లాసులో పాసయినవాడు పోయి పోయి అలాటి వూళ్లో ఉద్యోగం చూసుకున్నా డేమిటా!' అని. ఆవూరు మరేవూరూ కాదు. మా మేనమామగారి వూరే! నాకు పదేళ్లప్పుడు డెప్పుడో వోసారి వెళ్లాను. అప్పటికావూరు పూర్తిగా పల్లెటూరే.

అన్నయ్యనుండి పది రోజుల తర్వాత మరో ఉత్తరం వచ్చింది. ఆవూరు మామయ్యగా రమ్మాయి 'శ్యామల' పూనాలో చదువుతోందనీ, ఎప్పుడైనా నేపూనా వెళ్లడం తటస్థిస్తే ఆమెను కలుసుకోమనీ రాశాడన్నయ్య. అసలా మామయ్యగారికీ మాకూ చాలా రోజులనుండి మంచి సంబంధాలు లేవు. అన్నయ్య వెళ్లిన తర్వాత పరిస్థితులను మార్చేశాడు.

ఆ ఉత్తరం వచ్చిన నెల్లాళ్లకి నేనోసారి పూనా వెళ్లాను. 'శ్యామల'ను కలుసుకున్నాను. బి. ఎస్. సి. రెండవయేడు చదువుతోందిట! కాన్వెంటులో చదివినపిల్ల కావటంవలన చాల హుషారుగానే ఉంది. తను కూడా ఎప్పుడో ఏడాదికోసారి తప్ప అస్తమానూ వాళ్ల వూరెళ్లేదిలేదుట. అన్నయ్య వాళ్ల వూరుకి పోయి ఉద్యోగం చూసుకున్నందుకు శ్యామల కూడా కొంచెం ఆశ్చర్యం వెలిబుచ్చింది. వాళ్లవూరు మంచి చెడ్డలను గురించి మాట్లాడింది. మాకు మావూరెలా నచ్చదో శ్యామలకుకూడా అదేవిధంగా వాళ్లవూరన్నా, వాళ్లవూరువాళ్లన్నా అసహ్యం.

"ఏడాదికోసారి వెళ్తాను గనుక మా వూరు కొంచెం హాయిగానే కనుపిస్తుంది. కానిపూర్తిగా నెల్లాళ్లు గడవకుండానే అక్కడుండడం విసుగెత్తుతుంది. తిరిగిపూనా ఎప్పుడు వచ్చిపడతానా అని ఒకే ఆతురతగా ఉంటుంది" అని చెప్పింది శ్యామల.

మరి పెర్మనెంటుగా ఆవూళ్లోనే ఉండిపోడానికి అన్నయ్య కెలా మనసొప్పిందో అర్థంకాలేదు మా యిద్దరికీ.

* *

దీపావళి సెలవులకి అన్నయ్యగారివూరు వెళ్లాను. స్టేషనుకు వచ్చి, ఆప్యాయంగా ఆహ్వానించాడు అన్నయ్య. తను నాకన్నా పెద్దవాడన్న సంగతి మరచి, నా చేతులో హేండ్ బాగ్ తాను తీసుకున్నాడు. నాకు తెలియకుండానే నా మనసు 'అన్నయ్య ఎంత మంచివాడు!' అనేసింది.

ఓ రిటైర్డు పోస్టుమాస్టారింట్లో మేడ మీద గది అద్దెకి తీసుకున్నా డన్నయ్య! హోటల్లో భోజనంట! బొంబాయినుంచి వెళ్లినవా డెవడైనా సరే అసలా హోటల్లో అడుగుపెట్టడానికే సందేహిస్తాడు. లోపల ఫరవాలేదు, కాస్త డీసెంటుగానే ఉందనుకోండి! అన్నయ్యను చూసి జాలేసింది. మామయ్యగా రింటికి తీసికెళ్లాడా రాత్రి. అత్తయ్యా, మామయ్యా అన్నయ్యమీద చాలా చాలా మంచి రిపోర్టులు ఇచ్చారు. అన్నయ్య పనిచేసే కంపెనీ యజమానిగారు అన్నయ్యను ప్రాణంలా చూచుకుంటున్నారట. అన్నయ్యలాటి మనిషిని ఎవడైనా ఆమాత్రం గౌరవిస్తాడు. దాంట్లో పెద్ద విశేషం నాకేమీ కనుపించలేదు. నా దిగులు ఒక్కటే! శుభ్రంగా ఏ పట్నవాసంలోనో అయితే, అన్నయ్య బాగా పైకివచ్చే అవకాశాలుండేవి. పెద్ద పట్టణాల్లో తెచ్చుకోగలిగే జీతం కంటె ఎక్కువే సంపాదిస్తున్నా డన్నయ్య. ఆ విషయము నన్ను సంతృప్తిపరచలేదు.

మామయ్యగా రింటినుండి వస్తూ అన్నయ్యతో వాదన ప్రారంభించాను. తాననలా పూళ్లో ఎందుకు ఉద్యోగం చెయ్యాలని! అన్నయ్యది అదో రకమైన మనస్తత్వం. పల్లెటూరి వాతావరణమే తనకు నచ్చుతుం దన్నాడు. ముఖ్యంగా ఆవూళ్లో తన నాకర్షించిన ప్రదేశాలు, విషయాలు చాలా చాలా ఉన్నాయన్నాడు. తన వాదన నిరూపించడంకోసం నన్ను ఒకొక్కసారి ఒకొక్క చోటకు తీసుకెళ్లేవాడు. అంటే ఉదాహరణకి ఒక్క విషయం చెప్తాను. సాయంత్రము ఏడుగంట లయింది. అవూరు పంచాయితీ పార్కులో ఫ్లోరసెంట్ దీపాలు వెలిగాయి. ప్రక్కనే ఉన్న చెరువు తాలూకు అవతలిగట్టుకు తీసికెళ్లాడు. అక్కడ మరేమీ విద్యుద్దీపాలు లేవు. రెండు మూడు బెంచీలు మాత్రం ఉన్నాయి. అక్కడ కూర్చోమన్నాడు. మా కెదురుగా నున్న మొలగచెట్లను చూడమన్నాడు. కావలసినంత చల్లనిగాలి చెరువుమీదించి వస్తోంది. తెల్లని మొలగపూవుల పై

ఆ పార్కు దీపాల నడుమ వెన్నెల కాంతి పడుతోంది. నిశ్శబ్దంగా ఉంది. అటు వైపు చూసి నన్ను నేనే ఒక్క క్షణం మరచిపోయాను. నిజంగా ఆహ్లాదంగా కనుపించిందా దృశ్యం.

"బొంబాయిలో 'క్వీన్స్ నెక్లెస్' దృశ్యం ఇంతకంటే బాగుంటుందా ?" అంటూ భుజంమీద తట్టా డన్నయ్య ! ఆక్షణంలో అన్నయ్యతో ఏకీభవించ వలసి వచ్చింది.

అయితే ఒక్క సంగతి! అన్నయ్య చెప్పిన వన్నీ బాగానే ఉన్నాయి కాని, వాటిని అన్నయ్య దృష్టితో చూస్తే తప్ప, నాకు గాని, నాలాటి వాళ్ళకిగాని, అన్నయ్య తీసుకున్న నిర్ణయం నచ్చదు.

అంతవరకూ అన్నయ్య నందరూ మంచివా డంటూంటే, చెప్పకపోవడమేం, నాకు కొంచెం అసూయ కల్గేది. కాని, ఆఏడు ఆవూరువాళ్ళంతా అన్నయ్యను మంచి వాడంటూంటే అన్నయ్యమీద మొదటి

మంచితనం

సారిగా జాలి కల్గింది. నే నక్కడున్న పది రోజులూ మేమిద్దరం చాలా సరదాగా గడిపేశాం ! అన్నయ్యలోని ప్రతి అంగు ళాన్నీ బాగా అర్ధంచేసుకో గలిగాను. అన్నయ్య అంతవరకు ఉత్త అన్నయ్యలాగే కనుపించేవాడల్లా, అంతకంటె చాలా ఉన్న తంగా కనుపించాడు. ఆ ఉన్నతస్థానంలో కనుపించిన అన్నయ్య నాలో ఏదో తెలి యని చైతన్యాన్ని రేకెత్తించాడు. "అన్నయ్యలాంటి హీరో ఒకడు సృష్టించ బడితే, అతని కథ ఎంత బాగుంటుంది ?" అనిపించింది వెంటనే !

ఆ ఆలోచన కలిగిన నాటినుండీ నాకు విశ్రాంతి లేకపోయింది. అన్నయ్యజీవి తాన్ని నూటికి నూరుపాళ్ళూ అర్ధం చేసుకుందికి మరో రెండు రోజులు తాప త్రయ పడ్డాను. నే వేసే కొన్ని ప్రశ్న లకు జవాబియ్యడానికి తికమక పడేవా డన్నయ్య.



తిరిగి బొంబాయి వచ్చేటప్పుడు రైలు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకో గలిగాను. నే నూహించుకున్న "హీరో" న సృష్టించుకో గలిగాను. అంతకుముందు రెండు మూడు కథలు రాసినా, "ఈ క్రొత్త హీరో ముందు, ఆ పాత కథ నాయకులందరూ ఏపాటి ?" అనిపించింది. కథ మాత్రం ఏమీ రాయలేదు. ఉత్తినే 'కథానాయకుడిని' మాత్రం సృష్టించు కొన్నాను.

నే రాసుకున్న విషయాలు అన్నయ్యకు పంపుదా మనుకున్నాను సరదాగా! అన్న య్యకు కోపం వస్తుందేమోనని భయం వేసింది మొదట్లో ! కొన్నాళ్ళు ఆలస్యం చేశాను. మరి కొన్నాళ్ళకి ఆ వూహే నచ్చలేదు. పది నెలల గడిచాయి ఒక నాడు పాత కాగితాలు తిరగేస్తుండగా అన్నయ్య గురించి నే రాసుకున్న కాగి తాలు బయట పడ్డాయి. అవి చదువు కునేసరికి అన్నయ్య కాగితాలు పంపుతేనే బాగుంటుం దనిపించింది. వెంటనే నే రాసు కున్న విషయాలో కొన్నింటిని మాత్రం విడిగా వో కాగితంమీద వ్రాసి, ఒక ఉత్తరం జతపరచి, అన్నయ్యకు పంపిం చాను.

నే రాసి పంపించిన నాలుగు ముక్కలూ ఇవి :

రామారావు ఎలాటివాడని ఆ వూళ్లో ఎవర్ని అడిగినా ఒకే ఒక్క సమాధానం వస్తుంది. 'చాలా మంచివాడు' అని! 'రామా రావు లేకపోతే అసలీవూరు ఎలాగుంటుందో వూహించలేం' అంటారు కొందరు. ఆవూరు కంతకీ ధనికులయిన వెంకట్రామయ్యగారి ప్రయివేటు కంపెనీలో పనిచేస్తున్నాడు రామారావు. ఆ కంపెనీలో పనిచేసే ప్రతి వ్యక్తికీ రామారావుతో పని ఉండడం సహా జంగానే కనుపించవచ్చు. అయితే ఆ సైకిలుషాపు వెంకన్న దగ్గర్నుంచి హైస్కూలు హెడ్మాష్టరయిన రంగా రావుగారి వరకూ చదువుకోనివాళ్ళకీ, చదువు కున్నవాళ్ళకీ, రామారావుతో అంతో ఇంతో పని ఉంటూనే ఉంటుంది.

కంపెనీ యజమాని వెంకట్రామయ్య గారికి రోజంతలోనూ అధమం వో అర గంటయినా రామారావు తన ప్రక్క నుంటేనే గాని పనులు జరగవు. కంపెనీ విషయాలే కాకుండా ఆయన కుటుంబ విషయాలన్నీ కూడా రామారావే చూసు కోవాలి.

(46 వ పేజీ చూడండి)



1898 వ సంవత్సరంలో. మార్టినస్ విల్లెం బీజరింక్ అనే నెదర్లాండు వైజ్ఞానికుడు పొగాకు ఆకులమీది మచ్చల రోగము 'జీవము గల అంటు ద్రవము' వల్ల కలుగుతుందని ప్రకటించాడు. పాశ్చరు పరిశోధన వలన రోగకారకములు, సూక్ష్మదర్శనిలోగాని కానరాని బేక్టీరియా అనే సూక్ష్మజీవులని తెలిసింది. ఆ తరువాత ఏ రోగానికైనా సూక్ష్మజీవులే కారకములన్న గట్టి నమ్మకము ఏర్పడిపోయి, డాక్టర్లు రకరకాల వ్యాధులు కలిగించే సూక్ష్మజీవులను రోగుల నెత్తురు, ఉమ్మి, ఇతర శరీర ద్రవాలలో పట్టి, వాటికి పెరగడానికీ, సంఖ్య వృద్ధి కావడానికీ సహాయకారులైన ఆహార పదార్థాలలో వాటిని ప్రవేశపెట్టి పెంచడముమొదలుపెట్టేరు. ఇలాగ పెరిగిన సూక్ష్మజీవుల మీద తమకు తెలిసిన సంప్రదాయపు మందులనూ క్రిమి సంహారులనూ ప్రయోగించి, ఏ రసాయనము వాటిని చంపుతుందో లేక వాటి పెరుగుదలను నిరోధిస్తుందో ఆ రసాయునాన్ని పరీక్షించి, శుద్ధిచేసి డోసు నిర్ణయించేవారు. వైద్యశాస్త్రము ఈ విధానమువల్ల బాగా విస్తరించి ఉపయోగకరమైంది.

ఇప్పుడు (అనగా 1898లో) బీజరింకు తన పరిశోధనలవల్ల పట్టి ప్రకటించిన "జీవముగల అంటు ద్రవము" కొత్త సమస్యను తెచ్చిపెట్టింది. "అంటుద్రవము వల్ల పొగాకు అకులమీద మచ్చల వ్యాధి కలుగుతుంది." అన్నాడంటే అది అర్థమవుతుంది. ఆ ద్రవములో ఆ రోగమును తెచ్చే సూక్ష్మక్రిములున్నాయనుకొంటారు ఎవరేనా. అది కాదు అతడు కనిపెట్టినది. ఆ ద్రవములో మామూలు రోగాల్ని కలిగిస్తాయన్న సూక్ష్మజీవులు లేవు ! అది జీవము గల ద్రవము, అంటే పొగాకుమీద ఆ ద్రవము చుక్కను ఒకచోట ప్రవేశపెట్టి వదిలితే, అది ఆకుమీద—సూక్ష్మజీవుల మాదిరిగానే వృద్ధి అయి, తాను వ్యాపించి, మచ్చల వ్యాధిని వ్యాపింపజేస్తుంది.


ఆ ద్రవములో క్రిములు లేవని అతడు కనుక్కున్న పద్ధతి చిత్రమైనది. మచ్చల వ్యాధి సోకిన ఆకులను చాలావాటిని పోగుచేసి మచ్చలను బిళ్ళలుగా కత్తిరించి, ఆ బిళ్ళల్ని పిండి రసము తీశాడు. వ్యాధికారకములైనవి—సూక్ష్మజీవులో ఏవో— ఈ రసములో ఉండాలి గదా ? ఉన్నాయనే అనుకున్నాడు. అప్పటికి తెలిసిన సూక్ష్మజీవుల సైజులు సుమారుగా ఆయన ఎరుగును. ఆ సైజుల సూక్ష్మజీవులు పోలేనంత చిన్న రంధ్రాలుగల వడ... పొరను ఉపయోగించి ఆ రసమును వడపోశాడు బీజరింకు. పొగాకు మచ్చల వ్యాధి కారకములగు సూక్ష్మజీవులు వడపోత పొరమీద మిగిలిఉండి పోవాలి గదా ? అలాగ లేవు, సూక్ష్మదర్శనితో ఎంత పరిశీలించినా కానరాలేదు. అడుక్కి దిగిపోయిన రసము ఉన్నది గదా, దానిలో వెతికినా దొరకలేదు సూక్ష్మజీవులు ! అయితే వ్యాధికారకము ఏది ? రసమా, మడ్డియా అని పరిశీలించాడు. రసమే అని తేలింది. దానిని ఆరోగ్యవంతమైన ఆకుమీద ప్రవేశపెట్టితే వ్యాధి వచ్చింది, వ్యాపించింది కూడాను. అప్పుడు ప్రకటించాడు బీజరింకు. "పొగాకు మచ్చల వ్యాధిని కలిగించేది జీవము గల అంటు ద్రవము" అని. దానినే అతడు వైరసు అన్నాడు.

వెండెల్ స్టాన్లీ అనే అమెరికను వైజ్ఞానికుడు పొగాకు వైరసును ఆ రసమును చిక్కబరచి తీద్దామని గొప్ప ప్రయత్నము చేశాడు. ఆయన వైరసును అంగార రసాయనమును (Organic Compound) విడదీసినట్టు విడదీయ యత్నించాడు. అంగార రసాయనికులు తాము పట్టనెంచిన రసాయనమును స్ఫటిక రూపములోనికి తెప్పించడానికి యత్నిస్తారు. ఒకమారు స్ఫటికరూపానికి దిగిందంటే, అది స్థిరమైన, నమ్మకమైన నిర్మాణము గల రాసాయనిక సంయోగమే నన్నమాట. స్టాన్లీ శుద్ధి కార్యములో చివరకు రసముమీద స్ఫటికాలు తేలి, తేటె గట్టినవి. ఆ స్ఫటికాలను—ఇవి పొగాకుకి మచ్చల వ్యాధిని కలిగించగలవా అని—పరీక్ష చేశాడు స్టాన్లీ. కలిగించాయి వ్యాధిని! స్ఫటికాలు పొగాకు మచ్చల వ్యాధిని కలిగించాయా, పొగాకుమీద వృద్ధి అయాయా, రసం కంటె నూరు రెట్లు రోగకారక శక్తి చూపించాయి.

స్ఫటికాలు అజీవములు (Non-living). గొట్టాలలో వాటిని నిలవ చేసుకోవచ్చునూ, ఆహారము వాటికి ఇవ్వనవసరములేదూ, అవి గొట్టాలలోనూ సీసాలలోనూ పెరగవు. ఈ వైరసు స్ఫటికాలు—స్టాన్లీ విడదీసినవి—అంతే. కాని ఒక్క స్ఫటికాన్ని పొగాకుమీద ఉంచితే అది జీవము పొంది, పెరుగుతుంది. వ్యాధిని కలిగిస్తుంది.

వైరసు జీవమా ? అజీవమా ? అది జీవాజీవముల సంధి. స్ఫటికరూపంలో విడిగా ఉంటే అది అజీవము. జీవపదార్థ మధ్యములో ఉంటే అది సజీవము ! ఇంతమాత్రమే కాదు. వైరసు సైజు అటు సూక్ష్మజీవుల సైజుకన్న చిన్న, ఇటు పెద్ద రాసాయనిక అణువుకన్న పెద్ద. 'సంధి' గుణము ఇక్కడా చెల్లింది. సంధ్యాకాలము అటు రాత్రిలోకి, ఇటు పగలులోకీ చొచ్చుకున్నట్లు, స్వప్నవస్థ అటు జాగ్రదవస్థకీ, ఇటు నిద్రావస్థకీ చెందినట్లు, వైరసు జీవాజీవాలను కలుపుతుంది.

వైరసును విశ్లేషము చేసి దానిలో మాంసకృత్తులూ, న్యూక్లియిక్ ఆమ్లమూ అన్నవి రెండు ఉన్నట్లూ న్యూక్లియిక్ ఆమ్లమే జీవమునకు ఆధారమనీ తేల్ప యత్నిస్తున్నారు వైజ్ఞానికు లిప్పుడు. జీవమూ, అజీవమూ వేర్వేరు కావని క్రమ పరిణామములోని మధ్యాంతర దశలు మాత్రమేనని వైజ్ఞానికుల నమ్మకము.



రాబోయే ప్రళయం

భాస్వతి

రాబోయే ప్రళయానికి సూచనగా ఆకాశము ఫెళఫెళమని ఉరిమింది అమావాస్య అర్ధరాత్రి.

ఆనందంగా చిందులు వేస్తున్న చీకటి రాక్షసిపై అసూయతో తళుక్కుమని మెరిసిందొక మెరుపు. వర్షం జోరుగా కురవడం ప్రారంభించింది.

హఠాత్తుగా, నిర్మలమైన వాతావరణం ఇంత భీభత్సంగా మారడంతో గోపన్న ఉత్సాహం సన్నగిల్లింది. మెరుపు వెలుగులో దారిని చూచుకొని, జాగ్రత్తగా అడుగులువేస్తూ సాగిపోతున్నాడతను. విశాలమయిన అతని కళ్లల్లో కర్తవ్య దీక్షతోపాటు సమయమూ, స్థలమూ కలిగిస్తున్న భయమూ, ఆందోళనా ప్రస్ఫుటమవుతున్నాయి. అంత చలిలో కూడ నుదుటిపై చెమటలు పట్టడమూ పళ్లలో పెదవి కరచిపట్టడమూ అతనిలోని డాంబికాన్ని వెళ్లడిస్తున్నాయి అతని ప్రాంతాలకు, మూడేళ్ల తరువాత తిరిగి రావడం జరిగినది. ఆ ప్రాంతాలలో చెప్పుకోదగిన మార్పులు లేకున్నా, సమయము అతనికి "దారి తప్పానేమో" నన్న శంకను కలిగిస్తూంది.

కాళ్లలో ముళ్లూ, చలికి గజగజ వణుకుతున్న శరీరం, అతన్ని తిరోగమించమని వేడుకుంటున్నాయి. గ్రామంలో ఎదిపంది ఎదటా చేసిన సవాలు అతన్ని వెనక్కు పోనీయడంలేదు. అయినా గ్రామం దాటి చాల దూరం వచ్చేశాడు. ఇప్పుడు ముందుకు వెళ్ళినా, వెనుకకు మళ్ళినా ఒకే దూరమవుతుంది. అతనిప్పుడు స్మశానానికి చేరువలో ఉన్నాడు.

ఏమిటేమిటో శబ్దాలు! అవి నక్కల ఊళలో, గుడ్లగూబల అరుపులో, దయ్యాల సంగీత సాధనో! అవన్నీ కలిసి నిశ్శబ్ద నిశీథిని మరీ భయంకరం చేస్తున్నాయి.

కాళ్ళక్రింద పడిన కప్ప ఒళ్ళు గగుర్పాటు చెందేట్టు చేసింది. కాలికి ఏదో రాయి తగిలి బొటనవ్రేలు చిట్లింది. కాలు ఎత్తి చేత్తో పట్టుకుంటే వెచ్చగా చేతికి తగిలిన ద్రవం, మెరుపు వెలుగులో ఎర్రగా మెరిసింది.

ఎందుకొచ్చిన బాధ యిది? కోరి అపాయాన్ని తెచ్చుకున్నాడు తను.

ఎందుకు?

ఎవరికోసం?

రత్తి!

చిమ్మ చీకటిలో మెరుపులా రత్తి అతనికి ఆశాకిరణం. జీవనతార అతని వలపుల రాణి.

రత్తితో తన ప్రణయానికి ప్రళయం లాంటివాడూ, తన ఆశలను నిర్వీర్యపరిచి అడుగడుగునా అడ్డు తగులుతూ నిస్పృహను కలిగిస్తున్నవాడూ, ఈ చీకటి, స్మశానం కలిగిస్తున్న భయాన్ని ద్విగుణీకృతం చేస్తున్నవాడూ అయిన రంగడు.

రౌడీ రంగడు!

గ్రామంలో మంచివాళ్ళందరికీ చెడ్డవాడయిన రంగడు. అయినా,

"నువ్వులేని ఈ నిరాశా వాతావరణంలో, అనుక్షణం నిన్నే స్మరిస్తూ నీకోసం తపిస్తూ, నీ రాకకై నిర్నిమేష నేత్రాలతో ధారాపాతంగా కురిసే కన్నీటితో ఎదురుచూస్తూ, ఈ మూడేళ్లు భారంగా, మూడు యుగాలుగా గడిపాను...." అన్న భావన కళ్ళల్లో వెల్లివిరుస్తూ ఉంటే రంగడి అమానుష చర్యలనూ, బెదరింపులనూ లెక్క చెయ్యని గాంభీర్యము ముఖంలో ప్రజ్వలిస్తూంటే.

తన కౌగిలిలో, లోకాన్ని మరిచి హాయిగా విశ్రాంతిగా కళ్ళు మూసుకొని మత్తుగా "మావా" అని పిలిచే రత్తికోసం వచ్చినా ఫరవాలేదు. తల్లి తండ్రులెవరో తెలియని అనాథబాలకుణ్ణి చేరదీసి పెంచిన నాయుడుగారిని, దొంగతనం అంటగట్టి ఇంట్లోంచి తరిమివేసిన నాయుడుగారి కుమారుడు

గంగాధరం, తనకు జీవితమంటే తెలియజేసినవాళ్ళు!

నాయుడుగారిది వెన్నలాంటి మనసు అయినా గయ్యాళి భార్యనూ పట్నంలో చదువుకుంటూన్న కొడుకునీ ఎదిరించలేక తను, నిర్దోషి అని తెలిసినా వారించలేక, తన నిస్సహాయతకు కృంగిపోయాడు.

పుట్టినప్పటినుండి తన గుణగణాలు తెలిసిన తోటివారు గంగాధరాన్ని నమ్మారు తన్ను "దొంగ" అన్నారు.

పాడులోకం !

అమాయకుడైన తనకు దొంగతనం అంటగట్టింది విశ్వాసఘాతకుడని పేరు పెట్టింది. గ్రామంలో తలెత్తుకు తిరగలేక తను పట్నం పారిపోయాడు. ఆ పాపిష్ఠి గ్రామంలో మళ్లీ అడుగుపెట్టరాదని తీర్మానించుకుని బయలుదేరూ ంటే

వెళ్లొద్దని జాలిగా బతిమాలే రతి కళ్లలో సుళ్లు తిరిగే కన్నీళ్ళు తన నిజాయితీ తాలూకు అహాన్ని కరిగించలేక పోయాయి.

ముక్కూ మొహం తెలియని పట్నంలో మూడేళ్లు గడిపాడు తను బస్టాండులో కూలీగా, హోటళ్లో క్లీనరుగా... అష్టకష్టాలు పడ్డాడు

కాలం కనికరించింది.

తనకూ మంచి రోజులు వచ్చాయి. తన జీవితంలోనుంచి చీకటి పారిపోతూంది.

బతికినంతకాలం ధైర్యం చెయ్యలేని నాయుడుగారు అవసానదశలో. తన్ను పిలిపించారు పట్నమంతా గాలించి గంగాధరమే తన్ను వెదికి గ్రామానికి తీసుకువెళ్లాడు. లేవలేని స్థితిలో ఉన్న నాయుడుగారు కళ్లు తెరచి చూచి ఎదురుగా కనుపించిన గోపన్నను చూచి కన్నీళ్లు కార్చాడు ఆ కన్నీటికి ఆనందం పశ్చాత్తాపము రెండూ కారణాలే! తను "బాబయ్యా" అని నాయుడిగారి ప్రక్కన కూర్చోబోతే లాగబోయి గంగాధరాన్ని ఉరిమిచూశారు నాయుడు గారు

"గంగూ ! గోపీ ఎవరో తెలియదు నీకు! వాడు నీకు.. అన్న.. వాడి తల్లి సింగికి నేను తీరని ద్రోహం..." నోతిలోంచి వెలువడుతున్నట్టున్న ఆ మాటలు గోపన్ననూ గంగాధరాన్నీ, అతని తల్లినీ, అక్కడే గుమిగూడి ఉన్న పెద్దమనుషుల్నీ చకితుల్ని చేశాయి.

"ఇదా నాయుడుగారు గోపన్నని పెంచడంలో, ఇప్పుడు పిలిపించడంలో అంత రార్థం" అనుకున్నారు గ్రామస్తులు.

పశ్చాత్తాపం దహిస్తున్న గంగాధరం కంఠం "అన్నయ్యా" అన్న ఒక పదాన్ని పలికింది. అందులో అమృతం చిలికింది. ఆత్మీయత కురిసింది.

గోపన్నకు నాయుడుగారిపై కోపం లీలగా ఏర్పడి మరుక్షణం అంతరించింది

భార్యా బిడ్డల రోదనలతో, గ్రామస్తుల హాహాకారాలతో, చావు బాజాల విషాదరాగాలతో మెల్లగా సాగిపోయింది నాయుడిగారి మృత కళేబరం .

మళ్లీ తనకు గ్రామ ప్రజల ఆదరం, గౌరవం గంగాధరం సోదర ప్రేమ. నాయుడుగారి ఆస్తిలో వాటా . . లభించాయి..

కాని వీ టన్నిటికన్నా విలువయినది, రత్తి! రతి తనకు లభించింది. దాన్ని చూసి రంగడికి కన్నెర్ర ! దుర్మార్గుడు.

నాయుడుగారి మరణంవల్ల కలిగిన ఆవేదనతో, తను జ్వరపడితే

నాయుడుగారు దయ్యమయ్యారనీ, తన్ను భయపెట్టడం వలన తను జ్వరపడ్డాడనీ దుష్ప్రచారం సాగించాడు

తనకు దయ్యాలంటే నమ్మకంలేదు భయం అంతకన్నా లేదు పట్నంలో ఉండగా ఎన్నిసార్లు రాత్రిపూట స్మశానం ప్రక్కగా రిక్షా త్రొక్కలేదు ! తనకు ఎన్నడూ దయ్యాలు తారసపడలేదు.

అసలు దయ్యాలంటూ ఉంటే గిదా, భయపడటానికి!

రచ్చబండవద్ద అదే మాట అన్నాడు తను రంగడితో !

"మేకపోతు గాంభీర్యాలేం కొదవ" అని ఈసడించాడు తన్ను

అక్కడ చేరిన నలుగురూ వాడి పక్షమే మాట్లాడారు

తనకు ఉద్రేకం పెరిగిపోయింది

"ఇదంతా ఎందుకు ! ధైర్యంగలవా డెవ్వడూ దెయ్యాలున్నాయని ఒప్పుకోడు" అన్నాడు తను.

"ఓయబ్బో! మా పెద్దపాలెగాడు వచ్చిండురోయ్! పహిల్వాన్ మస్తాను సాబంతటోడు చీకట్లో దయ్యాలని నూసి గుండె పగిలి సచ్చిండు అడికన్నా గొప్పోడివా నువ్వు ?" అన్నాడు రంగడు రెచ్చగొడుతూ.

"ఏనుగంత లావుండగానే సరా ? సీమంత ధైర్యం ఉండాలిగాని" అన్నా డతను.

"అలాగైతే ఇదే పందెం కాయ్ రాజ! అమాశనాడు, అద్దరేతిరికాడ సోసానం పద్దినుండే దయ్యాల సింతసెట్టుకాడికి ఒంటిగా ఎల్లి, సెట్టు మొదట్లో సీల దిగ్గొట్టొస్తే నువ్వు గెల్సినట్లు ! అపుడు నాను దయ్యాల్లేవని ఒప్పుకుంటూ నా మీసం తెగ్గోస్తా! రత్తికి నీకు మనువు కుదిర్చి, నీ పెళ్లిలో కర్రసాము సేస్తా" అంటూ ఉద్రేకంగా పంతాలు పలికాడు రంగడు.

తన గుండెల్లో రాయి పడింది. అనవసరంగా లేనిపోని గొడవ తెచ్చుకొంటివి. ఇప్పుడు తగ్గితే నలుగురిలో పిరికివాడనని. ఏంజేసేదబ్బా ! రంగడు ఎన్నుగడ, అర్థమవుతూనే ఉంది స్మశానములో చీకట్లో ఏదయినా చూసి భయపడిపోతానని తనే గెలుస్తానని వాడి నమ్మకం. తరువాత నలుగురిలో తన్ను అవమానించి రత్తిని చేజిక్కించుకుందామని వూహ.

"ఏమయినా సరే ! కాని" మ్మని తనూ పందెం అంగీకరించాడు రత్తి వెళ్లొద్దని మొత్తుకున్నా

గంగాధరం ఎంత చెప్పిచెప్పి చూసినా ..

తల్లి నెరసిన పెద్దలు భయపెట్టినా.

"దయ్యాలనేవి లేవు అదంతా మన మనస్సులోని భయం కలిగించే భ్రమ. నన్నే పీ ఏమీ చెయ్యవు" అన్నాడు తను.

"పూరుకోమ్మంటే! ఈ రాత్రి వెళ్లి మేకు గొట్టానంటే అడి పొగ రణగుతుంది వాడి పీడ వదలటితో కదా !" అని రత్తిని లాలించి బయలుదేరాడు తను పూరుదాటి కొంతదూరం వచ్చాడో లేదో తగులుతుంది పెదవ్యాస

మళ్లీ ఆకాశం ఫెళఫెళమని ఉరిమింది వెంటనే పెద్ద శబ్దంలో పిడుగుపడి ఏదో చెట్టు కూలిపోయింది ఆ శబ్దానికి ఉలిక్కిపడి లాహిలోకంలోంచి బయట పడ్డాడు గోపన్న

అక్కడక్కడా తెలిసే ఉన్న గుడిసెలు "దయ్యాల సింతచెట్టు" అన్న లోకోక్తిని చెబుతున్నాయి

బారులుతీరిన సైన్య మధ్యంలో ఏనుగు అంబారీపైన ఉన్న మహారాజులా, చిన్న చిన్న చెట్లు ఇరువైపులా ఉన్న ఆ పెద్ద చింతచెట్టు మెరుపు వెలుగులో గోపన్నకు కనిపించింది.

గ్రామ ప్రజలు తనకు దయ్యాల చింతచెట్టు అని పేరు పెట్టినందుకు

రాబోయే ప్రళయం

ఉన్మత్తుని కోపంలా పెరిగినట్లు ఆ చింతచెట్టు.

గమ్యానికి చేరువయ్యేకొద్దీ గోపన్నలో ధైర్యం సన్నగిల్లసాగింది. ఏదో తెలిని భయం అతన్ని ఆవేశిస్తూంది.

వర్షం కొద్దిగా తగ్గుముఖం పట్టింది. ఈదరగాలి వీస్తూంది.

కప్పల బెకబెకలు ఎక్కువయ్యాయి.

త్రిభుజశీర్షాల్లాగ ఉన్న మూడు సమాధుల మధ్యన ఆగాడు గోపన్న. ఆ సమాధులలో అన్నిటికన్నా పెద్దది నాయుడు గారిది. అప్రయత్నంగా వెలువడిన కన్నీటిని తుడుచుకొని చేతులు జోడించాడు గోపన్న.

"కన్నెపిల్ల మది దోచి, ఆమె యువ్వన సంపద అనుభవించి, ఫలితంగా ఆమె గర్భవతి అయితే, లోకులామెను "కులట" అని నిందిస్తూ కాకుల్లా పొడుస్తూ కారుకూతలు కూస్తుంటే, నలుగురి ఎదుట నిలబడి నిజాన్ని ఒప్పుకునే ధైర్యంలేక నలిగిపోయాను. గంగి నిన్ను ప్రసవించి చనిపోయింది. ఆమెను చేరుకున్నాను— ఆమె నన్ను క్షమించింది" అంటున్న నాయుడు గారి ఆకారం ఎదురుగా ఉన్నట్లు అనుభూతి కలిగి గోపన్న శరీరం గగుర్పొడిచింది. వెంటనే తేరుకుని కర్తవ్యం, గుర్తుకు తెచ్చుకుని ముందుకు సాగాడు. దయ్యాల చింతకు అర ఫర్లాంగు దూరంలో ఉన్నాడతడు. కాళ్ళక్రింద బడిన ఒక ఎముక బురదలో కూరుకుపోయింది.

కాలం కుంటివాడిలా సాగిపోతూంది.

గమ్యం చేరిన గోపన్న జేబులోంచి మేకు తీసి చేతిలో పట్టుకొని రాతికోసం నేలమీద తచ్చాడ్డం మొదలుపెట్టాడు.

చేతి కేదో తగిలింది. తీసుకున్నాడు.

అది పుర్రె అని గుర్తించగానే భయంతో వణికిపోయాడు. దాన్ని దూరంగా విసిరి వేశాడు. మళ్ళీ వెతగ్గా, అదృష్టవశాత్తు రాయి దొరికింది.

ఎవరో దగ్గినట్లూ, ఉచ్ఛ్వాస నిశ్వాసాల శబ్దం వినిపించింది. అతని వళ్ళు జలదరించింది. రోమాలు నిక్కబొడుచుకున్నాయి. ధైర్యం తెచ్చుకుని చుట్టూ చూశాడు. ఎవరూ కనిపించలేదు. భయం ఇనుమడించింది. అడుగులు తడబడ్డాయి. చెట్టు మొదట్లో వంగి, వణుకుతున్న చేతో చీలను చెట్టుకు ఆనించి పట్టుకొని కుడిచేతిలో రాయిని ఎత్తాడు. హఠాత్తుగా అతనిమీద కెవరో దుమికారు

అతని నరాలు బిగుసుకుపోయాయి. బలమైన చేతులు అతని గొంతు నులుమ సాగాయి. విడిపించుకోవాలని ఎంత ప్రయత్నము చేసినా, లాభంలేకపోయింది. నోట మాట రాలేదు. చేతిలోని రాయి క్రింద పడింది. ఒక్క మూలుగు మూలిగి అతను కుప్పగా కూలిపోయాడు.

నిర్దాక్షిణ్యంగా అతని గొంతు పిసికి చంపిన ఆకారం అతని శరీరాన్ని చెట్టు మొదట్లోకి లాగి పడవేసింది. తరువాత మేకు వెదికి గోపన్న పంచను చెట్టు బెరడుపై నుంచి దానిమీద మేకును దిగగొట్టి, కొద్దిగా పంచెను చించి "హు" అంది నిట్టూర్పు కాబోలు. తరువాత ఎటో వెళ్లిపోయిందా ఆకారం.

వర్షం పూర్తిగా ఆగిపోయింది.

దయ్యాల చింతచెట్టు తన మొదట్లో చచ్చి పడిఉన్న గోపన్న శవంమీద జాలిగా కన్నీళ్లు కార్చడం మొదలుపెట్టింది.

నులకమంచంపైన నిద్రపట్టక అటూ ఇటూ పొర్లుతూంది రత్తి.

"గోపన్నమావ ఈసరికి పాశానం సేరుకుంటాడు." అనుకుంది.

"ఎంత మొత్తుకున్నా యినుకోలేదు. ఏమవుద్దో! దయ్యాల గొడవ మధ్యన ఈడి కెందుకంట ?"

"పట్నమోసపోడు. ఆడి దార్లన్నీ మరిచిపోయుంటాడు. దారి తప్పిందేమో."

"ఆడికి నేనంటే ఎంత మోజు. నారాణి అని అక్కున జేర్చుకుంటాడు. ఆడి గుండెలమీద తలెట్టి తొంగుంటే ఆకలిదప్పులుండవ్. తమ కులంలో ఆడు అందరికన్న సక్కనోడు. ఈ ఎదవ సచ్చినోడు రంగడి మూలాన ఈ పీడ వచ్చిపడింది గందా! ఆ ఎదవకి దారంట ఆడది పోతే సాలు, గుడ్లు మిటకరించి సూత్తాడు. తనూ గోపన్నమావా కలిసిఉంటే వాడికి కడుపుమంట. ఎన్నోసార్లు "ఇదో! రత్తి! ఆ పట్నమాసపోణ్ణి నమ్మకు. నీపైన ఎన్నో ఆశలు పెట్టుకొన్న ! నన్ను కాదని గోపన్నను సేసుకున్నావంటే మీ యిద్దరి సంగతీ తేలుస్తా! ఆఁ జాగరత్త!" అని బెదిరించాడు. బొత్తిగా భయంలేదు ఆడికి. దొంగ సచ్చినోడు. ఆడు తన కుళ్ళు బుద్ధితోనే నాశనమవాల. గోపన్నమావ సేమంగా తిరిగి రావాల. గంగమతల్లీ, మావకు నీవే దిక్కు. ఎల్లగాకన్నా ఇనకుండా ఎల్లిండు. ఈ ముదనష్టపాన తగులుకుంది. ఆడు తడిసిపోయొస్తడు. జెర మొనస్తదేమొ. మందియ్యడానికి రామయసామి ఉన్నాడో లేదో ! పట్నం పోయినాడేమొ."

మగతనిద్ర పట్టిన రత్తికి ఏదో చప్పుడు విని ఉలికిపడి లేచింది. మంచం దిగి బుడ్డిదీపం పెద్దది చేసి నలువైపులా కలియజూసింది. ఉట్టిపైనున్న వెన్న కుండ నేలమీద పడింది. విజయగర్వంతో వెన్నను నాకుతున్న పిల్లి రత్తిని చూసి పారిపోయింది.

రత్తి మనసుకు ఇది అపశకునంలా తోచింది. ఆమె హృదయం బాధగా మూల్గింది. క్షణంలో తెప్పరిల్లుకొని తలుపు తీసుకొని వీధిలోకి పరుగెత్తింది.

నాయుడిగారింటిముందు గంగాధరం కనిపించాడు రత్తికి.

"గోపన్నమావ వచ్చాడా...." రొప్పుతూ అడిగింది రత్తి.

"ఇంకా లేదు. పాలేళ్లను పంపాను చూసి రమ్మని" అన్నాడు గంగాధరం.

ఎదురుగా పరుగెత్తుకొస్తున్న పాలేరుకు ఎదురు వెళ్లారు రత్తి, గంగాధరం.

"బాబయ్యా"... పాలేరు కంఠం వణికింది. రత్తి ఆదుర్దా ద్విగుణీకృతమయింది.

"ఏమయింది ?" గర్జించాడు గంగాధరం.

"గోపనబాబు సచ్చి పడుండాడు.. సెట్టుకాడ...."

కూలి పడిపోయిన రత్తినీ, నిశ్చేష్టుడయిన గంగాధరాన్నీ జాలిగా చూశాడు అప్పుడే ఉదయించిన సూర్యభగవానుడు. వెనువెంటనే కర్తవ్యం గుర్తుకు వచ్చినవాడిలా, రథారూఢు డయ్యాడు రాత్రంతా వర్షంలో తడిసి వణకుతున్న భూమాత చలి తీర్చడానికి.

* * *


గోపన్న శవాన్ని ఆప్యాయంగా ఆలింగనం చేసుకొంటున్నాడు అగ్నిహోత్రుడు.

ఎదురుగా చెట్టుక్రింద ముఖాన్ని చేతులో దాచుకొని వెక్కివెక్కి ఏడుస్తున్నాడు గంగాధరం.

నిర్జీవ ప్రతిమలా నిలబడిపోయింది రత్తి. హృదయంలో మండే మంటలకి కన్నీళ్లు కూడా ఇగిరిపోయాయి.

కళ్లవెంట ధారాపాతంగా నీళ్లు కారుతుంటే చితివైపు తదేకంగా చూస్తూ కూర్చున్నాడు రంగడు

"నిన్న ఇయ్యాల్టప్పుడు జడలో గన్నేర



"మీలాంటోళ్ళు సినిమాకి వచ్చినందువల్ల ఆటవేయడం మానేశాం. మీ డబ్బు వాపసు తీసుకోండి!"

వుప్పు తొరిమి తొనాను దగ్గరకు తీసు కొన్న గోపన్నమావకు నూరేళ్ళు నిండాయి'' లేచి నిలబడింది రత్తి.

''మావా! నేనూ నీకాడికి వస్తున్నా'' అని వె్రరిగా అరిచి, చితి కేసి పరుగెత్తిన రత్తిని రంగడు వేగంగా వెళ్ళి ఆపాడు.

''వదులు నన్ను! నాను ఆడితో పోతా'' పెనుగులాడింది రత్తి.

''ఏందే రత్తి! పోయినోళ్ళ కోసం మనమూ శాతామా! నామాట ఇను.''

గంగాధరమూ, రామయ్యా పంతులూ, వెంకటరెడ్డీ అందరూ చితి వద్దకు వచ్చారు

''చూడు రత్తి ! కాస్త మనసు కుదుట పరుచుకో ! మన అందరం ఏదోనాడు పోయే వాళ్ళమే. కాస్త ముందు వెనకలా! అంతే! వాడికీ మనకూ ఋణం తీరింది అందుకే వద్దన్నా వినకుండా రాత్రి బయల్దేరాడు

''లడు నేకుండా నానెట్టా బతికేసు బావా ! ఆడెంట నేనూ పోతా నన్నడ్డ కండి. మీాకు దణ్ణావెడ్తా'' రత్తిలో దుఃఖం కట్టలు తెంచుకున్న నదిలా ప్రవ హించింది

''బుద్ధి గడ్డతిని వందె మొట్టింది నాను యిమునికాడికి పంపినట్లు సెట్టుకాడికి పంపింది నాను ఈ పాపమంతా నాది నేనూ అడితోనే పోతా !'' రంగడు చిరికేసి తిరిగాడు

రామయ్యాపంతులు సైగతో తలార్లు రత్తినీ, రంగణ్ని బలవంతంగా తీసుకెళ్ళి పోయారు

''మనిషి పుట్టినపుడు లోకం ఆనంది స్తుంది బ్రతికున్నంతకాలం ఏడిపిస్తుంది చనిపోయినపుడు సానుభూతితో కన్నీళ్ళు కారుస్తుంది ఎంత విచిత్రమైనదీ లోకం''

''గంగమ్మకి పుట్టడం మూలాన, నాన్న గారి లాంటి స్తితిమంతుడి కొడుకైనా ఎన్ని కష్టాలు పడ్డాడు. బ్రతికినంతకాలం సుఖ మనేది ఎరుగడు. తీరా, కష్టాలు తీరే సమ యంలో కోరి మృత్యువులో తీస మయి నాడు.'' అనుకున్నాడు గంగాధరం.

''నిన్నటిదాక ఆడంటే మండిపడే రంగడు ఖయాల ఇంతగా మారిపోయిండు. అణ్ని తనే పంపినంతగా బాధపడిండు మంచోడు సస్తే కటికోడి గుండె కూడా కరుగుద్ది హామోను.'' అనుకున్నారు పాలేళ్ళు.

''రంగ డన్నట్లు మేకు దిగవెయ్యడంలో వంచెమీాద మేకు దిగవేసి వెనక్కు తిరిగి ఉంటాడు. వంచె లాగినట్టుయేసరికి గుండె పగిలి సచ్చింటాడు. ఇంత పిరికి ఎదవలకి పందేలూ, రోసాలూ ఎందుకంట ?'' అను కున్నారు నూనూగు మీసాల కుర్రకారు.

వీళ్ల ఆలోచనలేవీ ఖాతరు చెయ్యకుండా తన పనిపూర్తిచేశాడు అగ్నిహోత్రుడు.

''బాబూ! మీరయినా ఆడికి సెప్పండి గోపన్నను పొట్టనెట్టుకున్నాను అంటూ కూడూనీళ్ళు మానుకొని కుమలిపోతుండాడు బాబూ!'' గంగాధరం కాళ్ళుపట్టుకుంది రం గడి తల్లి మంగమ్మ.

రచ్చబండ వద్ద సమావేశమయారు గ్రామ పెద్దలు

''చూడురంగా! ఇప్పుడు నిన్ను ఈ చెట్టు క్రిందికి పిలిపించింది నేను హఠాత్తుగా కొమ్మవిరిగిపడి నువ్వు చనిపోతే అందుకు నేను కారణమంటావా?'' రామయ్య పంతులుగారు అడిగారు. కాదని తలవూపాడు రంగడు

''అలాగే, ఈ ప్రపంచంలో ఏది ఎలా జరగాలో నిర్ణయించేది భగవంతుడు కాబట్టి గోపన్న చావుకి ఎవరూ బాధ్యులుకారు అవన్నీ మరచిపోయి సుఖంగా వుండు.''

గంగాధరం మనసులో రత్తి మెదిలింది రత్తికి కబురంపాడు గంగాధరం

పెద్దమనుషులూ, ఆడా, మగా, చిన్నా పెద్దా అంతా బలవంతం చేశారు రత్తిని.

''నా మీద ఏమాత్రం గౌరవమున్నా నా మాట కాదనకు. ఇందువల్ల గోపన్న ఆత్మశాంతిస్తుంది. రంగడికి నువ్వంటే ఇష్టమేగా'' ఉరందరి అభిప్రాయ ప్రవా హావేగానికి రత్తి మనసనే గడ్డిపోచ కొట్టుక పోయింది

''శుభశ్య శీఘ్రం'' అన్నారు పంతులు గారు

* * *

ఆరోజు నరకచతుర్దశి. ఊరంతా సంబ రాలతో మునిగితేలుతూంది. ఈ సంబ రాలతో తనకు సంబంధం లేనట్లు కళా విహీనంగా వుంది రంగడి యిల్లు.

నులకమంచంపై వళ్ళు తెలీకుండా పడి వున్నాడు రంగడు. వళ్ళంతా మశూచికం బొబ్బలతో భీభత్సంగా వుంది అతని ఆకారం బాధతో మూలుగుతున్నాడతను. రాత్రంతా సేవచేస్తూ, రంగడి బాధ చూడలేక ఏడుస్తూ అలిసి నులకమంచానికి అనుకొని మిగతన్నిద పోయింది రత్తి.

''రత్తి.'' జీవంలేని ఆ పిలుపుకు ఉలికిపడి లేచింది రత్తి.

''ఏం మావా''

రంగడు బదులు పలకలేదు. ''ఏం కావాల...'' అంటూ అంటూ రంగడిపై చెయ్యివేసింది. చేతికి మసూచి బొబ్బలు తగిలి రత్తి ఒళ్ళు గగుర్పొడిచింది. రంగడు బాధగా మూలిగాడు. మంగమ్మ నిద్ర లేచింది ఆ మూలుగు విని.

''సూడత్తా! ఆడెందో కలవరిస్తుండాడు'' రత్తి కంఠంలో ఆదుర్దా ధ్వనించింది.

''నన్ను చమించు గోపన్నా! రత్తి కోసం నేను పాపం చేశాను. నా పాపానికి బగ వంతుడు సిచ్చ యిదించినాడు...'' చేతులూ కాళ్ళు చిగబట్టి బాధగా గొణిగాడు రంగడు.

''మావా! నేను రత్తిని...కళ్ళుతెరు.'' రంగడు వినిపించుకోలేదు ''వస్తున్నా గోపన్నా! నేను నీకాడికే వస్తన్నా! నీ కాళ్లట్టుకొని చమాపణ సెప్పుకుంటా. ఇడిచి పెట్టండి నన్ను. సెబుతుంటే మీక్కాదూ? నేను గోపన్న కాడికిపోవాల.''

రత్తి మంగమ్మా దిగులుగా ఒకరివేపు ఒకరు చూసుకొన్నారు. మంగమ్మ ఏడుస్తూ వైద్యుడి కోసం పరుగెత్తింది.

''మావా'' గొంతుపెగల్లేదు రత్తికి

కాసేపు ఆయింట్లో మౌనం ఆవరిం చింది.


రంగడు కళ్ళుతెరిచి రత్తిని చూశాడు ఆమె కళ్లలో ముత్యాల్లా మెరుస్తున్న నీటిని చూశాడు.

''రత్తి! ఏడుస్తున్నావా! నా కోసరం? నేను పాపిని రత్తి! నీకు అన్యాయం సేసిన రాచ్చసుణ్ణి! గోపన్నను నీకు కాకుండా సేశాను. ఊళ్లో వాళ్ళందర్నీ నాటకాలాడి మోసం సేసినాను. ఆబ్బా.'' రత్తి మాట్లాడ లేదు. రత్తి చెయ్యి తన చేతుల్లోకి తీసుకొని బాధతో అతికష్టం మీద అన్నాడు. 'సిను కయినా సెరుపు సేయని గోపన్నను ఆరేతిరి గొంతుపిసికి సంపిన పాపిని రత్తి.'' తల త్రిప్పి రత్తి ముఖం చూశాడు గోపన్న.

కళ్ళు మూసుకొని ధ్యానముద్రలో వున్న యోగినిలా వుంది రత్తి. అతని మాటలు విన్నదో లేదో మరి


నాలుగేళ్ళుగా నరకచతుర్దశి రోజున గంగమ్మ గుడి ముందు రంగడి అధ్వర్యాన జరుగుతూ వచ్చిన కర్రసాము ఈ ఏడాది జరుగలేదు.

దీపావళి చిన్నబోయింది! ●



అమూల్ అమిత రుచిని పెంపొందించుతుంది...





అమూల్ వెన్న పూసిన రొట్టె మరియు అమూల్ వెన్న చేర్చిన శాండ్‌విచ్ ముక్కలు అత్యంత పుష్టికరమైన రుచియగు ఉపాహారములు, ఏటిని మీకుటుంబానికి ఇవ్వటంవల్ల శక్తిదాయకమైన ఏ, డి, వంటి విటమినులను సమకూర్చుచున్నది. శుద్ధమైన తాజా మీగడగల అమూల్ వెన్న డైరీలో అయినది గాలి తగలని వనిమి వెన్న ముద్దలుగా చిలుకబడి పొందుతు నుండి వెన్న ప్యాకెట్‌గా తయారైనది—మీకు చాలా మంచి మైన తాజాదనమంతయు నిలిచియుంటుంది.

అమూల్ వెన్న

డైరీలో అపుడే... తయారైన శుద్ధక్రీమ్...

అమూల్ మీఆహారమం తటికి అమూల్యమైన అధిక పుష్టికరమగు మంచి ఫలితము కలిగించుచున్నది.


కైరా కొ-ఆప్. ఉత్పత్తి—అమూల్యమైనది!

కైరా డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్.



CBKMP-34 TEL


ఎక్స్-రే మనసులు
'లత'
PRIVATE
ఏవిటా
దూకుడూ!
ఏమిటలా
రావటం!



సిక్కిం : దట్టంగా అల్లుకపోయిన హిమపుంపు దృశ్యం. వినోద కార్యక్రమాలు అక్కడి జనజీవనంలో ఒక భాగం.

సిక్కిం...!

క్రమంగా సిక్కిం ప్రాముఖ్యత పెరుగుతోంది. కాశ్మీర్‌ని కాపాడినట్లే ఇప్పుడు దీన్ని కాపాడటం అవసరమేమో! నేటి రాజకీయాలలో సిక్కిం స్థానం ఎటువంటిది?

ప్రశాంత దేశం

కొండలమీద గ్రామాలతో నిండిన చక్కని దేశం సిక్కిం. మొత్తం వైశాల్యం సుమారు 2,800 చ. మై. ఎటు చూసినా హిమాలయ పర్వత శిఖరాగ్రాలూ, గాఢమయిన అగాధాలూ కనిపిస్తాయి. తూర్పున నేపాల్, పడమట భూటాన్, దక్షిణాన్న భారతదేశం ఉన్న సిక్కిం, చైనా కంట పడింది. అప్పుడే పీకింగ్ తన ఎత్తులు వేస్తోంది.

అసలు సిక్కిం చరిత్ర చూస్తే ఒక యుద్ధం కన్నా కనిపించదేమో, 18వ శతాబ్దంలో నేపాళ దేశంవారు కొందరు దండెత్తి వచ్చారు కాని (1789 లో), బ్రిటిషువారు వారిని వెనక్కు తరిమివేశారు. ఈ రక్షణకి బహుమతిగా డార్జిలింగ్ జిల్లాని తీసుకున్నారు. అప్పటినుంచి ఈ దేశరక్షణ భారతదేశం బాధ్యతగా ఉండిపోయింది.

నేడు భారతదేశం సిక్కింకి ఎంతో సహాయము కూడా చేస్తోంది.

సిక్కిం నిజంగా శాంతినిలయం. మోటారు కలు తిరిగే ఈడేవు రోడ్ల వెంబడి ప్రయాణము చేస్తూ ఉంటే, అక్కడి ప్రశాంత వాతావరణంలో ఆధునిక ప్రపంచంలో ఎక్కడ చూసినా ఎదురయ్యే 'భయం', 'గాబర్రు' కనిపించవు. 'బాకూ' అనబడే దుస్తులు ధరించిన సిక్కిం స్త్రీ పురుషులు, దూవాలు, చాలాయిగా వేసిన పొలాలలో, కొండ పక్క లంబనీగాని పళ్ల చెట్ల తోటలలో పని చేస్తూ విశ్రాంతి తీసుకొంటూనో కనిపిస్తారు. సంపాదించినంత తింటారు. ధరించే వస్త్రాలని నేస్తారు. కావలసిన దేవుళ్ళని పూజిస్తారు.....

రాజధాని

సిక్కిం రాజధాని గాంగ్‌టాక్. ఇది 5,800 అడుగుల ఎత్తున ఉన్న చక్కని పూరు. ఇక్కడికి రోడ్డుమీద వెళ్ళవలసిందే— ఎందుకంటే సిక్కింలో రైలుబండి లేనేలేదు. గాంగ్‌టాక్‌కి వెళ్ళే రోడ్డు అన్నారు అవతల 'సింగిక్' దాకా ఉంటుంది. సింగిక్ నుంచి కాంచన్‌జంగా శిఖరం బాగా కనిపిస్తుంది.

సిక్కింలో నూటికి 40 మంది హిందువులు. మిగిలినవారు బౌద్ధులు. కాని ఇక్కడి ప్రజలంతా ఇంచుమించు ఒకేవిధంగా బతుకుతారు కాబట్టి వీరి పద్ధతులలో ఒకేరకమయిన విశేష తన్నో కనిపిస్తాయి. సిక్కిం దేశస్థులకి 'అమ్మమంగళ'ంట్లు అమోఘ వాలా నమ్మకం. ఇవి వేసిన కోట బలం కలుగుతుందిట. చైనా విస్తరణం బారినుంచి ఈ అమ్మమంగళ విగ్రహమే పేరిని రక్షించునాకు!


—సుశీలాదేవి.



సీరియల్

కరుణ







కొండముది శ్రీరామచంద్రమూర్తి

జ రి గి న క థ

జమదగ్ని భార్య శారదాంబ తన కుమారుడు ప్రసన్నతోపాటు విశ్వనాథంగారమ్మాయి కరుణను కూడా పెంచి పెద్ద చేస్తుంది. పెద్దకుమారుడైన మన్మథను జమదగ్ని తమ్ముడు చలపతి పెంచుకుంటాడు. మన్మథ పెళ్ళి విషయం ప్రస్తావిస్తాడు చలపతి. కరుణను మన్మథ[illegible] చేసుకోమని జమదగ్ని [illegible] రినాకాదా, [illegible] కరుణ ప్రసన్నలు ప్రేమించుకున్న [illegible] ప్రసన్నకే కరుణ భార్య [illegible] విశ్వనాథం. కరుణను ప్రసన్నకే ఇవ్వటానికి మన్మథ ఇష్టపడతాడు. ఈ పరిస్థితి స్వార్థంగా విశ్వనాథానికి వివరిస్తాడు జమదగ్ని. [illegible] విశ్వనాథం ప్రసన్నకే కరుణను [illegible] [illegible] వీరభద్రానికి, [illegible] కళ్యాణినిచ్చి వివాహం జరిపించి సహాయం [illegible] జమదగ్ని. ప్రసన్న కరుణకు వివాహం జరుగుతుంది. మన్మథ కూడా పై చదువుల చదవటానికి నిశ్చయించుకుంటాడు.

15

చలపతి ఒక్కొక్క మాటా తూచితూచి మాట్లాడుతున్నాడు. తను ఉద్దేశించిన స్థానాలకు వెళ్ళి, ఆ బాణాలు తగులు తున్నయా లేదా అని, ఎప్పటికప్పుడు విచారణ చేసుకుంటూ, ముందు మాటలను తయారు చేసుకుంటున్నాడు. ప్రసన్న అన్న ఎత్తిపొడుపు మాట, దానికి మన్మథ ప్రార్థన విని, "ఎందుకు తండ్రీ! నువ్వు ప్రాధేయపడతావ్ అంత దీనంగా? ఇంటికి నువ్వు పెద్దబిడ్డవు. అంటే ముందు నీ అవసరాలు చూచి, తర్వాత మిగిలిన వారి అవసరాల చూడాలన్నమాట! అది మంచిపని అయినప్పుడు, చేసే హక్కు నీకున్నది." జమదగ్ని ఇంకా తన పాతపాటే పాడుతున్నాడు. "నాదగ్గర డబ్బులేదు. నాకు ఇద్దరూ చదువ్వకోవడం ఇష్టమే. కానీ ఏం చేయను? సమర్థత లేదు కాబట్టి ఇద్దరు కొడుకుల్లోనూ ఒకణ్ణి ఇంతటితో ముడుచుకోవలసిందని కోరుతున్నాను."

"అవును. అట్లా చేతులు ముడుచుకొని ఇంట్లో కూర్చోవలసింది ప్రసన్న, మన్మథ కాదు."

కళ్యాణి చిరుకోపంతో అడిగింది. "ఎందువల్లో?"

"ఎందువల్ల నంటావా చిట్టితల్లీ! ఇంత దాకా వచ్చింది కాబట్టి చెబుతున్నాను విను. మన్మథను నేను పెంచుకున్నాను. ఈ ఆస్తంతా నాది. అంటే ఈ ఆస్తంతా మన్మథది అన్నమాట! ఐరేడెకరాల ఆస్తి పెట్టుకుని, చదువుకోవాలన్న ఆసక్తి వుంచు కొని, అన్నీ తన తమ్ముడికే వదిలివేసి, మన్మథ తాను స్వార్థం సన్యాసి జీవితం ఎందుకు గడపాలి? తెలిసిందా?"

ప్రసన్న నమ్మలేనట్లు చలపతి వేపు చూశాడు. జమదగ్ని రెండు చేతుల్లోనూ తలపట్టుకు కూచున్నాడు. శారదాంబకు ఏమనడానికి నోటమాట రావడంలేదు.

ప్రసన్న, అన్నవేపు సాభిప్రాయంగా చూశాడు. "బాబాయ్ చెప్పిందే బావుంది! ఆస్తి అన్నయ్యది. ఆ ఆస్తితో వచ్చిన హక్కు, దాని లాభమూ అన్నయ్యే అనుభ వించాలి. వాణ్ణి కాదని, నేను పట్టం గట్టు కోడం నాకు ఇష్టంలేదు. సరే, నువ్వే వెళ్ళు అన్నయ్యా! నువ్వు ప్యాసై వచ్చిం తర్వాత అదృష్టం తిన్నగా వుంటే, అప్పుడు నేను యూనివర్సిటీకు వెళ్తాను. లేదు, ప్రైవేటుగా వెళ్తాను, ఈ లోపల ఏదైనా అవకాశం వస్తే. నువ్వేవెళ్ళు."

ప్రసన్న లేచి వెళ్ళిపోబోయాడు. మళ్ళీ చలపతి మాటలే వినిపిస్తున్నాయి. "నువ్వేం బాధపడకు ప్రసన్నా! మిమ్మల్నిద్దర్నీ చదివించగల స్థితిలో వుంటే తప్పకుండా పం పించి వుండేవాళ్ళం."

"బాధా?" గిరుక్కున వెనక్కి తిరిగాడు ప్రసన్న. "ఎందుకు అన్నయ్య చదువు కుంటానంటున్నాడనేనా? అంత నీచుణ్ణి అనుకుంటున్నారా నన్ను!"

"కాదు నాయనా!" చలపతిలో అదే లక్షణం, అదే మెత్తదనం, మాటల వెనకాల అదే కరకుదనం. "ఆశ అడియాస అయితే, ఎంతటివాడికైనా ఆగ్రహం వస్తుంది. నువ్వు కుర్రవాడివి కదా?.."

"కానీ, వాడు నాకు అన్న అన్నసంగతి మరచిపోతున్నారు."

"నువ్వు గృహస్థువూ, వాడు బ్రహ్మ చారీ కదా! అందుకని నువ్వే ఎక్కువ అను కుంటావేమోనని!" మన్మథ లేచి నుంచు న్నాడు వెళ్ళిపోవటానికి. అతని మనసంతా తడిగుడ్డతో పిండినట్టుగా వుంది. 'పోనీ, ప్రసన్ననే చదువుకోనీయండి' అని చెబుదా మనుకొన్నాడు కానీ, చెప్పలేక ఆగిపోయాడు. మన్మథ చేయి పట్టుకుని, ప్రేమగా నొక్కి, ప్రసన్న బయటకు నడవబోతుండగా, బయట నుండి అనుకోకుండా వీరభద్రం లోపలికి వచ్చాడు. శారదాంబ, కళ్యాణి లోపలకు వెళ్ళి పోయారు. అందరూ మళ్ళీ కుర్చీల్లో కూర్చోవలసి వచ్చింది. శారదాంబ లోప ల్నుంచి పంపించిన కాఫీ, బలవంత పెట్టగా తీసుకుంటూ, "రేపు రాత్రికి జనతా ఎక్స్ ప్రెస్‌కు బయలు దేరుదామనుకుంటున్నాను. మీతో ఎవరన్నా ఎకంపెనీ అవుతారేమోనని కనుక్కుపోదామని వచ్చాను" అన్నాడు వీర భద్రం.

"అవును. మన్మథ వస్తాడు రేపు రాత్రి మీతో కలిసి!" అన్నాడు జమదగ్ని.

"అదేమిటి? ప్రసన్న వస్తాడన్నారు, మొన్న మీరు నన్ను కలుసుకున్నప్పుడు?"

"అవును అది అప్పటి మాట" చలపతి అందుకున్నాడు.

"ఎందుకని ఆ అభిప్రాయాన్ని మార్చు కున్నారు? పోనీ, ప్రసన్నను కూడా పంపించండి అంతా కలిసి సరదాగా వుంటాం" వీరభద్రం ప్రసన్న వేపు 'రండి' అన్నటు చూశాడు

చలపతికి అతని చొరవ అసహ్యమనిపించింది. తామొక నిర్ణయానికి వచ్చినపుడు దానిని తరచితరచి ప్రశ్నించడం ఉత్తమ పురుష లక్షణంకాదు "మీ కూడా రావడానికి, ఆయన కూడా ఓ మామగారు వుంటే బావుండేది!" యెదాలావంగా, పరవాగా అన్నట్లు మనసులో మాట అనేశాడు వీరభద్రం మొహం మాడిపోయింది. తను సమాధానం చెప్పకపోతే, మరీ బయట పోతానని, పెదిమల మీదకు లేవినవ్వు, రానినవ్వు బలవంతాన తెప్పించుకొంటూ, "నా కన్నా ధనవంతుడైన మామగారే దొరికారుగా ప్రసన్నకు కూడానూ!"

ప్రసన్నకు ఆ సంభాషణ రుచించలేదు. లేచి నుంచుంటూ, "మామగార్లు దొరికింది వాళ్లను మనం ఆశ్రయించి బ్రతకటానికికాదు. వాళ్ళ పిల్లలను ఏలుకోవడానికి!" అంటూ "వస్తానండి" అంటూ అక్కడి నుండి వెళ్ళిపోయాడు.

వీరభద్రానికి ఏమిటి మాట్లాడితే ఏవి చిక్కోనని భయం వేసింది కాసేపు కూచుని "వెళ్తొస్తా" అనిలేచి నుంచుని, "రేపు రాత్రే ప్రయాణం" అంటూ మరో సారు హెచ్చరించి చుట్టూ కలయ చూశాడు లోపల గాజుల గలగలలు వినబడడంలేద

మన్మథ నవ్వుతూ అన్నాడు "కళ్యాణి వాళ్ళ వదిన గారింటికి వెళ్లింది"

"అబ్బెబ్బే! అందుకోసం కాదు వెళ్తున్నాం కదా, ఓసారి అత్తగారితో కూడా చెప్పివెళ్దామని!"

"మా వదినగారితో నేను చెప్తానులే!" చలపతి తన ధోరణిలోనే అన్నాడు.

"అట్లాగే! అట్లాగే!" తలవంచుకుని, అందరికీ నమస్కారాలు చేసి, అందరి దగ్గరా పేరుపేరు వరుసనా సెలవు పుచ్చుకొని, వీరభద్రం వెళ్లిపోయాడు. జమదగ్ని అతనిని వీధి గుమ్మందాకా సాగనంపి వచ్చాడు అతను వెళిపోయిన తర్వాత, మొహం గంటుపెటుకుంటూ అన్నాడు జమదగ్ని, అందర్నీ చూస్తూ.

"మీరు ఆ కుర్రవాణ్ణికాదు అవమానం చేసింది, నన్ను!"

చలపతి హెచ్చరికగా అన్నాడు. "మీరేం కంగారు పడకండి. ఇటువంటి చిన్నచిన్న ఎదురుదెబ్బలు తగలడం ఆ కుర్రవాడికి కొత్త అవతారంలా కన్పిస్తున్నాయి."

"కానీ, మనం పిల్లనివ్వదల్చుకొన్నవాళ్లం"

"అదా మీ భయం! చలపతి అప్పుడు నవ్వాడు. "ఆ కుర్రవాడు అంతటి శక్తిగలవాడుగా నాకు కనబడటంలేదు. వాన పాము రకం. లోపల మాత్రం ఉసరవెల్లి లక్షణం."

జమదగ్నికి, తన మనసుకు నచ్చిన కుర్రవాణ్ణి వటుకుని చలపతి అంతలేసి మాటలనేడం అంత బావుండలేదు. ఆయనకు చలపతి స్వయంగా తను ఆస్తికి హక్కుదారుణ్నని చెప్పిన మాటలు మరలమరల జ్ఞాపకం వచ్చి, సూదుల్లా గుచ్చుకొంటున్నాయి. ఆ బాధలోనే అనేశాడు.

"పోనీలెండి! నాకు తగిన వాడే అనుకొంటాను! చిల్లిగవ్వంత ఆస్తిలేనివాడికి కట్నం పెద్దగా ఇయ్యలేనివాడికి, అమాత్రం అల్లుడు దొరకడం అదో భాగ్యవిశేషం." ఇదరూ ఆయన వేపు ఉలిక్కిపడి చూశారు



ఆ మోటు అని ఆయన అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు. అంత పెద్దహాల్లో మన్మథ, చలపతి ఇద్దరే మిగిలిపోయారు. ఎక్కడో దూరంగా అరుస్తున్న పక్షి శబ్దం వినిపిస్తోంది కాని, పక్షి కన్పించడంలేదు.

కిటికీలో నుండి, బయట ఆకాశంలో పక్షులు కొట్టే గాలిపటం వైపూ, ప్రహరీ ప్రక్కగాపూచి పెరిగిన ఎర్రగన్నేరు వైపూ చూస్తూ అన్నాడు, "మీరు, నాన్నగార్ని చాలా బాధపెట్టారు!"

"నువ్వు పడ్డ రౌరవ నరకంలో, ఆయన బాధ ఎన్నోవంతు తమ్ముడూ! మన బాధ తగ్గాలి అంటే, మరొకరు ఆ బాధను పంచుకోవాలి."

మన్మథ మాట్లాడలేదు. అతని మౌనాన్ని చలపతి భంగం చేయలేదు. మన్మథ మనస్సులో ఎక్కడో కించిత్తుగా బాధ జనించి, పెరుగుతోంది. చలపతి హృదయమంతటా తాను అనుకొన్న దానిని సాధించగలిగాను కదా అన్న ఆనందం అల్లుకుంటోంది.

* * *

మెడ చుట్టూ చుట్టూ కదిల్చినప్పుడల్లా, క్రొత్తగా ఒరుసుకుంటున్న మంగళ సూత్రాలు ఆమెకు చక్కిలిగింతలు పెడుతున్నాయి. జడలో పూవులు తురుముకొని ఆమె నొసటన కుంకుమ దిద్దుకుంటోంది, దిద్దుకుంటూ సన్నసన్నగా బసవరాజు వారి గేయమొకటి పాడుకుంటోంది. ఉదయం పదిగంటలు దాటినట్లు, రోడ్డు మీద నీడలు పొట్టివవుతున్నాయి. ప్రసన్న దగ్గరగా వేసి వున్న తలుపులు తెర్చుకుని, మెల్లగా లోపలకు వచ్చాడు. గదిలోంచి శ్రావ్యంగా వినబడుతున్నది సంగీతం. హాల్లో, వేణుగోపాల స్వామి పటానికి వెలిగించిన అగరుకడ్డీల పొగ, పరిమళం విరజిమ్ముతూ వలయాలు తిరుగుతోంది. హాల్లో ఎవరూలేరు. గుమ్మం దగ్గర నుంచున్న గది లోపలకు తొంగి చూశాడు.

కరుణ చీరకట్టుకుంటోంది. చీరమడతల్లో దాగలేక అందం అవస్థ పడుతోంది. టేబిలు మీద, ఒకే ఫ్రేములో అందంగా అమర్చిన తన ఫొటో, ప్రక్కన కరుణ ఫొటో మిలమిల్లాడుతూ కన్పించాయి.

చీర కట్టుకుంటున్న కరుణ తల ప్రక్కకు త్రిప్పి, టేబిలు వైపు చూసింది. టేబిలు మీద ఫొటోలో ప్రసన్న కొంటెగా నవ్వుతూ కన్పించాడు "ఛీ పో! అల్లరివాడా? అలా చూడవచ్చా?" అంటూ ఫొటోను వెనక్కు త్రిప్పి పెట్టింది.

"పాపం! ఆ ఫొటోదేం తప్పుంది? ఇంత అందాన్ని నీకిచ్చిన ఆ భగవంతుడిదికాని!"

కరుణ ఉలిక్కిపడి వెనక్కు తిరిగింది "మీరా?" అంటూ సిగ్గుపడి, చేతులతో కళ్ళు మూసుకుంది. ప్రసన్న మృదువైన ఆమె చేతివ్రేళ్లను అతిమృదువుగా చుంబించాడు. ఆ వ్రేళ్ళను తీసి, తన హృదయానికి హత్తుకుంటూ, "ఈ వ్రేళ్ళు, నీ కళ్ళపైన కాదు వుండవలసింది, నా గుండెపైన" అన్నాడు.

కరుణ మెల్లగా ఆ బాహుబంధం నుంచి తప్పించుకుంటూ, "నాన్న గారొచ్చే వేళయింది" అన్నది. చెదరిన ముంగురులను సవరించుకొన్నది.

ప్రసన్న ఆమెను మరింతగా దగ్గరకు తీసుకున్నాడు. గాఢంగా ఆ పెదవులను చుంబించాడు. "భార్యాభర్తలమైన మన మధ్య కూడా ఈ భయం దేనికి?" అన్నాడు. కరుణ మెల్లగా హాల్లోకి నడిచి వెళ్ళింది. ఆమెను వెన్నంటి నీడలా నడిచాడు ప్రసన్న. హాల్లో పేముకుర్చీలో బుజాలు పట్టి అతన్ని లాలనగా కూచోపెట్టింది. "బుద్ధిమంతుడిలా నాన్నగారొచ్చే వరకూ ఇక్కడ కూర్చోవాలి." అన్నది.

ప్రసన్న బుంగమూతి పెట్టి "నేనేం బుద్ధిమంతుణ్ని కాదు." అన్నాడు, కుర్చీ చేతిమీద తల ఆనించి. కుర్చీలో కూచున్న ప్రసన్నను అప్పుడు పరకాయించి చూసింది కరుణ. చూస్తూనే నవ్వసాగింది. "ఎందుకో అంత నవ్వు?" ప్రసన్నకు అర్థంకాలేదు.

కరుణ నవ్వుతునే వెళ్ళి, అద్దం తీసుకొని వచ్చి ప్రసన్నకు ఎదురుగా పెట్టింది. అద్దములో చూసుకున్న ప్రసన్న సిగ్గుపడిపోతూ, "ఇలా దగ్గరికి. తొందరగా! ప్లీజ్!" అన్నాడు కంగారుగా. కరుణ కంగారు పడిపోతూ అతని దగ్గరకు వచ్చింది. ఆమె దగ్గరగా వచ్చి, కొంచెం తలవంచగానే నడుం చుట్టూ చేయివేసి, తన దగ్గరకు లాక్కుని, "ఓసి వెర్రి బాగుల దానా! చొక్కా మీద నువ్వద్దుకొన్న కుంకుమ అయిందని ఇంతగా నవ్వావే! గుండెల మీద దేనికి ఇక్కడ అంటించు." అంటూ ఆమె నొసటిని గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు. కరుణ వేసివున్న తలుపుల వేపు క్రీగంట చూసింది. తన పమిట చెంగు పెట్టి, అతని చొక్కామీద కుంకుమను చెరపబోయింది. "వద్దు, వద్దు. అక్కడే వుండనీ!" ప్రసన్న చేతు అడ్డం పెట్టాడు.

"ఏం? నలుగురికి చూపించుకుని మురిసిపోతారా?"

"ఎందుకు మురిసిపోకూడదు? స్వాతంత్రికమైన మన బ్రతుకులో, ఈ అదృష్టం ఎంతమందికి?" ప్రసన్న నోటిని నోటితోనే మూసివేస్తూ "ఇంతమందికి?" అన్నది లేచి నుంచుని. క్షణకాలం ప్రసన్న తను వచ్చిన పని మర్చిపోయినాడు. అతనిలో విచారం, కొంచెం వెనక్కు తగ్గింది. వారిద్దరూ అనేక విషయాలను గురించి ముచ్చటించుకున్నారు. చిన్ననాటి ఆటపాటలు తలపుకు తెచ్చుకున్నారు. ఆ మాటా ఈమాట మాట్లాడుతూ, ఉన్నట్టుండి అడిగేసింది కరుణ. "ఈ వారంలో మనం విశాఖపట్నం వెళ్ళాలి కదా? ఏర్పాట్లన్నీ పూర్తి చేసుకున్నారా?"

ప్రసన్న వదనం కళావిహీనమైంది. అంతవరకూ ఏ విషయమైతే చెప్పటానికి జంకుతూ వచ్చాడో ఏ విషయాన్ని ఎట్లాగో అట్లా తెలియజేయడం కోసం గుండె రాయి చేసుకు వచ్చాడో ఆ విషయం అప్పుడు చెప్పక తప్పలేదు.

"నేను రావడం లేదు కరుణా!"

కరుణ తెల్లబోయింది. నమ్మలేనట్లు మొహంపెట్టింది. కళవళపడింది. "నిజం?" అన్నది అతనికి బాగా దగ్గరగా వచ్చి.

"అవును కరుణా! నేను రావడం లేదు. అన్నయ్య మన్మథ వస్తున్నాడు విశాఖపట్నానికి!!"

కరుణకు అంతా అయోమయ మనిపించింది. "బావగారు రావడమేమిటి? మీరు కదా అప్లై చేసింది? మనం ఇద్దరం కలసి చదువుకుందా మనుకున్నాం! ఆయన కెవరిచ్చారు సీటు? మీకే కదా కమ్యూనికేషన్ వచ్చింది? ఏమిటిదంతా?"

ప్రసన్నకు అంతా విడమర్చి వివరించక తప్పలేదు. "బీదతనం నన్ను వేసిన మొట్టమొదటి కాటు ఇది! అన్నయ్య నాకన్నా అయిదారేళ్ళు ముందుగా పుట్టడం మూలానా వాడికి పట్టిన అదృష్టం ఇది! దీనికి ఇంతకన్నా మరొక అర్థంలేదు."

కరుణ, ప్రసన్న చొక్కా గుండీలు సవరిస్తు కింద కూచున్నది. ప్రసన్న ఇంక ఏమీ చెప్పవలసింది లేదన్నట్టు పడక కుర్చీలో పడుకుని, ఇంటికప్పు వంక చూస్తున్నాడు. కరుణ ఎంతో జాలిగా అన్నది.

"మిమ్మల్ని చదివించలేమన్నారు. అంతే కదూ?"

ప్రసన్న తలూపాడు. కొంచెంసేపుండి మళ్ళీ అన్నాడు. "వాళ్ళనడమేముంది ?— అంతా అటూ, కూడి వచ్చింది. ఇందులో ఎవరి తప్పూ లేదనే అనిపిస్తోంది నాకు. ఎవరి అవసరాలు వాళ్లవి." కరుణ భర్త చెప్పింది జాగ్రత్తగా విన్నది. అతని మొహం వంక చూస్తే, బాధతో ఉంగలు చుట్టుకు పోతున్నా, అతి కష్టంమీద నిగ్రహించు కొంటున్న మనిషిలా కన్పిస్తున్నాడు. కరుణ కంపిస్తున్న స్వరంతో, భయం భయంగా అడిగింది.

"ఏవీ, నే నొకటి చెప్తాను కోపగించు కోకుండా వింటారా ?"

"ఏమిటది ?" ప్రసన్నలో నిర్లిప్తత.

"ఏంలేదు. మా నాన్నగార్నే పెట్టుబడి పెట్టమందాం. ఆ తర్వాత మెల్లగా మన పొలంమీద వచ్చే పంట మీదనో, లేక సంపాదనలోంచో తీర్చుకుందాం."!

ప్రసన్న నవ్వాడు. పేలవమైన నవ్వు. "అది మా నాన్నగార్ని అవమానించడం కాదూ ?—ఆలోచించు. ఆయన మొహం మీదనే, నువ్వీపని చెయ్యలేవు. కాబట్టి నేను మా మామగారి దగ్గరకు సహాయం కోసం వెళ్తున్నాను. అనడం కాదూ ?"

"అట్లా అంటే మాత్రం తప్పేముం దండీ ! వీరభద్రానికి, మామగారు సహాయం చెయ్యడంలేదూ ?"

ప్రసన్న చర్రున కుర్చీలో లేచి కూచు న్నాడు. అతని కళ్ళు ఎర్రనైనాయి. "అంటే వీరభద్రాన్నీ, నన్నూ ఒకటి చేశావన్నమాట !"

మాట అనేసిన తర్వాత, నాలిక కొరు క్కుంది కరుణ. అయితే అప్పటికే, తను మాట జారనూ జారింది, అది చేయవలసిన పనిని చేయనూ చేసింది. "మిమ్మల్నీ, ఆయనన్నూ ఒక్కటని ఎందుకంటానూ ?— అంత మూర్ఖురాల్ని కాదు. మామగారి దగ్గరినుండి సహాయం తీసుకోవడం అంత తప్పుగా తీసుకోవలసిన విషయం కాదని మాత్రమేనని భావన." అన్నది మాటను కూడదీసుకోవటానికి ప్రయత్నిస్తూ.

"కొందరికి తప్పు కాకపోవచ్చు. నాకు మాత్రం తప్పే !"

కరుణ మాట్లాడలేదు. ప్రసన్న గంటు పెట్టుకున్న మొహంతో కుర్చీలో కూచు న్నాడు. కొంతసేపు మాటా పలుకూ లేకుండా కూచున్న తర్వాత, "ప్రసన్నా ఇంతకీ ఈ ప్రళయం ఏమిటి ?" అని అడి

సిగ్గుపడి, కరుణను దగ్గరకు తీసుకని, "ఎప్పుడూ లేనిది, ఉత్త కోపిష్టి నిదే అనిపించింది. దాంతో కోపంలో ఆన ఎంత అల్పుడైనాడో జ్ఞప్తికి తెచ్చుకొని నయ్యాను. నన్ను క్షమించు కరుణా ! నేను కాదు. అభిమానం నాచేత అట్లా మాట్లాడించింది" అన్నాడు

కరుణ అతనిని వక్షానికి హత్తుకుంది ఆమె తనువెల్లా పులకలు పూచిన కదంబ వృక్షమే అయింది.


"పోనీలెండి, ఇహ ఆ విషయాన్ని మర్చి పోదాం అట్లా మాట్లాడడం నాదే పొర బాటు."

కరుణ ఒకటి, రెండు సార్లు, వీధిగుమ్మం దాకా వెళ్ళి, అల్లుడుగారు వెలవి వీధిలోకి తేరి పారజూచి వెనక్కు తిరిగివచ్చి "నాన్నా రింకా రావడంలేదు మీరు వడ్డిస్తాను. రండి" అన్నది

"భోజనానికా ?" ప్రసన్న అనంగీకారంగా అన్నాడు. "ఉహూ, నే నందుకోసం రాలేదు ఈ వార్త మీ చెవిని వేసిపోదామని వచ్చాను. అంతే "

కరుణ చిరుకోపంతో అన్నది "నిజమే నండీ ! మీరు అందుకోసం రాలేదు. కరిసి భోంచేద్దా మనుకోవడం నాదే పొరపాటు."

(సశేషం)



వారఫలం

4-2-1966 శుక్రవారం మొదలు

10-2-1966 గురువారం వరకు.

మేషం : అప్పుడప్పుడు కొంచెం శ్రమకలిగినా, వృత్తి వ్యాపారాల్లో వారాంతానికి తగిన అభివృద్ధిని సాధించగలరు నూతన వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వ్యాపారం భారీ ఎత్తున చేయడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. వృత్తి వ్యాపారాల్లో గౌరవం బాగా ఉంటుంది ప్రయాణం ద్వారా కార్య సాధన చేయగలరు. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభిస్తాయి. కుటుంబ సంతోషం లభించగలదు. శుభ కార్యాల విషయంలో కొత్త సమస్యలు తల ఎత్తవచ్చును

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

వృషభం : ప్రతిక్షణం మీకు యేవో సందేహాలు కలుగుతుండడంవలన సాహసించి యే పనీ చేయలేరు కాని ప్రయత్నించిన ప్రతి వ్యవహారమూ నెరవేరుతుంది కొన్ని వ్యవహారాల్లో కార్యసాధనకోసం మీ అభిప్రాయాలకు వ్యతిరేకంగా వ్యవహరించవలసి వస్తుంది. మీరు స్వంతంగాచేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి ఉద్యోగంలో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది రాజకీయ వ్యవహారాల్లో శ్రమమీద అనుకూలతను సాధించగలరు ఆరోగ్యం బాగానే ఉంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు అధిక వ్యయం జరుగుతుంది

మిథునం : ఈవారం వృత్తి వ్యాపారాల్లో ఆదాయం బాగానే ఉంటుందికాని ప్రతి వ్యవహారంలోను యేదో ఒక కొరత కన్పిస్తుంది వృత్తిలో మీ ఎదుట పొగడుతగా చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది ఆర్థికంగా మీ స్వంత వ్యవహారాలు బాగానే ఉన్నా, యితరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది ఉద్యోగంలో ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది. ప్రయాణాల్లో ప్రయోజనంకంటే ప్రయాస అధికంగా ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో వారం మధ్యలో భేదాభిప్రాయాలు రావచ్చును

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది ఎవరితోను వాద ప్రతివాదాలకు దిగడం మంచిది కాదు.

కర్కాటకం : వృత్తి వ్యాపారాల్లో ఆదాయం కంటే హడావుడి అధికంగాఉంటుంది కొన్ని వ్యవహారాల్లో మీరు మొహమాటాలకు లొంగిపోవడంవలన చేజిక్కినఅవకాశాలనుకూడా కోల్పోయేప్రమాదంఉంది. వృత్తిలో కొత్తవారి పోటీని ఎదుర్కోవలసివస్తుంది సాహసముతో కూడిన వ్యవహారాలు స్వల్పంగా లాభిస్తాయి ఆదాయంతో నిమిత్తం లేకుండా అవసరానికి ఏదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది సాంఘిక కార్యక్రమాలకు అనుకోని మార్పులు వస్తాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం పుణ్యకార్యాలు చేస్తారు

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి సాహిత్య కళారంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి

సింహం : వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో వ్యయ ప్రయాసలకు గురి అయినా, తరవాత అన్ని వ్యవహారాల్లోను తగినంత అభివృద్ధిని సాధించగలరు వ్యాపారంలో మీకు నష్టం కలిగించడానికి యితరులుచేసే ప్రయత్నాలే మీకు లాభదాయకంగా పరిణమిస్తాయి. వృత్తి రీత్యా చేసే ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది వారం ప్రారంభంలో ఉద్యోగంలో మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది కోర్టు వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—స్వల్ప అనారోగ్యం చేయవచ్చును. సంతోషకరమైన వార్తలను వింటారు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కన్య : ఈ వారం చిత్రంగా ఉంటుంది. ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావడం, అనుకోని వ్యవహారాలు నెరవేరడంవంటి సంఘటనలు జరుగుతాయి భాగ స్వాములతో కలసిచేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభించడంవలన ఆదాయం బాగా ఉంటుంది అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో యితరుల జోక్యంవలన ఆలస్యం జరుగుతుంది. ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి యిది సమయం కాదు మీ ఆరోగ్యం బాగానే ఉంటుంది కాని సంతానానికి అనారోగ్యం చేయవచ్చును

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది

తుల : ఇదివరకు కొన్ని వ్యవహారాల్లో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి తొలగిపోవడంవలన వృత్తి వ్యాపారాల్లో మీకు ముందుముందు లాభించగల వ్యవహారాల్లో దృష్టిని కేంద్రీకరించడానికి అవకాశం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి ఉద్యోగంలో సాటివారి అసూయకు గురి కాగలరు వారాంతంలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. కోర్టు వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతి పక్షాలు బలహీనపడడంవలన మీ అభివృద్ధి మార్గం నిష్కంటకం కాగలదు.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. శుభ కార్యాల విషయంలో మీ ప్రయత్నాలు రాణించగలవు.

వృశ్చికం : గత వారంకంటే యీవారం బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా కొంతవరకు లాభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో ప్రయాణం ద్వారా కార్య సాధన చేయగలరు. స్థిరాస్థి వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. సాహిత్య కళారంగాల్లో కృషిచేసేవారికి మంచి సహాయం.

స్త్రీలకు—కుటుంబ [illegible]



గుర్తుందా ! మాష్టారూ !! చిన్నప్పుడు నన్ను తాడిచెట్టనేవాళ్ళు—!!!

ు లేకుండా నెరవేరుతాయి. సంతానానికి పెళ్ళి ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభం : వృత్తి వ్యాపారాల్లో వారం ప్రారంభంలోనే ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడడం వల్ల, తరువాత కొంచెం బాగా ఉన్నా కూడా ఈ వారం సంతృప్తికరంగా ఉండదు. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన లాభించవలసిన వ్యవహారాలను కూడా వాయిదా వేయవలసివస్తుంది. ఉద్యోగంలో మీ ఎదుట పొగడుతూ చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది. శుభ కార్యాల విషయంలో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు వచ్చి సర్దుకుంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా, నిర్లక్ష్యం చేయతగదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం : క్షణం కూడా తీరుబడి లేకుండా మీరు ఎంతో కృషి చేస్తేనేగాని మీరు ఏ వ్యవహారాన్నీ సాధించలేని స్థితి ఏర్పడుతుంది. వృత్తిలో పోటీ దారితో పోటీ పెరగడంవలన తరచుగా మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. వారం మధ్యలో సహసంతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగరీత్యా చేయవలసిన ముఖ్యమైన నిర్ణయాలు వారాంతంలో చేయడం మంచిది. సాంఘిక కార్యక్రమాల్లో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. ఆరోగ్యం బాగానే ఉన్నా, మానసికాందోళన కలుగుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగానే ఉంటాయి. బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభం : అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉన్నట్లు కన్పిస్తాయిగాని మీరు యేమాత్రం ఏమరుపాటుగాఉన్నా, వృత్తి వ్యాపారాల్లో అవస్థమీది. అనుభవం మరొకరిది కాగల పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని కల్పించి కలహప్రసంగం తీసికొని రావడానికి ప్రయత్నిస్తారు. నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి యిది సమయంకాదు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరగడంవలన మీరే వెనుకకు తగ్గవలసి వస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు. దైవ కార్యాలు నెరవేరుతాయి.

మీనం : కొన్ని వ్యవహారాల్లో మీరు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రవర్తించడంవలన ప్రస్తుతం మీరు పొందవలసిన ప్రయోజనాన్ని పొందలేకపోవచ్చును. దావలసిన డబ్బు మీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడంవలన యిబ్బంది కలుగుతుంది. ఖాతీ ఎత్తున చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తి రీత్యా చేసే ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో అభివృద్ధిని సాధించగలరు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. అలంకార వస్తువులు కొంటారు.

—మహేష్



మంచు—ఎక్కడచూచినా మంచు పొగల్లా వ్యాపించి ఉంది—చలి—స్వెట్టరుమీద కోటు తొడుక్కుని మఫ్లరు చుట్టుకున్నా ఇంకా చలి. దత్తుకు ఏమీ తోచలేదు. మెరుపులా "శాస్త్రి" మెదిలేడు అలా షికారు వెళ్లి వద్దామని బయల్దేరేడు మధ్యలో వంతులు హోటల్లో పకోడీల వాసన కమ్మగా తగిలి ప్రాణము పాడుచేసింది అథవా! వచ్చినా పకోడీలు తిని వెళ్లక, స్టయిలుకు థం [illegible] కాఫీ అర్డరిచ్చి, వంతులు క్రొత్తగా [illegible] బ్యాటరీ రేడియో సంగీతాన్ని చెవుల [illegible] వీనులకు విందు చేస్తూ దానికి కూడా వంతులు బిల్లు వేయనందుకు—[illegible] తప్ప చెవులను వినపోయిస్తున్నం దుకు—సంతోషించి సిగరెట్టు ముట్టించి పొకలొదులుతూ బయల్దేరేడు.

ఆహారాన్ని మనసులో మెచ్చుకుంటూ పద్మాపురం [illegible] నడిచేడు ఎందుకో [illegible] [illegible] [illegible] చేతితో [illegible] మరొకసారి [illegible] [illegible] [illegible] మురిసిపోయా. అది [illegible] వ్రాసిన ఉత్తరం. అప్పనే [illegible] [illegible] [illegible] [illegible], వంతులు [illegible] [illegible] వంతులు తన బాధ్యత నెరవేర్చేడు. ఆనం దాన్ని— కాదు— ఆదివారం ఆనందాన్ని చేకొమ్మని.

తను భీమవరంలో మలేరియా నిరోధ చర్యలకు ఎంతో కష్టపడి పనిచేసి నందుకు శ్లాఘిస్తూ అరుకువేలీలో తన ప్రతిభ చూపమని ప్రమోషన్‌మీద స్పెషల్ గ్రేడుగా వేసేరు రాక తప్పలేదు వచ్చేటప్పుడు వేణితో ఏదో ప్రయత్నం చేసి త్వరలో తిరిగి వస్తానని—బెంగ పెట్టుకోవద్దనీ మరీ మరీ చెప్పి వచ్చాడు. ఆలోచనలతో వేడెక్కిన మెదడు గోల పెట్టడంతో మఫ్లర్ విప్పి మెడకు చుట్టి సిగరెట్టు ముట్టించాడు అప్పుడే ఫారం గేటు వరకు వచ్చాడు తను. వచ్చిన క్రొత్తలో [illegible] నలిగిపోని అరకు వేలీ ప్రకృతి సౌందర్యం— ఆ లోయలు, పచ్చని మైదానాలు— మంచు కురుస్తూ చలి వేస్తూ ఎంతో ఆహ్లాదంగా ఉండేది ఇప్పుడు తను బాగా అలవాటుపడి క్రొత్త వింత, పాత రోత సామెతగా—రెండు మైళ్ల దూరాన ఉన్న పద్మాపురం ఫారానికి దారి తీసేడు.

"బాబుగోరూ దణ్ణాలు" కొండవాడి యాసబాస— లెక్కచేయనట్లుగా వెళ్లిపోక, వాడికి ప్రతినమస్కారం చేసి వాడు తృప్తిగా నవ్వుకుంటూ ఉంటే ఎంతో పొంగి పోయాడు దత్తు. ఇది కనిపెట్టిన శాస్త్రి కూడా వెనుకనుంచి,

"దణ్ణాలు బాబుగోరు" అనటంతో తెచ్చి పెట్టుకున్న యాసతో కొండవాడి అవాగు కతను విస్మరించటంతో ఎబ్బెట్టుగా ఉండి దత్తును ఆకర్షించడంలో శాస్త్రి ఫెయిల్ యాడు.

ఇద్దరూ నవ్వుకున్నారు

ఆఫీసు రూము వెనుకకు తిరిగి ఫారం చూపించడానికి లోపలికి తీసుకొని వెళ్లాడు. శాస్త్రి, దత్తు యిద్దరు భీమవరంలో స్నేహితులు ఇద్దరూ ఎంతో సన్నిహితు లైనారు. శాస్త్రి వ్యవసాయ శాస్త్ర భద్రుడుగా డిగ్రీ సంపాదించడానికి భీమ వరం వదలి బాపట్ల వెళ్లడం, తిరిగి ఆరు సంవత్సరాలకు డిమాన్‌స్ట్రేటరుగా పద్మా పురం ఫారానికి రావటం జరిగినా రోజూ శాస్త్రి వేలీకి వచ్చి తన్ను పలుకరించి వెళ్లు తూంటాడు. కాని యిద్దరూ కల్సుకుని వారంరోజూ అనటంతో యీ ఆదివారం యిలా బయల్దేరేడు

అన్ని రంగులలో గులాబీలు చూడటం యిదే ప్రథమం దత్తుకు ఎంతో పొంగి పోయాడు. యూకలిప్టస్ వృక్షాలు, కర్పూరం మొక్కలు—ఆకులనుంచి రసా యనిక పద్ధతులలో, కర్పూరపు స్ఫటికాలు తయారుచేయటం ఎంతో ఆకర్షించినాయి

ఎత్తయిన పంక్తులలో కాఫీ మొక్కలు —కాఫీ గింజలు కొండ వదుచులు వల వడం చూసి తన జన్మ ధన్యమైనదని పరిపరి విధాల ఆలోచనల తరంగాలలో— తను చూసిన కాశ్మీరు జ్ఞప్తికి రాగా ఒక్క క్షణం కాశ్మీరులాగ ఎందుకో భ్రమ కలిగించింది.

కొద్దిగా సూర్యరశ్మి ప్రకాశంతో మంచు విడిపోతున్నది

కోటు విప్పి భుజాన తగిలించుకొని ఇంకా లోపలికి వెళ్లి వివిధ ఫల వృక్షా లను చూస్తూ శాస్త్రి [illegible] [illegible] [illegible] [illegible] [illegible],

సిగరెట్టు ముట్టించి [illegible] [illegible], దూరాన కొండ [illegible] కట్టెల మోపులు నెత్తిన [illegible] వెళుతూన్న కొండజాతి సుందరుల వలయాన్ని [illegible] వంపుల సొంపుల నడకలను దూరాన [illegible] [illegible] వాటి సౌందర్యానికి వన్నెలు దిద్దు

కుంటూ—వీజన్నీ స్వంత వాతావరణాన్ని తిలకిస్తుంటూ ప్రక్కన శాస్త్రి సంగతి మరచే పోయాడు

“దత్తూ! ఏమిటలా చూస్తున్నావ్?” శాస్త్రి అనడంతో మరో ప్రపంచంలో నుండి తేరుకున్నాడు

“లేదు శాస్త్రి! ఏమీ లేదు. నా ప్రక్కన వే. ణి” అంటూ ఏదో గొణుక్కున్నాడు

శాస్త్రికి తెల్సు తను భీమవరంలో ఉండేప్పుడే దత్తు ఎవరో ఒకరి ప్రేమ వలలో పడతాడని. కాని యీ వేణి ఎవరో తనకు తెలియదు. తనకు తెల్సినంతవరకు వేణి అనే సుందరిని చూడలేదు అవుతే యీ వేణి ఎవరు? అలివేణా? నీలవేణా? శాస్త్రికి ఆత్రుత ఎక్కువైంది,

“క్షమించు దత్తూ, నీతో ఉన్న చనువు వల్ల అడుగుతున్నాను ఎవరీ వేణి? — ఆమెను నువ్వు ప్రేమిస్తున్నావా?—నీ పెదవుల నుండి వెలువడిన ఆ రెండక్షరాలు ఎందుకో నన్ను అలా ప్రశ్నించడానికి పురికొల్పినై—చెప్పు నా దగ్గర దాచటం ఎందుకు?” అని రెట్టించాడు

“ఫరవాలేదు శాస్త్రి—ఇందులో దాచవల్సిందీ—భయపడవల్సింది ఏమీ లేదు వేణిని నేను వివాహం చేసుకోబోతున్నాను నేను ఆమెను వదిలి ఉండలేను ఆమె అంతకన్నా నన్ను వదలి ఉండలేదు ఇంత వరకు యిన్నాళ్ళు “ప్రేమ” అనే రెండక్షరాలకు—నా పెదవుల చివరినుండి నువ్వన్నట్టు “వేణి” అనే రెండక్షరాలకు రాగా మారిపోయింది” నవ్వుకున్నా రిద్దరు

“శాస్త్రీ! మా ప్రేమతో ప్రమేయం లేకుండా మేమిద్దరం విడిచి ఉండలేని స్థితికి వచ్చాము ఆమెతో నా పరిచయం చాలా విచిత్రంగా జరిగింది బహుశా నీకు పాపం నీవు నగరంలో ఉన్న రోజులు — నాకు జ్ఞాపకం ఉన్నాయనుకుంటాను”

“ఆఁ అవును! ఆయుర్వేద డాక్టరుగా రిజిస్ట్. అవుతే?”

“మా నా మొదటి సంవత్సరం ఇన్స్పెక్టరు గిరిలో బాపట్ల వెళ్ళిపోయినప్పుడు ఒక్కడినే రూములో ఉండాలని పించింది వారానికే రోజులు గడిచిపోతుం డేవి హోటల్లో భోజనం—మలేరియా నిర్మూలన పథకం. — నా జీవయాత్ర సాఫీగా సాగిపోయేది.

ఒకరోజు సాయంత్రం నేను ఆఫీసు నుండి వచ్చి రూములో కూర్చొని ఏదో ఆలోచిస్తుండగా—ఎవరో మన యింటివా రింట్లో క్రొత్తగా మాట్లాడుతున్నట్లుగా లీలగా వినిపించింది ఎవరై ఉంటారా అనుకొని—

మన కెందుకులే అని—గుమ్మం తలుపు తెరిచేంతలో—ఎవరో అవతల నుండి చటుక్కున తలుపు తోయడం—నామీద పడటం—నేను కాపాడటం—ఆమె పారి పోవటం జరిగినాయి.

అందమైన మోహం—తెల్లని శరీర ఛాయ. .

నాకు ఎందుకో భయం వేసింది, భయంతో అనిర్వచనీయమైన ఆనందం, అనుభూతి పొందేను.

ఆమెను మరలా చూడాలనిపించింది. ఎందుకో....

చూశాను.

కానీ, మర్నాడు అదే వేళ కిటికీలో కూర్చొని బల్లమీద పుస్తకాల్లో ఏదో వ్రాసుకుంటూ—మధ్య మధ్య గుమ్మంకేసి శూన్యంగా చూస్తూ....బహుశా ఏదైనా పరీక్షకు చదువుతున్నదేమో ననివూహించుకున్నాను

కాని! రెండు రోజుల తర్వాత నా వూహ సరియైనది కాదని బుజువైంది.”

“ఎలా?” శాస్త్రి ఆందోళన వ్యక్తం చేశాడు.

“ఏముందీ, రెండు రోజుల తర్వాత నేనొక కథ వ్రాసినట్లు—దానిపై నా అభిప్రాయం ఏమిటో తెలుసుకోవాలనుకుంటున్నట్లు ఎంతో చనువున్నట్టుగా కాగితాలు నా బల్లమీద పడేసి నా ఎదురుగా పదవ నున్నట్లు కూర్చుంది”

“ఏమిటీ— నిజమే! — నే నమ్మలేను ఇదంతా అభూతకల్పన — లేకపోతే రెండు రోజుల్లోనే— అందులో క్రొత్తవారిని— ఆమె నీ దగ్గరకు అంత ధైర్యంగా నీ గదిలోకి వచ్చి నీ అభిప్రాయం అడగటం కొంచెం విచిత్రంగా ఉంది” అన్నాడు శాస్త్రి, కథలో గంటవెన్ను విచ్చిపోయినందుకు

“నిజం శాస్త్రి - నిజం— కేవలం అబద్ధాలు చెప్పాలనుకుంటే యింకోవిధంగా చెప్పేవాడిని అదంతా ఎందుకు యీ ఉత్తరం చూడు ఆమె ఎప్పుడూ నన్ను శాసిస్తున్నట్టు వ్యక్తం చేయకుండా ప్రేమగా, చిలిపిగా ఎలా వ్రాసిందో—ఆ చొరవ, ధైర్యం నన్నెంతో ముగ్ధుణ్ణి చేసి ఆమెకు దాసోహం చేయించినై— ఇదుగో చదువు. నీదగ్గర నా కింక ఏ దాపరికము లేదు—చదువు నేను కూడా మరోసారి వింటాను”

శాస్త్రికి వచ్చిన ఇంటరెస్టు పె[illegible] లేనింది. ఆత్రంగా కవరులోంచి తీసేడు—

“శ్రీవారి పాదపద్మములకు నేను నమస్కరించి వ్రాయునది—

మీరు వ్రాసిన రెండు ఉత్తరములు చేరినవి. మీరు పంపిన మనియార్డరు కూడా చేరినది. దైవవశాత్తు మా పెద నాన్నగారు పేషంటులను చూచుటకు “శివరావుపేట” వెళ్ళినారు.—మా పిన్ని పెరట్లో ఉన్నది. నేను మనియార్డరు తీసు కోవటం ఎవరూ చూడలేదు మీరు, ముందుగా వ్రాయటంవల్ల మీకోసం ఎదురుచూస్తూ ఉన్నాను.

విశాఖలో నా స్నేహితురాలి పెండ్లి అని చెప్పినాను. శనివారం బయల్దేరి రెండు రోజులుండి తిరిగి వస్తానని యింట్లో చెప్పేను. కాని, మా పిన్నిగారు, పెదనాన్న గారు నేను ఒక్కర్తినే వెళ్ళటానికి ఒప్పుకో లేదు. నేను నసేవిగా లటంగా వెళ్ళ మని చెప్పినారు.

నేను నిడదవోలు మీదుగా విశాఖకు వచ్చి అక్కడ ఆదివారము ఉదయం ఏడు గంటల బస్సులో బయల్దేరి అనుకుపల్లి వస్తాను. అంతా మీరు వ్రాసినట్లుగా చేసినాను.

ఇట్లు,
మీ వేణి

శాస్త్రి ఉత్సాహం చంపి “ఆకలేస్తున్న దింటికి? వస్తుంది ఇప్పుడే పది రెండు గంటలైంది సరి ఇంకా భోజనం చెయ్యాలి—వేరే పనులూ—నా కోసం సిటీకి క్యారియరు తీసుకోవాలి” అంటుంటే,

గాలో పనులు వెంటనే గావడంతో బయల్దేరే దిగ్గరా—ఏదో జరిగిపోయినట్లు వాడన్నే శాస్త్రి, ఉద్రుక్కున లేచి,

“బ్రతుకు, ఒప్పు మరి— ఆమెకు యిక్కడ పరిసర ప్రాంతాలు, హార్బర్, ఎల్లక్ట్రిసిటీ ప్రాజెక్టు, జిల్లా జలపాతం, ముఖ్యంగా యీ నగరం చూపించ డానికి రెండు రోజులు శలవు పెట్టేనా?” ఉత్సాహంతో నవ్వుకున్నాడు దత్తు

“శాస్త్రి! పిన్న సంఘటనలు దగ్గర ఉత్సాహ

తీసుకోవటంతోటే నెల రోజులు శలవు ఇప్పించి చేసేను."

"ఏమిటీ ! నెలరోజులా ! ఎందుకు ?"

"ఇక్కడ రెండు మూడు రోజులు అన్నీ చూపించి సింహాచలంలో పెళ్ళి చేసుకొని— అలా భీమవరం వాళ్ళ పెదనాన్నగారి, పిన్నిగారి ఆశీర్వాదము పొంది వెళ్ళారు వెళ్ళాలి —నీకు తెలుసుగా—ఆమధ్య మా అమ్మ కూడా చనిపోవటం."

"ప్చ్ .... ఏమిటో" కాసేపు మౌనం వహించా రిద్దరూ.

"అప్పటినుంచీ నేను మా అన్నయ్యను, వదినను విడిచిపెట్టి ఉద్యోగాలమీద తిరుగుతున్నాను. ఏదో వాడి వ్యవసాయంవల్ల వా జీవితం సాఫీగా సాగిపోతున్నది. వాడికి ఒకసారి వేణిని చూపించాలి. వారి ఆశీర్వాదం పొందాలి! చాలా ఉందిలే కథ."

మాటల సందర్భంలో కాలాన్ని దూరాన్ని మరిచేపోయారు. పంతులు హోటల్లో భోజనంచేసి—బస్సు కోసం—హోటల్ బయట చెట్టు క్రింద బెంచీలమీద చతికిలపడ్డారు.

"ఏమిటి ! ఈవేళ బస్సు యింత లేటు!"

"కాదు(టా మరి! ఇంకా వొంటిగంటకు ఐదు నిముషాలుంది— అప్పుడే లేటా?— యిదేం మెయిలా—ఎక్స్‌ప్రెస్సా లేటవడానికి" శాస్త్రి సమాధానంతో ప్రక్కనే ఉన్న పంతులు నవ్వుకున్నాడు.

ఏదో పిల్లల నాటకంలో కుక్కల ఆక్రందనలు వినలేక పంతులు కట్టేసేడు రేడియో.

బస్సు వస్తూన్న శబ్దం వినబడింది.

శిలాలే ప్రాకారాలు

ఆశగా ఎదురుచూసేరు యిద్దరూ.

బస్సు రానే వచ్చింది.—రాలేదు—వేణి.

బస్సు జయపూరు వెళ్ళే ప్రయాణీకులతో కదలిపోయింది.

కదులుతూ వదిలిన పొగ ఆవరించింది.

* * *

ఆ రోజల్లా ఏమీ తోచలేదు దత్తుకు. ఎందుకో భయం వేసింది, ఏమిటో అంతా పిచ్చిగా ఉంది. శాస్త్రి కూడా వెళ్లిపోయాడు. కాసేపు రేడియో వేసేడు. వివిధ భారతిలో ఏదో సినిమాపాట. తనూ వేణీ ఆ సినిమాకు వెళ్ళినట్లు జ్ఞాపకం, ఆ సినిమా గురించి వేణీతో తను వాదించాడు.

సరిగా జ్ఞప్తికిరాలేదు. వాచీ చూసుకున్నాడు. నాలుగైంది రేడియో కట్టేసి పోస్టాఫీసుకేసి బయల్దేరేడు.

తన కేవీ ఆదివారం అర్జంటు ఉత్తరాలు రాలేదు

అంతా ఆశ్చర్యంగా ఉంది. ఏమిటో వస్తున్నానని వ్రాసింది—రాలేదు. మళ్ళీ తనకు వచ్చిన ఉత్తరం ఒకసారి చూసాడు. కరక్టుగానే వ్రాసింది. ఎందుచేత రాలేదో ఏమిటో.

అలా ఎంతసేపు కూర్చున్నాడో తెలియదు.

మనసులో ఒకటే ఆలోచనలు. మంచులో కలిసిపోతున్నది సిగరెట్టు పొగ. చలి ప్రారంభించింది.

వెన్నెల—అంతా వెన్నెల—ఎంతో ఆహ్లాదము కలిగించే వెన్నెల అప్పుడే చంద్రుడు మేఘాలు దాటి ఎక్కడికో— ఏమిటో ప్రయాణం సాగించాడు.

భోజనం చేయాలనిపించలేదు దత్తుకు. నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ ఇంటికేసి బయల్దేరేడు

ఎవరో కొండజాతి యువకులు ఏదో పాట పాడుతూ బండిని తరుముతున్నారు

పారిపోయింది.

తను తాళం వేయటం మరిచేపోయాడు. ఇంట్లో ఏదో చప్పుడు

కొద్దిగా భయం వేసింది దత్తుకు

నెమ్మదిగా ముందు కిటికీలోంచి చూసేడు. నవ్వుకున్నాడు.

బోయ్ కేరేజి సర్దుతున్నాడు. ఓహో ! యీ ఆదివారం వాడి భోజనం తన క్యారియర్‌లోనే. ఉదయం వేణి వస్తుందేమోనని హోటలుకి వెళ్తూ బోయ్‌ని రమ్మని చెప్పేడు తను ఏదో నాలుగు మెతుకులు తిని మిగిలింది వాణ్ణి తినమని నవలా పారాయణంలో పడ్డాడు దత్తు. అప్పుడే తొమ్మిదైంది. బోయ్ నిద్ర పోతున్నాడు

పాపం కష్టజీవి తనతో కొండగిరియల్లో ఎగుడుదిగుడులుగా ఉండే కొండ ప్రాంతాల్లో నివసించే భిల్లులపూరిగుడిసెల్లో మందు 'స్ప్రే'చేయడానికి తిరిగేవారిలో ఒకడు వారి భాష యితనికొచ్చు వాళ్లకు తను చెప్పేదంతా విడమర్చి చెప్పి—ఇండ్లలో మందు జల్లడానికి వొప్పించేవాడు వాళ్లకు నచ్చచెప్పి తను చేసే రక్త పరీక్షకు 'స్లైడ్సు' తీయటంలో సాయపడతాడు. వాళ్ల భాష—వాళ్ళ జాతివాడు గాబట్టి సరిపోయింది గాని—లేకపోతే ఒక దెబ్బ వేసేవారే యీ భిల్లులు

ఇప్పుడు తనంటే ఎంతో గౌరవం. తనేదో పెద్ద డాక్టరనుకుంటారు వాళ్ళు


ఆలోచనలతో నిద్ర రావటంలేదు

మంచుబిందువులు చెట్లకొమ్మల ఆకుల మధ్య నుండి జారి పడుతూ వెన్నెల రాత్రితో ముత్యాలవలె మెరుస్తున్నాయి. దత్తు వాచీ చూసాడు. రాత్రి పది గంటలైంది.

దూరాన్ని లోయలో నక్కల అరుపుల చప్పుడు.

దత్తు ఆలోచనల స్రవంతికి లంగరు వేసేడు. మళ్లీ ఒకసారి చూడాలనిపించింది

4-2-66



దత్తుకు. 'దిమిస' నృత్యం.

చిన్నగా చప్పట్లుకొడుతున్న ధ్వని.

'హాయ్—హాయ్' అనే కేరింతలు మరింత దగ్గర అవుతున్నట్లనిపించింది దత్తుకు. లేదు .... తన ఆసక్తి దగ్గరగా చేసింది.

ఉన్ని స్వెట్టరు తొడిగి తలకు మఫ్లరు చుట్టి తలుపు తీసేంతలో, మంచు— ఎక్కడ చూచినా మంచు— వెన్నెల వెలుగులో సువర్ణం — కళ్లు మిరిమిట్లు గొల్పినై.

ఏదో మరచిపోయిన వాడల్లే లోపలికి వెళ్లి శాస్త్రి తనకు ప్రసాదించిన సీసాలో బ్రాండీ మూడు చెంచాలు అయిందని పించి బయల్దేరేడు.

గుట్ట దిగి లోయలో అడుగు పెట్టేడు చలిమంట చుట్టూ వలయాకారంలో బిల్లుజాతి యువతీ యువకుల బృందం నడుములలో చేతులు పెనవేసుకుని త్రాగి తూలుతూ డప్పుల బృందం అందించే లయతో స్వరం కలుపుతూ, హాయ్— హాయ్ అంటూ ఏదో వాళ్ల భాషలో పాడుతున్నారు.

తన కది క్రొత్తకాదు—కానీ ఎందుకో ఎప్పటికప్పుడు క్రొత్తే తనకు

వెచ్చగా ఉంది యిక్కడ.

ఎవరో యువతి తన వద్దకు వచ్చి నడుములో చెయ్యివేసి గెంతుతూ ముందుకు తీసుకు వెళ్లింది. చలిమంటల వెలుగులో ఆమెను దీరంగా పరీక్షించాడు.

ఏమిటి యీమె పిచ్చి! తన్ని వెంటాడు తున్నది.

ఆమె మత్తుతో తూలుతున్నది.

తన కిప్పుడే బ్రాండీ పని చేస్తూన్నది.

తూలి పడబోయాడు.

ఆమె గట్టిగా అదిమి పట్టుకుంది.

చలిమంటకు దూరంగా వెళ్లాలనిపించింది దత్తుకు మంచులో చలికి బిగిసి ఆమె నడుములో ఉన చేయి అప్ర యత్నంగా ఆమెను లాగింది.

ఆమె ముందుకు తూలి పడిపోయింది.

తను మత్తులో పడిపోయాడు.

అంతకుముందే జోగుతూ నిద్ర పోయారు బృందం.

ఎవరో తనని కదుపుతూంటే మెలకువ వచ్చింది.

కళ్లు విప్పి చూసాడు. ఎదురుగా ఆమే. ఆ యువతి!

రాత్రి జరిగిందంతా ఆమె చెప్పి [illegible]

ఆమెకు సిగ్గువేసింది.

పరుగెత్తుకుంటూ పోయింది.

* * *

అప్పుడే స్నానంచేసి లస్కరిచ్చిన కాఫీ సేవిస్తూ రేడియో వేసేడు.

ఇంగ్లీషు వార్తలు

ఎవరో తలుపు తడుతున్నారు.

గాజుల చప్పుడు.

కొంపతీసి ఆమె కాదుగదా!

లస్కరు వంటింట్లోంచి పరుగెత్తుకుంటూ వచ్చి తలుపు తీసేడు.

తను వెనుదిరిగి చూసాడు—

ఆమె కాదు.

కాని యీమె ఎవరు? ఆశ్చర్యం వేసింది

"ఏమండీ?" అని మాత్రం అనగలిగేడు.

ఎందుకో వివలితయ్యె, శూన్యంగా చూస్తూన్న ఆమె ముంగురులు రేగిపోయినై. ఆమె బాగా అలసిపోయి నట్లుగా కనబడుతున్నది. సంపన్న స్త్రీల సౌందర్యం ఆమెలో ఉట్టిపడుతున్నది.

"మలేరియా ఇన్‌స్పెక్టరు—దత్తుగారు మీరేనాండీ?"

ఆమె తడబడడం చూస్తే ఎందుకో అపస్వరాలు వినిపించినాయి

"కూర్చోండి! ఫరవాలేదు—నేనే దత్తును —మీ .. రూ ..."

"నేను విశాఖపట్నం నుండి వస్తున్నాను మా అన్నయ్య అక్కడ డాక్టరు. బహుశా మీకు తెలిసే ఉండొచ్చు ప్రయివేటు ప్రాక్టీసు చేస్తున్నాడు జీనస్ నాపేరు జ్యోతి."

ఆమెతో కూడా వచ్చిన సంతులు హొటల్లో సర్వరు వెళ్లిపోయాడు.

లస్కరు తెచ్చిన కాఫీ ఆమె త్రాగుతూంటే పెదవులు కదులుతున్నాయి. దత్తు మన అంతా అయోమయంగా ఉంది. ఏదో అడగాలని తొందర పడుతున్నాడు.

ఇంతలో ఆమె కాళీ కప్పు బల్లమీద పెడుతూ—

"మీకు వేణి అనే అమ్మాయితో పరిచయముందా?" అనడిగింది.

"నేనిద్దరం వివాహం చేసుకో బోతున్నాం"

ఆమె వొంచిన తల ఎత్తలేదు

"క్షమించండి—మీతో యీ విషయం ఎలా చెప్పాలో తెలియటంలేదు మీ వే..ణి"

"ఊఁ! వేణి!"

"ఆసుపత్రిలో ఉంది"

"వేణి ఆసుపత్రిలో ఉందా? ఏమైంది?

...ఎందుకు ... రలా వచ్చారు? చెప్పండి. ప్లీజ్. దయచేసి నన్ను బాధించ కండి—అసలు—విషయం ఏమిటో చెప్పండి.'' కుర్చీలోంచి ఒక్కసారి లేచాడు దత్తు.

ఆమెకు భయం వేసింది. తడబడుతూ లేచి నించుంది.

ఒళ్ళమీద కప్పు జారిపడి పగిలి పోయింది.

ఎవరూ గమనించలేదు

ఏదో చప్పుడవడంతో ఒక్కరు వదు గెత్తుకుంటూ గదిలోకి వచ్చి పగిలిన ముక్కలు ఏరుతూ నడీగా ఏరటం ప్రారంభించాడు

''మీరు అనవసరంగా భయపడుతున్నారు. చిన్న గాయం. అయింది. అంతే. ఏమీలేదు. ఇప్పుడు కోలుకుంటున్నారు

మిమ్మల్ని గురించి కలవరిస్తూన్నారు ఆమె బేగ్‌లో దొరికిన ఉత్తరాలనుబట్టి ఆమె మీ దగ్గరకు వస్తూన్నదని గ్రహించాను. అందుకే మిమ్మల్ని తీసుకెళ్ళ డానికి వచ్చాను.''

దత్తు ఏమీ మాట్లాడలేకపోయాడు. కన్నీటిబొట్లు కళ్ళలో కదిలినై.

''ఏమండీ మీకు చెప్పను. ఆమెకు ప్రమాదం లేదని—మా అన్నయ్యే స్వయంగా చూస్తున్నాడు.''

''అసలు ప్రమాదం ఎలా జరిగింది?''

గతుక్కుమంది జ్యోతి.

గుండె దిటవు చేసుకుంది. ఇంకా విక సించని అడవి మల్లెలకేసి చూస్తూ—

''నా కారువల్లనే— నాదే తప్పు—దత్తు గారు! నాదే తప్పు. మైకంలోనైనా నన్ను అనుభవించా లనుకున్నాడు అనిల్. ఆరోజు —ఆ బ్రాందీ త్రాగటంవల్లనే యీ ప్రమా దము సంభవించింది మీరు క్షమిస్తారనే ధైర్యం నాకులేదు కారు ఎటుపోతున్నదో తెలియలేదు.

ఎవరో స్త్రీ లీలగా నా కారు అద్దం లోంచి కనపడింది సడన్ బ్రేక్ వేసేను. అంతే ఆమె స్పృహతప్పి పడిఉంది. అది రైల్వేస్టేషను దగ్గర అని గ్రహించాను. అప్పుడే జనం రైలుదిగి వస్తున్నారు. మూగిపోయారు అది తెల్లవారుఝామను అవటంతో ఇంకా పోలీసు లెవరు డ్యూటీలో లేరు వెంటనే ఎవరో ఒకతను ఆమెను నా కార్లో పడుకోబెట్టి నన్ను ఆమెను ఎత్తుకొని దగ్గర కూర్చోమని చెప్పి అతనే డ్రయివు చేసి ఆసుపత్రిలో ఆమెను చేర్పించి మా అన్నయ్యకు కబురుచేసి వెళ్ళి

శిలాలే ప్రాణాలు

పోయాడు.

తరువాత ఆమెను విశదంగా చూసేను. ఆమెతో దొరికిన సంచీ నా దగ్గరే ఉంది. ఉత్తరాలు చదివితేగాని వివరాలు తెలియ వని చదివేను. ఆమె శిలం మీ కర్పించిం దని తెల్సుకున్నాను. క్షమించండి మీరు యిప్పుడే బయల్దేరి వచ్చేయండి. మా డ్రయివరుతో కార్లో వచ్చాను. వెళ్దాం.''

''శీలం—బ్రాందీ—మైకం'' చెవుల్లో రింగుమన్నాయ్. దత్తు తల పగిలిపోతున్నది.

కారు ఘాట్ గుండా వెళు తూంటే చలి ... ద్రది దత్తుకు. ముందు సీట్లో ... ల్సొని కునికిపాట్లు పడుతున్నాడు. రాత్రి నిద్రలేదు. జ్యోతి ఏదో ఆలోచిస్తూ నిద్రపోయింది. ఎందుకో కారు ఆగినట్లయింది. ఇద్దరూ కళ్ళు నులుముకుంటూ చూచారు. ఎదురుగా పెద్ద చెట్టు విరిగి కొన్ని గజాల దూర ముతో పడింది డ్రయివర్ సడన్‌బ్రేకు వేసేడు. ఈ కొండచరియల్లో ఏనాడు వేసిన రోడ్డో. క్రిందకు చూసింది జ్యోతి కళ్ళు తిరిగినంతయింది. దూరాన ఎత్త యిన వృక్షాలు, లతలు, పూవులు ఎంతో విచిత్రంగా ఉంది జ్యోతికి చల్లనిగాలి వింతో ఆహ్లాదంగా ఉంది జ్యోతికి. ఫ్లాస్కులో కాఫీ యిచ్చాడు డ్రయివరు. ఇద్దరిమధ్య ఏవిధమయిన సంభాషణలు లేవు. డ్రయివర్ చేతిలో ఫ్లాస్కు జారి పడి పగిలింది.

వెనుతిరిగి చూచారు. డ్రయివర్ లోయ్యకేసి పరుగెడుతున్నాడు. కారు వెనుక నుంచి ఒక్క ఉదుటున దూకింది చిరుత పులి.

* * *

కెవ్వుమనే కేకతో నేటి ప్రాణ అనంత వాయువుల్లో కలిసిపోయింది. ఆసుపత్రి దద్దరిల్లింది.

దత్తులేని శాస్త్రి భోరున యేడ్చేడు. విలపించాడు జ్యోతిలేని జీవన్.

బ్రాందీ మైకంలోనైనా కన్యగన్ని అనుభవించలేకపోయినందుకు ఏడుస్తూ నవ్వేడు అనిల్ మైకంగా.

శిలాలే ప్రాణాలుగా జీవించినా—ప్రాణా లనే తీసింది మరొక శిలపతి. కాదు— కొండజాతి యువ్వని. చిరుతపులి తల విదులు రుతూ—తూలుతూ పాగిపోయింది.

పాపం! చిరుతకేం తెలుసు—పగిలిన కప్పుకు తెలుసు—

అక్క నమసరించాడు అన్నాడు ●



ఉతక్కు స్పెషల్ వాష్ అన్నాను—

వాతావరణం ప్రశాంతంగా ఉంది. విరామం లేకుండా స్టూడియోలో పనిచేసిన సాంకేతికులందరూ విశ్రాంతికోసం అలా వెళ్లారు. అక్కడ మిగిలింది నే నొక్కడినే...!

వరండాలో యీజీచైర్ లో కూర్చున్నాను. రేపటి కార్యక్రమం గురించి ఆలోచిస్తున్నాను. ఇంతలో ఉన్నట్టుండి నా ఆలోచనలకు అంతరాయం కలిగింది. తీరా చూసేసరికి, అప్పుడే 'బాత్‌రూం'లో నుంచి వస్తున్న అవాగార్డ్నర్ కనిపించింది.

అవాగార్డ్నర్ అందమైన నటి. మా దేశంలో పేరుప్రఖ్యాతులను అంచెలంచెలుగా సంపాదించుకొంటున్న యీ నటి ఎంతో చిత్రమైన వ్యక్తి...!

ఆంగ్ల తారాపథం..3

అవాగార్డ్నర్

నన్ను చూడగానే నవ్వింది.

'హలో...!'

'యస్, హలో !'

ఆ సమయంలో, అవాగార్డ్నర్ మామూలు మనిషిగా కనిపించలేదు. మ్యూజియంలో ఉండే విగ్రహంలా ఉందామె ! —(అనాగరికం కాదు సుమా !)

గ్రీకు దేవతలు ఎంతో అందమైనవారని వినికిడి. వీరిని గురించి కథలు కూడా చెప్పుకునేవాళ్లం, మా చిన్నతనంలో. గ్రీకుదేవతలెవ్వరినీ కళ్లారా చూడకపోయినా, అవాగార్డ్నర్‌ను చూశాక, యీమె గ్రీకు దేవతలా ఉందనిపించింది నాకు.

నా ప్రక్కనే జూలీ కూడా ఉంది. ఆ, అన్నట్టు జూలీ అంటే నా భార్య !...అవాగార్డ్నర్ అందచందాలు జూలీకి కూడా ఆశ్చర్యాన్ని కలిగించాయి. పాలరాతి విగ్రహంలా ఉందట గార్డ్నర్. అంత అందమైన నటిని తానెన్నడూ చూడలేదని మా జూలీ యిప్పటికీ చెపుతుంది నాతో.

అందం మగవాళ్లను మాత్రమే మరిపించటం న్యాయం. కాని, ఆడవాళ్లను కూడా మరిపించే సుందరాంగులు...మైగాడ్... నిజంగా అప్సరసలే.

అంతటి అందమైన అవాగార్డ్నర్‌లో ప్రేమతోపాటు కక్ష, అనురాగంతోబాటు ఆవేదన సమపాళ్లలో ఉన్నాయి. ఒకరకంగా



ఆమెను మించిన ప్రియురాలు కనిపించదు. కాని కథ అడ్డంతిరిగితే.... డేంజర్ !

ఎందుకో, ఎప్పుడు చూచినా ఆమెలో అసంతృప్తి, అయిష్టత గూళ్లు కట్టుకొని ఉండేవి. ఏదో పోగొట్టుకొన్న వ్యక్తిలా ఉంటూ, నిర్లిప్తమైన చిరునవ్వుతో జీవనం చేస్తుండేది.

స్పెయిన్‌లో ఏదో పిక్చర్‌లో పనిచేస్తూ యిద్దరం కలిశాం. అప్పుడే యీమె ఎంతో చిత్రమైన మనిషి అనిపించింది నాకు.

అవా ఎప్పుడో ఏదో దిగులుతో ఉండేది కాదు. నిద్ర మాత్రలు ఎప్పుడూ తన దగ్గర ఉంచుకొనేది. దానికి కారణం తరువాత తెలిసింది.... ఆమెకు ఫ్రాంక్ సినాట్రా అంటే వల్లమాలిన ప్రేమని !

హాలివుడ్‌లో ఉండే ఫ్రాంక్‌తో ఆమె ప్రతిరోజూ టెలిఫోన్‌లో మాట్లాడుతూ ఉండేది. అందుకే, ఏదయినా సందర్భం వచ్చినప్పుడు ఫ్రాంక్ ప్రస్తావన వస్తే, ఆమె తన్ను తాను మరిచిపోయేది.

ఒకరోజున ... స్టూడియోలో పని పూర్తయింది. నేనూ, గార్డ్నర్ కలిసి అక్కడికి దగ్గరలో ఉండే స్పానిష్ హోటల్ కెళ్లాం. అక్కడే ఉన్న లౌడ్‌స్పీకర్‌లో ఆకస్మాత్తుగా 'ఫ్రాంక్' పాట వినిపించింది. ఆయనే పాడారది. "ఐఫాల్ ఇన్ లవ్ టూ యీజిలీ" అనే పాట విన్న ఆమె కన్నులు ఆనందంతో మెరిసిపోయాయి. "ఈ పాటంటే నా కెంతో యిష్టం. ఐ లవ్ హిమ్" అంటూ తన్ను తను మైమరచింది.

ఆదేరికార్డు, ఫ్రాంక్ సంతకంతో మర్నాటి విమానంలో అవాకు చేరిపోయింది. ఆరోజు రాత్రికే ఆమె, ఫ్రాంక్ సినాట్రాకు టెలిఫోన్‌చేసి, ఆ రికార్డ్ ఎంతో బాగుందని చెప్పింది.

తరువాత యిద్దరూ కలిశారు. "ది బేర్‌ఫుట్ కాంటెసా" సినిమా తీసే రోజుల్లో ఇద్దరూ కలిసే ఉండేవారు. వీలున్నప్పుడు వారితో కలిసి నేనూ లండన్ వెళ్లేవాణ్ణి. కలిసే భోజనం చేసేవాళ్లం. తరువాత రెండు, మూడు 'నైట్ క్లబ్' లకు వెళ్లి ఆ రాత్రంతా గడిపేవాళ్లం. అవా, ఫ్రాంక్‌లు కలిసి చేసే నృత్యం, చాలా బాగుండేది. దక్షిణ అమెరికా నుంచివచ్చిన ఆమె ఎంతో మంచిది. ఆ లేత హృదయంలో లేత వలపులూ ఉండేవి.

స్పెయిన్‌లో ఒకరోజు అక్కడి ఒక 'రాజా' వారింటికి డాన్సు చూడటానికి వెళ్లాం. స్పెయిన్‌లో ఉండే పెద్ద డాన్సర్ ఒకరు ఆనాటికి వినోదాన్ని అందించారు. మేం అతిథులం.

ఆ డాన్స్ చూచిన అవాగార్డ్నర్ బాగా కదిలిపోయింది. తను కూడా డాన్స్ చేయాలనే భావం కలిగింది. వెంటనే, లేచి గంట సేపు డాన్స్ చేసింది. నిజంగా ఆశ్చర్యం వేసింది.

ఆమె, ఫ్రాంక్ మంచి స్నేహితులు. కాని, అనతి కాలానికే యిద్దరూ విడిపోయారు. అది తలుచుకొన్నప్పుడల్లా మాకు జాలి వేసేది. ఆమెలాగా ఫ్రాంక్ కూడా ఛూ

తెల్లని వెన్నెలలో పాలరాతి విగ్రహంలా మెరిసిపోయింది ఆనాడు ...కాని యీనాడు అంతా అగమ్యగోచరం...?

ప్రపంచంలో దేన్నీ లక్ష్యపెట్టడు.

ఒకరోజున వీళ్లిద్దరూ నాతో డిన్నర్ చేస్తూండగా టెలిగ్రాం ఒకటి వచ్చింది ఆతనికే అది!

మామూలు ధోరణిలో నిర్లక్ష్యంగా దాని తెరిచారు

"ఆ ఏంలేదు! అమధ్య ఏదో జూదం ఆడాను దాంట్లో గెలిచానట అంతే."

లక్షల డాలర్లు లాభం వచ్చినా, అతని వైఖరి చూసేసరికి మాకందరికీ ఆశ్చర్యం వేసింది

తనకు డబ్బు వచ్చినా అంతే! తన డబ్బు పోతున్నా అంతే! ఒకే ధోరణి.

ఒకసారి లక్షల డాలర్లు పన్నుగా కట్టవలసి వచ్చింది. ఇది చూచినవారంతా 'ఫ్రాంక్' పని అయిపోయిందనుకున్నారు కాని, అతనికి ఏమాత్రం యిది సమస్యకాదు

మర్నాడు తానొక సినిమాలో నటించటానికి సిద్ధంగా ఉన్నా నన్నాడు. 'ఫ్రం హియర్ టు ఎటర్నిటీ' లో మరుక్షణమే నాయకు డయ్యాడు. ప్రతిఫలం పదివేల డాలర్లు.

సరాసరి, హీరో వేషాన్ని యిలాంటి కొత్త వ్యక్తికి యివ్వటం చాలామందికి నచ్చలేదు కాని, యిదే వేషానికి 'ఫ్రాంక్'కి ఆస్కార్ అవార్డ్ వచ్చింది ఆ అవార్డ్‌తోనే ఆయన 'కేరీర్' త్వరత్వరగా సాగిపోయింది.

ఆవాకు, ఫ్రాంక్‌కి పెళ్లయింది కూడా ఆ రోజుల్లోనే ఇద్దరూ పరస్పరం ఎంతగా ప్రేమించుకొన్నారో, కొంతకాలానికే వాళ్ల ప్రేమ అంతా దారుణంగా ముక్కలయిపోయింది లక్షలాది మందికి 'సినిమా' ద్వారా ప్రేమను, ప్రణయాన్ని పంచిపెట్టే యిద్దరు వ్యక్తులకు, నిజ జీవితంలోనే ప్రేమగాని, ప్రణయంగాని మిగల్లేదు. ఈ కథ మొదలయిన తొలి క్షణం నుంచీ, ఆఖరి క్షణం వరకూ నే నందులో కలిసి మెలిసి పోయాను.

ఆవాను నేను కలిసిన తొలినాడు ఆమె ఫ్రాంక్ కోసం కలలుకంటూ, మత్తుగా కనిపించేది. ఆమెకు చివరిసారిగా నేను ఫోటోలు తీసే సమయంలో కూడా, ఆమె మత్తుగా ఉండేది. కాని, అప్పటికే వాళ్లిద్దరికీ అనుబంధం తెగిపోయింది. ఇలా జరుగుతుందని వాళ్లే కాదు, నే నయినా ఊహించ లేదు.

ఆమె ఫోటోలు తీద్దామని—చివరి రోజుల్లో, నే వెళ్లేసరికి ఆమె కన్నులు అశ్రువులను వర్షిస్తూ కనిపించాయి.

"చూశావా! జాన్! నే నెలా అయిపోయానో" అందామె కన్నీరు తుడుచుకుంటూ.

"పాపం" అనిపించింది

సెట్టుమీద చూస్తే, ఆమె ఎంతో గంభీరంగాను, న్యాయబద్ధంగాను యీ వృత్తినే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొన్న వ్యక్తిగా కనిపించేది కాని, యింట్లో ఎంతో విభిన్నంగా ఉండేది.

ఒకసారి సరిగ్గా వాళ్లిద్దరూ విడాకులు యిచ్చుకొనేముందు, రోమ్‌లో నాతో మాట్లాడుతూ, "ఇవ్వాళ ఉదయమే ఫ్రాంక్ ఉత్తరం వచ్చింది. చదివే అవకాశం లేక, చేతులతో చించి పారేశాను." అంది

"అయ్యో" అన్నాను నేను.

"కాని, ఆ తరువాత ఆ ముక్కలు తీసుకొని, దగ్గర చేర్చి ఆ ఉత్తరం చదవటానికి ప్రయత్నంచేసి, వోడిపోయాను" అంది.

ఈ సంగతి నేనే ఫ్రాంక్‌తో చెప్పాను. ఉత్తరాన్ని ఆవా చించి పారేసిందని తెలిసి మొదట్లో ఆయన బాధపడ్డా, ఆవాకు తనమీద ఉండే గౌరవం నిశ్చలమైనదని తెలిసి ఆయన విలపించారు.

ఏమయితేనేం, ప్రయోజనం ఏం లేకపోయింది. ఫ్రాంక్ తిరిగి హాలీవుడ్ పయనమయ్యారు. ఆవా, తన స్టూడియోలకే మళ్లీ అంకితం అయిపోయింది. ఈ సంఘటన ఫిలిం పరిశ్రమనంతా కలవరపరిచింది.

ఆ తరువాత కొంతకాలానికి ఆవా వెంట అందమైన కుర్రాడొకడు వచ్చాడు. చాలా బాగున్నా డతను అతని పేరు లూయిస్ మెగుల్ డొమింగన్—అని చెప్పింది ఆవా.

తరువాత తెలిసింది. అతను పెద్ద 'బుల్ ఫైటర్'' అని ఒకసారి నేనూ, నా మిసెసూ అతనింటికి అతిథులుగా వెళ్లాం. పెద్ద బంగళా, చిన్న రాజ్యంలా ఉంది. 'స్విమ్మింగ్ పూల్' కూడా చాలా చక్కగా ఉంది ఆ ఒక్క యింట్లో 20 పడకగదులున్నాయి. ఆవా కూడా అక్కడి కొచ్చింది. మా అందరికీ, ముఖ్యంగా ఆవాకు అక్కడి అనుభవాలు కొన్ని ఆశ్చర్యకరంగాను, మరి కొంత భయంకరంగా ఉండిపోయాయి. కారణం అతను బుల్‌ఫైటర్!

ఆవాగార్డ్‌నర్ జీవితం అంతా అనుభవాలతోను, మధురస్మృతులతోను నిండిపోయింది దక్షిణ అమెరికా నుంచి వచ్చిన వో సుందరాంగి ఇంత పెద్ద తార అవుతుందని ఎవరూ అనుకోలేదు.

కాని, 'తార' కాగానే సరిపోదు! దీనివల్ల ఉండే నష్టాలన్నీ ఓర్పుతో భరించాలిగదా!

ఏది కోరి మనసిచ్చిన ప్రియుణ్ని పెళ్లాడింది. కాని యీ కథ 'విషాదగీతం' తోనే ముగిసింది. కాని, ఆమెక్కూడా జీవితం కావాలి ఆనందం కావాలి. లోకంలో ఉండే అందరూ స్త్రీలలాగే ఆమె కూడా వ్యక్తిత్వాన్ని సంపాదించాలి

మంచి భార్య, మమతలున్న మాతృమూర్తి, సంఘసేవకురాలు... ఇలా ... యిలా..!

ఎప్పటికి కిదన్నీ సాధించేది? ఎలా?

జీవితం అంతా అగమ్యగోచరంగా ఉంది. మరి గమ్యం ఎక్కడో? ఎన్నడో?



ఆవాగార్డ్‌నర్‌తో జాక్ లాగిన్



2.

బావా, నీ హృదయంమీద అంతరాత్మ మీద, నీకు నమ్మిక ఉంది కదూ ?''

"ఏం అలా అడుగుతున్నావు ?''

"సరే బావా నేనో మాట చెబుతాను విను అటు సూర్యుడైనా, నూరు ఆర్లైనా చంద్రుడు కలువను కలిసి తీరుతాడు. కలిసి తీరాలి కూడా ఎన్నో ఆశలు పెట్టి తీరా అన్యాయము చేసేటంత మూర్ఖుడు కాడు చంద్రుడు.''

"మధూ! అర్థం చేసుకున్నావన్నమాట కాని, నేను దీనికి విరుద్ధంగా విన్నా, నీమీద నాకే కోపం లాంటిది కలిగింది. అయినా మరొక్కసారి చెబుతున్నాను. మధూ! ఈ రొంపిన దిగిన, నన్ను పైకెత్తటానికి వచ్చి, నువ్వూ ఈ రొంపిలోనే దిగబడతా నంటున్నావు ఆ కళ్ళ గురించి నీ జీవితం మార్చుకోవటం నాకు బాగాలేదు.'' తనకు కోపం వచ్చింది "అంతెందుకు. నిన్ను నే పెళ్ళాడను అని ముఖాముఖీ చెప్పరాదూ ?'' అంది కోపంగా.

"మధూ ! పేదకు పెన్నిధి దొరికితే వదులుకుంటాడా ? ఆశతో దానివేపే చూస్తాడు ఓవేపు స్వంతం చేసుకోవాలన్న ఆరాట మరోవేపు దానిమీద న్యాయంగా హక్కున్నవా డెవ్వడేనా వచ్చి, తనకు కాకుండా చేస్తాడేమోనన్న ఆదుర్దా అలా అల్లకల్లోలం అవుతున్నది నా మనసు ఇంకేం చెప్పలేను'' అంటూ అక్కడినుండి కదిలిపోయాడు నేలమీద కర్ర తాటిస్తున్న చప్పుడు, చాలాసేపటివరకు తన చెవుల్లో మార్మోగుతూనే ఉండిపోయింది

తనకు తెలీకుండానే భోజనాల వేళయింది భారతి మళ్ళీ వచ్చి పిలవగా మాధవి లేచి వెళ్ళింది

తనకు తిందామని లేదు కాని తినకపోతే అమ్మ ఊరుకోదు ఏ కాస్తంత దానికైనా పోరుపేసుకుని కోపంతో అరుస్తుంది అమ్మకు జడిసి తినటానికుపక్రమించింది

మనస్సెవేపో పోతున్నది

ఎప్పుడూ నవ్వుతూ తుళ్ళుతూ, భారతి, బాపు, తను, ముగ్గురు తినేవారు

కాని ఇప్పుడో ... కాలం మార్పు తెచ్చింది తనొక్కర్తే తింటున్నది

"మధూ !''

"ఏంటమ్మా ''

"ఊళ్ళోవాళ్ళ గొడవతో పడలేకుండా ఉన్నామమ్మా.''

మాధవి కిదేం అర్థంకాలేదు ఆశ్చర్యంగా తల్లివేపు చూసింది.

"కూతురు పెళ్ళెప్పుడూ అంటూ ప్రతి వారూ అడగటమే ఇన్నాళ్ళూ 'దాని చదువు కావాలి' అని నెట్టుకుంటూ వచ్చాను ఇక నాతరం కాదమ్మా. ఐనా నీ కేదో ఆ డాక్టరేటు దొరికిందటగా. ఇక చదువైనట్లేనా ?''

తను వింటున్నదీ లేనిదీ, అమ్మకు అక్కరలేదు తనను మాటాడనిస్తే చాలు

ఈ ఏడు ఎల్లాగైనా, పెళ్ళి చెయ్యాలనుకుంటున్నామమ్మా ! చెల్లెలు కూడా పెళ్ళి కెదిగింది సరే కాని మధూ .!''

"ఊఁ'' అనక తప్పిందికాదు మాధవికి

"ఆ శ్రీధర్ బాగానే ఉంటాడా ?''

మాధవికి అర్థంకాలేదు 'మధ్యని శ్రీధర్ ప్రసక్తేమిటి ?' అనుకుంది

"ఆఁ అదేనమ్మా నీ పెళ్ళి గురించే అడుగుతూంటే నాన్నగారు అన్నివిధాలా నీకు నచ్చిన సంబంధమే చెయ్యాలనుకుంటున్నారు శ్రీధర్ గూర్చి నువ్వు వ్రాసావుగా అందుకని నీకు నచ్చాడో ? లేదో అని'' అర్ధాంతరంలోనే ఆగిపోయింది కూతురి ముఖం చూసి

మాధవికి కొస్త కొస్త అర్థమౌతున్నది తల వంచుకుని అన్నాన్ని కెలుకుతూ ఉండిపోయింది

మౌనాన్ని అదనుగా తీసుకుని మళ్ళీ ప్రారంభించింది "ఐనా చదువుకున్న దానికి నీకేమిటే సిగ్గు ? పోసారి ఇటేపు తీసుకు రారాదూ ? అల్లుణ్ణి చూద్దాము ''

"అమ్మా !'' అని అరిచింది మాధవి దుఃఖం పొంగి వస్తుంటే, కంచంమీదినుండి లేచిపోయింది.

వరండాలో నిస్సహాయంగా నదికిల ఒ[illegible]యింది 'భగవాన్ ! ఇదేం పరీక్ష ? నాతో ఆడుకోదల్చుకున్నావా ?'' అని అనుకుంది.

అసలు తనకూ శ్రీధర్ కు మధ్య ఇలాంటి సంబంధం కల్పించిన దెవరో అర్థంకావటం లేదు నాన్నకు 'డబ్బు గురించి' లేఖ తెలిసింది కాని, మరే దురుద్దేశాలకు ఇది [illegible]శావిస్తుందని తెలిస్తే, తెలిపేది కాదు

'బావ చనిపోవటానికి కారణం ఇదేనా ?' అన్న సందేహం మబ్బులా ఆలోచనల్ని క్రమ్ముకుంది.

సందేహనివృత్తి కావాలంటే, పరిస్థితులు వివరించగలవారు భారతి ఒక్కర్తే ఇంట్లో అమ్మ ఉండగా ఇవన్నీ నిలువడవు కనుక ఏ పొలం గట్టుకో వెళ్ళి తెలుసుకోవా లనుకుంది.

"భారతీ ! సాయంకాలం పొలంవేపు వెడదాం వస్తావా ?'' అంది అప్పుడే ఇంట్లో అడుగిడుతున్న భారతివేపు చూసి.

భారతి అటూ యిటూ చూసి 'నేనే ఈమాట చెబుదా మనుకున్నా నక్కా సరే. నాలుగ్గంటలకు వెళ్దాం'' అంది

నాలుగ్గంటలవేళ ఆవేదన కనబడకుండా ముస్తాబుగా బయల్దేరారు

నిండా వరివెన్నులతో, భారంగా, పండు ముత్తయిదువలా కదులుతున్న వరి పొలాల మధ్య పచ్చికలో కూర్చున్నా రిద్దరూను

"భారతీ ! బావ చావుకు కారణం చెప్ప గలవా ?''

"అదే చెబుదామని పిల్చుకువచ్చా నక్కా !'' అంటూ మొదలెట్టింది

"మీ క్లాసుమేటు శ్రీధర్ గురించిన ఉత్తరం వ్రాసేసరికి, అమ్మలో చెప్పలేనంత మార్పు వచ్చింది నాకూ మొదట అంతు పట్టలేదు కాని తర్వాత తెలిసి వచ్చింది. ఎవరు నీ పెళ్ళి గురించి అడిగినా "ఎన్నేళ్ళటాని మోతుబరుల కెవ్వరికివ్వనామ్మా అది డాక్టరీ చదువుతుందాయె ఎక్కడో కులంగాన్ని ఎవర్నో చేసుకోక పోతుందా ?'' అనేది ఒక్కోసారి నీ పెళ్ళి నిశ్చయమైనట్లే మాట్లాడేది

'బావని చాలా పరిహాసంగా చూడటం ప్రారంభించింది పాపం అసలే మెత్తని మనసు. దేనికీ మనసు అడగాలి ఆకలేస్తున్నా ఇన్నేళ్ళుగా ఉన్న ఇల్లే కదా అనుకుని చనువుగా అన్నం పెట్టమని అడగలేదు. అట్లాంటి బావమీద, అమ్మ విసుక్కోవటం

ప్రారంభించింది కనిపించక బావచేసిన ప్రతి పనికీ సాధించేది.''

"ఏం అత్తారిల్లనుకున్నావా ? ప్రతి దానికీ నీకో మనిషి కాచుక్కూచోవాలా ? నోరెత్తి అడుగలేవూ ? నాలిక లేదూ ?'' అంటూ సాధించేది

"పాపం బావ ఏమీ అనలేక కళ్లల్లో నీళ్లు క్రమ్ముకోగా, గదిలోకి వెళ్లి వెక్కి వెక్కి ఏడ్చేవాడు

"తల చెడిన మనిషిలా ఇలా ఎన్నాళ్లు పరా ప్రారబ్ధానికి దాపురించుతావ'' నేది.

నాన్నగారు మందలించబోతే, నాన్ననే "మీకు తెలీదు మీరూ ఊరుకోండి'' అనేది ఏమీ అనలేక నాన్నారు ఊరుకునేవారు.

నేనేమన్నా అంటే "రాలుగాయి, గడ గ్గాయివి. లోకం తెలిసీ నువ్వు నాకు చెప్పొచ్చావా ? గ్రుడ్డు వచ్చి పిల్ల నెక్కిరించిందట'' అనేది నా తలను మొట్టుతూ. నేను ఏమనేదాన్ని కాదు బావని సమదాయించటం తప్ప నేనేమీ చెయ్యలేకపోయాను.

ఓనాడు బావ కాలుకు, పింగాణీ పెచ్చు తగిలి గ్రుబ్బ అయింది.

త్రోవలో అలా పరిచిపోవటం అమ్మదే తప్పు. పైగా అనాగా అమ్మ శివమెత్తిన దానిలా లేచింది.

అక్కో ! ఎప్పుడూ మన కాళ్లవద్ద పడి ఉండే కుక్కనైనా అంటామో లేదో అన్నిమాటలంది

ఆనాటి బావ బాధ వర్ణనాతీతం గదిలో తలుపేసుకు కూర్చున్నాడు గంట, రెండు గంటలయినా తలుపు తియ్యలేదు

నాకు గాభరావేసి, తట్టి పిలిచాను బావ పసిపిల్లవాడిలా ఏడుస్తున్నాడు ఏమని ఓదార్చను ? మెల్లిగా ప్రక్కన కూర్చుని కన్నీరు తుడిచాను

"బావా ! ఏదో కోపంలో అన్న దానికి నువ్వింతగా ఏడవాలా'' అన్నాను.

"నాకు తెలుసమ్మా !'' బాధగా మూల్గింది బావ హృదయం "కాని, నాకే ఒకోప్పుడనిపిస్తుంది 'నాకీ జీవనం ఎందుకు?' అని. వ్యర్థంగా కుక్కగొడుగులా కృశించిపోవటం తప్ప, మరోటిలేని, అర్థంలేక నిరర్థకంగా బతికే నా బ్రతుకుమీద నాకే అసహ్యం వేస్తుందమ్మా !

ఎన్నో కలలు కనేవాణ్ణి. ఏమేమో ఆశతో మనుకున్న పసి హృదయంలోని ఆలోచనల్ని మొగ్గలోనే త్రుంచివేశాడు. భగవంతుడు నన్ను మరింత పసివాణ్ణిగా చేసి అమ్మనూ నాకు దూరం చేసాడు

నాదనుకున్న మాధవి .. 'నీకునిచ్చిన స్మృతులు మాత్రమే నీవం''ది. ఇక నేను, ఇక నేను, ఏ అండ చూసుకుని ఈ అంధకారమయమైన జీవితాన్ని ఇలా కాల ప్రవాహంలో ఈదాలి ? మానవుడికి ఎన్నో కోర్కెలుంటాయి ఆ కోర్కెలంతమైన నాడు చావే శరణ్యం లేదా చచ్చిననాడే ఆ కోర్కె లంతమౌతాయి వాడిన పువ్వులాంటి ఈ బ్రతుకును ఇంకెన్నాళ్లు కొనసాగించ నమ్మా !



నిరాశా నిస్పృహలు కమ్ముకున్న జీవితంతో, కొడిగట్టిన ఆశాజ్యోతిని నుసి రాల్చి నూనె వేసి కాంతివంతం చేసింది మధు కాని, ఎంతకాలమని ఇలా వెలుగులేని దీపాన్ని భద్రపరచుకోవాలి ? చెప్పమ్మా నువ్వే చెప్పు ఇట్టి పరిస్థితుల్లో నేను బ్రతకడం భావ్యమే నంటావా ?'' అన్నాడు నా చేతులు పట్టుకుని.

నాకూ, కన్నీ రాగింది కాదు. ఆక్షణాన నీమీద ఎంతో కోపం వచ్చింది నేను కూడా నువ్వు శ్రీధర్‌ను చేసుకుంటావనే అనుకున్నాను. అమ్మ వైఖరినిబట్టి అలా అనుకోవాల్సి వచ్చింది.

బావ దైన్యత చూస్తుంటే నా హృదయం కరిగిపోయింది "బావా, నీకు తోడుగా నేను నిల్చిపోనా ?''

"వద్దు భారతి '' అన్నాడు బాధగా. "పండంటి జీవితాల్లో నిప్పులు రాల్చటం కాదు, నా ధ్యేయం ఎన్నాళ్లిలా పరాధీనుడిగా బ్రతకాలనే వేదనే తప్ప, మరే కోరికా, వాంఛ లేదు ఈ పండుటాకులాంటి జీవనం ఏనాటి పెనుగాలికో, ఏ కాలపు ప్రవాహ వేగానికో తట్టుకోలేక కొట్టుకుపోయింది దాన్ని ఏ ఆశతో దరిచేర్చుకుంటావమ్మా ?

మిమ్మల గూర్చి కోటి కలలు కంటున్నది మా అమ్మ. ఆ కలల నన్నింటినీ నట్టేట్లో త్రోసివెయ్యాలని విఫలురాలైంది మధు. ప్రవాహంలో కొట్టుకుపోతున్న నేను అంతిమ యాత్రకే తయారుకానున్న నాకు, మధు పోపూచికపుల్ల నందించింది ఆ ప్రవాహ వేగాని కది చాలదని తెలిసి కూడా పట్టుకున్నాను. అదీ మొదటికే వచ్చింది

అయినా, నిన్నెప్పుడూ చూసినా నా చెల్లెలుగానే కనిపిస్తావు. అంతమాత్రపు అను

రాగం ఇలాంటి దీనుడికి, ఈ అనాథకు వాలమ్మా" అనేవాడు.

నాకేమీ అర్థంకాకపోయేది. ఏమీ చేయటానికి పాలుపోలేదు. క్రమంగా బావ అన్నం తీసుకోవటం మానేసాడు. రోజుకి వకేసారి తినేవాడు. అదేమంటే, ఎప్పుడూ కూచునే ఉంటే నాకు అరగటం లేదమ్మా' అనేవాడు.

వో రోజు నీకు ఉత్తరం వ్రాయాలనిపించింది. ఉత్తరం తెప్పించాను. ఏమని వ్రాయాలో. ఎలా మొదలుపెట్టాలో నాకు తెలియలేదు. బావ నడిగాను.

బావ క్షణకాలం మాట్లాడలేదు.

"భారతీ ! నామీద నీకే గౌరవభావమున్నా ఆ ప్రయత్నం మానుకోమ్మా" అన్నాడు.

మూసిన కిటికీ

"ఎందుకు బావా ?"

"నా గురించి మాధవికి వ్రాయాలనుకుంటున్నావు కదూ ?" నేను నిరుత్తరురాలనయ్యాను. "నా గురించి క్షేమంగా ఉన్నానన్న' ముక్క తప్పించి మరేమీ వ్రాయాలనుకున్నా నేను చనిపోయానని ముందు అనుకుని, తర్వాత వ్రాయమ్మా" అన్నాడు.

అలా బావ నా చేతులు కట్టివేసి నప్పటి నుండీ, నా మనసెంతో ఆరాటపడేది. వ్రాద్దామా వద్దా అన్న సందిగ్ధంలో పడగా ఎప్పుడూ బావ మాటకే విజయం చేకూరేది. వచ్చాక చెబుతానులే అని సరిపెట్టుకునే దాన్ని.



కొన్ని రోజులకు బావపూర్తిగా అన్నం మానాడు. రాత్రివేళ పాలు మాత్రం తీసుకునేవాడు. నాన్నగారు కానీ, నేను గానీ ఎంత పట్టుబట్టినా అన్నం ముట్టేవాడు కాదు అమ్మ మూభావంగానే ఉండిపోయేది.

ఓనాడు 'అత్తయ్య ఫోటో ఉంటే ఇవ్వమన్నాడు. ఎందుకో అనుకుని మనింట్లో ఉన్నది బావకు అందుబాట్లో ఉంచాను.

ఎప్పుడూ ఫోటో వద్దే కన్నీరు కార్చుతూనో, లేదా గుండెలకు హత్తుకునో ఉండిపోయేవాడు.

చనిపోయేనాటి రాత్రి నాకు బాగా జ్ఞాపకం రాత్రి మంచినీళ్లకని లేచాను. బావ గదిలోంచి గొణగటం వినిపించింది. సద్దు చేయకుండా బావ గదిలో నించున్నాను.

ఎడంచేత్తో వాలిపోతున్న తల నాపుతూ కుడిచేత్తో అమ్మ ఫోటోను హత్తుకుని "అమ్మా ! నన్నెందుకు కన్నావమ్మా. కన్న కొద్ది రోజుల్లోనే నాన్నను పోగొట్టుకున్న నన్నూ, నిన్నూ అనాథల్ని చేసిన, ఈ నిర్భాగ్యజీవిమీద మమత ఎందుకు నశించలేదమ్మా? నోరువిప్పి మాట్లాడని నీ మూగ హృదయంలో ఎన్నో భావ వీచికలు ఉన్నాయని, నాకు తెలుసు. ఎంతో భవిష్యత్తు కొడుకుమీద పెట్టుకుని అన్నయ్య ఇంటికి వచ్చావు. కానీ అవన్నీ నా కళ్లతోనే కరిగి పోయాయమ్మా !

మూగ చిత్తరువులాగా అన్నీ మనసులో పెట్టుకుని, అత్తయ్య సూటి పోటి మాటలు కూడా సహించింది ఈ కళ్లులేని కబోది కోసమేనా ? ఏం చూసుకుని నామీద ఆశలు పెంచుకున్నావమ్మా ? చచ్చేప్పుడు కూడా నా బాధ్యత మరొకరికి అప్పజెప్పి పోయావే ! నీ కన్న కడుపు మమత నేమని చెప్పాలి? కాని, అంతా నీలా, అమృతమూర్తులుంటారా ? లోకంలో మాటలకు చేతలకు ఎంతో తేడా ఉంటుందని లోక జ్ఞానంలేని నీకు తెలీదేమో.

చచ్చేప్పుడు కూడా ప్రశాంతంగా చావకుండా, కన్న కొడుకుమీది బెంగతోనే చచ్చావే .....

నా చావే మొదట జరగాలని కోరుకున్నానమ్మా ! హాయిగా.....చల్లదనాన్నిచ్చే నీ తొడపై, నిద్రపుచ్చే నీ ఒడిలో, నన్ను నువ్వు నిమురుతుంటే శాశ్వతంగా, ప్రశాంతంగా నిదురపోవా లనుకున్నానమ్మా ! కాని ఈ దురదృష్టవంతుడికి అంత అదృష్టం కూడానా .... బహుశా నేను ఆ నిర్భాగ్యపు

కాలేజీ చదువు తీసుకుంటూ ఉన్నాడు. ఆయనతో
నిన్ను ముందు తీసుకెళ్ళాడు భగవంతుడు. మీరు వీటికోసం వస్తారు. మనిషికీ, మమతకూ హృదయానికీ, మనిషికూ చోటులేని ఈ ప్రపంచంలోనూ నేను పుట్టిందమ్మా. అక్కడైనా నీ ఈ గుడ్డి కొడుకుని కన్న తల్లిగా పెట్టుకుంటావో లేదో...'' అంటూనే వెక్కి వెక్కి ఏడ్చిపోయాడు.

నాకు భయంవేసిం దక్కా. ఎంత పిలిచి చినా పలకలేదు. కదిపినా కదలలేదు. నాకు మరింత గాభరావేసి, అమ్మనూ, నాన్ననూ లేపాను.'

భారతి కంఠం దుఃఖావేశంలో పూడుకు పోయింది. క్షణంపాటు మాట్లాడలేక పోయింది. చాలాసేపటికి గొంతు పెకల్చుకుని "నాకు భయంగా ఉక్కా!'' అంది.

మహోన్నత శక్తి

స్తంభంలా వింటూ ఉండిపోయింది.

"తర్వాత నీకు ఉత్తరం వ్రాద్దామను కున్నాను. ఆరోజు ఎవ్వరూ లేని సమయం చూసి, నీకుం వ్రాద్దామని కాగితం ముందు పెట్టుకున్నాను. గబగబా వ్రాస్తున్నాను. అంత లోకే అమ్మ వచ్చింది. గాభరాగా, దాస్తున్న ఉత్తరం లాక్కుంది. ఎవరితోనో చది వించుకుంది కాబోలు. ఇంటికొచ్చి నాకు బాగా దేహశుద్ధి చేసింది. మళ్ళీ ఉత్తరం వ్రాస్తున్నట్టు కంట బడితే, తోలు వలుస్తా నంది. అందువల్ల వ్రాయలేకపోయానక్కా.'' అంది బలబల కన్నీరు రాలుస్తూ.

పాలేరు రంగడు అప్పుడే వచ్చాడు. "ఏం ఇక్కడున్నారా అమ్మగారూ! నాన్న గారు మీ కోసం వెదుకుతున్నారు పదండి'' అన్నాడు.

"భారతి!'' అంది మాధవి. "అలా బావిపక్క పోదామే'' అంది. ఎందుకో దానికి మళ్ళీ వకసారి ఆ బిళ్ళేదు పొదల్ని చూడా లనిపించింది. అయినా రెప్పకి అంది కూడా.

"అదేం పిచ్చితనం... మాధవమ్మ గారూ! మీ వర్షం దంబాన పెచ్చులూడి పడా ఎండుకుపోయిందమ్మా. పిట్ట లెవ్వరి కాదు. పిచ్చిలవి కాదు. అదేదో జాగ్ర మంతుడికే తెలియాలి. నాన్నగారు కొట్టి యించాడు'' అన్నాడు రంగడు.

బాధగా నిట్టూర్పు వదిలింది.

పాత జ్ఞాపకాలన్నీ తన చుట్టూ నుండి ఒక్కొక్కటే తొంగిచూస్తున్నాయి.

"భగవాన్! ఇదేమిటి'' అనుకుని ఇంటి వైపు నడిచింది.

అసలు భగవంతుని శీలం రేపు ఏమిటి? పాపిని శీలంగా పరిగణించాలి. పాపిని పరిగణించకూడదు? భగవంతుణ్ణి హృదయపూర్వకంగా నమ్మి న్యాయాచరణలో కాలే సంతు కూడా పొల్లు పోకుండా వారికి భగవంతుడు అన్యాయం చేస్తాడెందుకని? అసలు భగవంతుడనేవాడు ఉన్నాడా? ఉంటే అతనికి దివ్య చక్షువు ఉండదా? కోపంలో ఎంతవరకు నిజం ఉంది? ఆలోచించిన కొలదీ మాధవి తల, హృదయం, బరువెక్కిపోయాయి. ఏడుపు కమ్ముకు రాసాగింది.

మాధవికి రెండు కళ్ళు కనిపించాయి. తీక్షణంగా చూస్తున్నాయి. ఎర్రబడిన ఆ కళ్ళలో ... ఆ దుఃఖోద్రేకం ప్రేంకో ఏదో అమాయకత్వం దాగివుంది. కళ్ళ వెనుక దాగి, అర్థమయ్యా కనిపించింది. కనీసం అప్పుడైనా పలుకలేదు. నమ్మినవారి న్యాయంచితే, వారు ద్రోహం చేస్తే చూసి దీనస్థితి చూపులు, నిరాశతోనిండి వళ్ళ మరుగవడ్డ కోపపు జ్వాలలు, ఆ కళ్ళలోంచి మాధవిని ప్రశ్నించాయి.

జీవన సంగ్రామంలో ఓడిన కాబోలి. సైనికుడికి ఆయుధాల అవసరమెంతో మనిషికి ఆదర్శాలూ అంతే. అనుక్షణం ఆదర్శాలను ముందుకు నడిపిస్తూ, జనని



కొత్తదనం, లేతదనం!
—ఫోటో: ప్రభాకర్, మహబూబ్.

అర్థం చేసుకోలేని అంతర్యాల మధ్య మెదులుతూ పోరాటం సాగించింది....

ఫలితం.....

విజయం మాత్రం కాదు.

క్రమంగా కరిగిపోయాయా కళ్ళు. కాల ప్రవాహపు తాకిడికి కరిగిన చెలియలి కట్టలా విరిగిపోయింది. మెత్తని ప్రవాహము అత్తయ్యను కోసేసింది. తనలో కలుపుకుంటూ పోయింది.

పోతూ పోతూ, తన స్మృతుల చివ్వన్ని ఇంకా మిగుల్చుకున్నానే అన్న సంతృప్తితో ఆరని పెదాలు తడుపుకునే తడిలా అంటి పెట్టుకున్న కోరికలతో పోయింది.

చివరికి ఆ స్మృతులు .... ఆ సంతృప్తి కూడా .... మాధవి ఆలోచించలేకపోయింది.

బావ చావుకు తనెంతవరకు కారకురాలు ? అన్న ప్రశ్న మరి మరి వేధించ సాగింది.

బావ గురించి తనెంతో త్యాగం చేద్దామనుకుంది. కొడిగట్టుకుపోయిన దీపంతో — మసి రాల్చి ప్రజ్వలితం చేసి—ఇల్లును ప్రజ్వలితం చేద్దామనుకుంది.

తనకు చిన్నప్పటినుండీ బావంటే, అదో అభిమానం. ప్రేమకు శరీరాల ముఖ్యతే కాక హృదయాల ప్రాముఖ్యత ఇవ్వాలనుకుంది. కాని తన్ను తన ఆశలను, తమ జీవితాలను బాప సట్టేట్లో కలుపుకున్నట్లు చేసాడు.

బావ .... కొడిగట్టి .... చివరకు బలవంతంగా ఆరిపోయిన జీవితం.

అబ్బ ! బావను తను మానసికంగా ఎంత చిత్రవధ చేసిందో .... ఏ ఆశలు లేని ఒక స్వచ్ఛమైన దర్పణంలాంటి హృదయంలో తన ముద్ర వేసింది. చివరకు, అది బావకు దొరకదన్న నాడు బావ ఎంత బాధ పడ్డాడో ....భారతితో ఆమాట అంటూంటే బావ హృదయం ఎంతగా దహించుకుపోయిందో .... అన్నేళ్ళుగా బావను హింసించి చంపింది తానే కాబోలు ....

తప్పెవరిది ?

లోకానికే భిన్నమైన దేదో చేసి చూపించి తీరాలని పట్టుబట్టి లోకానికి భిన్నంగా నడవబోయిన తనదా ? లేక తనను పూర్తిగా అర్థంచేసుకోలేని బావదా?

ఏమో .... అది సర్వాంతర్యామికే తెలియాలి.

మగతలోనే నిద్ర పట్టేసింది.

ఏదో లోకం .... ఎవరెవరో కనిపించారు. తనూ, ఎవరి గురించో వెదుకుతున్నది. ఎంతకూ కానరావటంలేదు.

వెనకనుండి ఎవరో కళ్ళు మూసారు. చల్లని స్పర్శ .... బావేనా .... అనుకుంది. ఇదంతా భ్రమ కాదుగదా అనుకుంది.

లేదు ... తన బావే ..... ఆశ్చర్యం! పద్మపు రేకుల్లాంటి కళ్ళు. ముచ్చటగా మెరిసే కృష్ణ పటలం. తనను వడిలోకి తీసుకుంటున్నాడు.

అబ్బా ! బావ వడి ఎంత వెచ్చగా ఉంది. ఎంత సుఖం ఉంది. కష్టాలు, బడలిక కరిగింపజేసి, ఆనందం నింపే స్పర్శబావది.

అలాగే .... తను అలా యుగాలపాటు గడిపేస్తే ....

'ఎందుకు బావా నన్నిలా వదిలేసి వచ్చావు ?' అని అడుగుతున్నది.

బావ మాట్లాడ్డంలేదు. వాడిన కలువలాంటి మొఖంమీద చిరు చెమట ముత్యాల్లా మెరుస్తున్నది. బావ పెదాలాడిస్తున్నాడు. కాని తనకు వినపడటం లేదు. బావ క్రమంగా కర్పూరంలా కరిగిపోతున్నాడు. కాలరాత్రిలాంటి నల్లటి చీకట్లోకి .... తనవేపే దీనంగా చూస్తున్నాడు లాక్కొమ్మని. తనూ ప్రయత్నించుతూనే ఉన్నది. కాని బావ చివరికి చీకట్లో కలిసిపోయాడు.

కిటికీ తలుపులు 'టదాలున' కొట్టుకుని మాధవి తెలివికి వచ్చింది.

గ్రుడ్డి వెన్నెల .... పెనుగాలి వీచిందేమో.... మల్లెపొద పందిరి నుండి పట్టుదప్పి క్రింద పడిపోయింది. మామిడి చెట్టుకు తనెంతో ప్రేమతో ప్రాకించిన మాలతీ మాధవం నేల కరచుకుపోయింది.

సన్నగా జల్లు పడటం మొదలెట్టింది.

మాధవి కిటికీ మూసివేసింది.

ఆవిడ హృదయం కూడాఅలానే ప్రేమాపంహతమై మూసుకుపోం దేమో.... ●

దయామయుడు

మౌల్వీ నసిరుద్దీన్ — కథలు

శ్రీ మహీధర్ నళినీ మోహన్



ఒకరోజున మౌల్వీ నసీరుద్దీన్ తైమూర్‌కు ఒక గుప్పెడు మొక్కజీడిపప్పు బహూకరించేడు. ఆయన స్నేహితుడొకడు భారతదేశం నుంచి వస్తూ ఆ అపరూపమైన పదార్థాన్ని మౌల్వీకి బహుమానంగా ఇచ్చేడు. దానిని ఆయన రాజుకి నజారానాగా ఇచ్చేడు రాజు ఎన్నడూ మొక్కజీడిపప్పు ఎరగడు దాని రుచి ఆయనకు బాగా నచ్చింది. దానిని గురించి వాకబు చేశాడు. చివరన వో గుప్పెడు బంగారు నాణేలులిసి మౌల్వీకి బహూకరించేడు.

ఈ పద్ధతి కిట్టుబాటుగానే వుందని మౌల్వీకి తోచింది. తరువాత వోరోజున ఘుమ ఘుమలాడుతున్న వెలగపళ్లు వో బుట్టెడు సంపాదించి తైమూర్ రాజుకు ఇవ్వాలని బయలుదేరాడు.

దారిన పోతూంటే వో స్నేహితుడు ఎదురయ్యేడు.

"ఏం మౌల్వీ సాబ్. ఎక్కడికా వెలగపళ్లు?"—అని అడిగేడు.

మౌల్వీ నిజం చెప్పేసేడు.

"ఈ దెబ్బతో నా దరిద్రం వదిలిపోవాలి"—అన్నాడు.

"మంచిదే. కాని, నీ కన్న తైమూర్ సంగతి నాకు బాగా తెలుసు. ఆయనకు వెలగపళ్ల కన్న బాగా మ్రగ్గిన అరటిపళ్లంటే బహు ప్రీతి" అన్నాడు, ఆ మిత్రుడు.

"నిజమేనా?" — అని మౌల్వీ రెట్టించి అడిగి సంతోషంతో గంతు వేశాడు.

"చెప్పేరుకాదు! పెరట్లో చెట్టుని మ్రగ్గిన అరటిగెల, శుభ్రమైనది ఇంట్లోనేవుంది. అదే తీసుకెడలాను" అంటూ వెనక్కి తిరిగేడు.

బుట్టెడు అరటిపళ్లూ తీసుకెళ్లి తైమూర్ ముందుంచి, ఇంక రావలసిన బహుమానంకోసం బహు వినయంగా దోసిలి ఒగ్గి నిల్చున్నాడు.

తైమూర్ మౌల్వీ ఆశను గ్రహించేడు. వో సేవకుడిని పిలిచి వానిచెవిలో ఏదో చెప్పి పంపించేడు. వాడు ఆ పళ్ల బుట్ట తీసుకొని వెళ్లిపోయేడు. ఇంక బుట్ట నిండుగా, అష్రఫీలు ఇస్తాడో ఏమయినా తగ్గిస్తాడో అని ఆలోచించుకుంటూ మౌల్వీ అక్కడే నిలబడ్డాడు.


లోపలికి వెళ్లిన సేవకుడు వోఅరటిపండు తీసి మౌల్వీమీద విసిరికొట్టేడు. వీపు చుర్రుమనేసరికి మౌల్వీ తిరిగి చూసేడు. రాజు ఫక్కున నవ్వేడు. ఇప్పుడు అర్థం అయింది. తానూ సంతృప్తిగా ముఖంపెట్టి— "అల్లా హొఅక్బర్"-(అల్లాదయామయుడు) అని అరిచేడు.

ఆ సేవకుడు పళ్లన్నీ అయిపోయే దాకా అల్లా విసిరికొడుతూనేవున్నాడు. రాజు నవ్వుతూనేవున్నాడు. మౌల్వీ 'అల్లా హొ అక్బర్' అని ప్రతి దెబ్బకూ కీర్తిస్తూనే ఉన్నాడు

చివరకు రాజు ఉండబట్టలేకపోయేడు.

"దెబ్బలకు ఒళ్లు హూనమయిపోతూంటే అల్లా దయామయుడంటావేమిటయ్యా?" అని అడిగేడు.

"చిత్తం. చిత్తం. ప్రభువువారు వెయ్యేళ్లు వర్ధిల్లాలి. నేను తమకు సమర్పించుకుందామని వో బుట్టెడు వెలగపళ్లు తెస్తూంటే అల్లా అడ్డుపడ్డాడు. దారిలో ఒక స్నేహితుడు కనిపించి తమకు వెలగపళ్లకన్న మిగుల మ్రగ్గిన అరటి పళ్లు చాలా ఇష్టం అన్నాడు. అంచేత ఇవి తెచ్చేను. అవిధంగా నా మిత్రుడి రూపంలో అల్లా అడ్డుపడి వుండకపోతే మొదటి దెబ్బకే నా బుర్ర పగిలిపోవడమో, ఎముకలు విరిగిపోవడమో జరిగేదేకదా. అందుకే అల్లా దయామయుడే"—అన్నాడు. ●



“అమ్మకోసం”—

సమీక్షకుని సమాధానం

నేను చేసిన పుస్తక సమీక్షపై వచ్చిన దూషణ భూషణములకు సమాధానము చెప్పవలసిన బాధ్యత సమీక్షకునిపై లేదు శ్రీ ఎం రామారావు వంటి వారి వ్రాతలు సాహిత్యలోకమును ఎడదారి బట్టించును కాబట్టి, ఆంధ్ర సచిత్ర వార పత్రిక సంక్రాంతి సంచికలో ‘ఉత్తరాలు’ అన్న శీర్షిక క్రింద ఆయన ప్రకటించిన అభిప్రాయం నామీద వ్యక్తిగతమైన దూషణలతో నిండియున్నది కాబట్టి, ఆ వ్రాత సమాధానానికి తగినది కాకపోయినా, సమాధానం చెప్పక నాకు తప్పడంలేదు తన ఉత్తరంలో శ్రీ ఎం రామారావు నన్ను గురించి ఈ క్రింది విధంగా వ్రాశారు

“శ్రీరామచంద్రమూర్తిగారు చైనా ఏజంటు వర్గమని, పాకిస్తాన్ పక్షపాతి యని సుస్పష్టమౌతుంది”

నన్ను గురించి ఇంతటి నీచంగా వ్రాయడానికి సాహసించిన ఆ ప్రబుద్ధున కేమి తెలియునో నాకు తెలియదు. తన యీ వ్రాతకు, పత్రికాముఖంగా వెంటనే ఆయన నాకు క్షమాపణ చెప్పుకోకపోయిన యెడల, ఆయనపై న్యాయస్థానంలో తగిన విధంగా చర్య తీసుకోగలనని ఇందుమూలంగా తెలియజేస్తున్నాను. సమీక్షకుడు ఏ పత్రికయందు సమీక్ష చేస్తున్నాడో ఆ పత్రికాధిపతి అనుమతి లేనిది, తను తాను బహిరంగపరచుకోకూడదు కాబట్టి, నన్ను గురించిన సమస్తమైన సంగతులనూ ఇప్పటికి గుప్తంగానే ఉంచవలసి వస్తున్నది కానీ, దేశభక్తి విషయంలోనూ, ఆర్యధర్మ రక్షణ విషయంలోనూ ఏ భారతీయునికీ నేను తీసిపోనని గాయత్రి సాక్షిగా, ఆ శక్తి సమిష్టమనిచి స్పష్టంచేయ దల్చుకొన్నాను ఆయనచేత తన దురుసువాటుకు క్షమాపణ కోరి తనను తాను కాపాడుకోవడం, ఈ విషయంలో రామారావుకే ఒహోదా శ్రేయస్కరం.

ఇంక ‘అమ్మకోసం’ అన్న ఆ పుస్తకం విషయంలో, నా సమీక్షలో, ఆయన చూపిన దోషములను గురించి—

1 “సమీక్షకులు కొన్ని పదాలను తెలీకుండా వాడారు. గ్రంథస్థం శైలవాడిన్నట్లుంటిది”

పదానికి గల అందమూ, అర్థమూ, అక్షరానికి అక్షరానికి మధ్య గల సంబంధమూ తెలియక ఇంత కాలముగా నేను సమీక్ష చేయుడంలేదు నేను నా సమీక్షలో వ్రాసిన వాక్యమిదు

“వ్రాసిన ప్రతి వాక్యమూ గ్రంథస్థం చెయ్యాలన్న ఉబలాటం కొందరు రచయితలు, రచనా విషయకంగా శైశవావస్థలో ఉన్నవారు, ఎంత త్వరగా మానుకుంటే, తమకూ, సాహిత్యానికీ కూడా అంత శ్రేయంగా ఉపకారం చేసుకొన్నవా రవుతారు”

ఇందులో పదాలను తెలీకుండా వాడిందెక్కడ ?

2 “కొన్ని పుస్తకంలోని పదాలు వ్రాస్తూ బూతు ప్రయోగం చేశారు ఉదాహరణకు పుస్తకంలో మస్తు ఛేదం అని ఉంటే—మస్తు ఖేదం అని వ్రాశారు స్మశానం అనేదాన్ని స్మసానం అని వ్రాశారు ఎత్తి వ్రాయడం కూడా తెలీని వ్యక్తి దూషించడం, మరీ నవ్వులపాలు కావడమే”

“నేను నా సమీక్షలో ‘పుస్తకం నిండా కర్కశపాత్రలు, రక్తాన్ని భక్షించి, అమరణ భక్షణ క్రతువు యాంత్రిక స్వరూపుడు, స్మసానం, తిన్నది అర్కం, పైనా పురసందులు, భవిత ఉండడం, త్రినేత్రపు జ్వాలాజ్వల్యం, మస్త భేదం వంటి ప్రయోగాలు ఉన్నవి.” అన్నాను ఆ పుస్తక రచయిత అయిన శ్రీ హరిబాబు వాడిన పదాలను ఎత్తిచూపి, “ఇటువంటి రచనలు ఎవరికీ గౌరవం కావు” అని రచయిత మంచికోసమే దోషాలు ఎత్తి చూపడం బూతా ? ‘బూతు’ అన్న మాటకు కూడా అర్థం తెలీని రామారావుగారి వంటి లేఖాకండూతి గల వారకు ఉండడం మన దురదృష్టం.

ఇంక, ఎత్తి వ్రాయడం కూడా నాకు చేత కాదన్న ఆయనగారి ఆరోపణ గురించి.

‘అమ్మకోసం’ అన్న నాటికలో—కర్కశపాత్రలు—3 వ పేజీలో—19 వ పంక్తిలోనూ,

రక్తాన్ని పూర్తిగా భక్షించి—4 వ పేజీలో—8వ పంక్తిలోనూ,

అమరణ భక్షణ క్రతువు యాంత్రిక స్వరూపుడు—5 వ పేజీలో—8 వ పంక్తిలోను,

స్మసానం 8 వ పేజీలో కట్టకడపటి పంక్తిలోనూ,

భవిత పుండమ్మా—15 వ పేజీలోనూ,

త్రినేత్రపు జ్వాలాజ్వల్యం—16 వ పేజీలోనూ, ఉన్నాయి.

రామారావుగారు తనకు గల దృష్టి దోషాన్ని, విమర్శలకు ఆపాదించడం క్షంతవ్యంకాని అపరాధం. తగిన పండితుల దగ్గర చదువుకొని, క్రొత్త కళ్ళజోడు ఆయనగారు కొనుక్కోవడం మంచిది. లేకపోతే ఉపపాండవులకు పట్టిన గతే ఆయన సంగతి అవుతుంది.

ఇంక ‘మస్త ఛేదం’ గురించి—నేను నా సమీక్ష వ్రాతప్రతిలో మస్త ఛేదం అనే వ్రాశాను. కాని ‘ఛే’ అన్న అక్షరానికి, ‘భే’ అన్న అక్షరానికీ దగ్గర పోలిక ఉండడంవల్ల ఆ పొరపాటు ముద్రణంలో దొర్లింది. రామారావుగారు ఈ పదాన్ని ఉదహరించినప్పుడు, “మస్త ఛదం” అన్నారు ఇది మరి ముద్రణా దోషంగా నేను భావించనా ? లేక ఆయనకు గల కంటిజబ్బు అనుకోనా ?

3 మరియొక అభియోగం హరిబాబుగారు చేసిన “ధనవంతులను తిట్టడం” నేను ప్రశంసించలేదని. అందుకుగాను నన్ను అభిశంసించడానికిగాను, రామారావుగారు, ధనవంతులే సమాజంలోని అన్ని దోషాలకూ కారకులన్న తమ గాఢాభిప్రాయాన్నికి వినోబా భావేగారి ప్రసంగంలోని (ఎప్పటిది ?) ఒక వాక్యమొకటి ఉటంకించి, ‘ఆ ప్రసంగం చదివిన ధనవంతులు ఎవరైనా ఉంటే, వాళ్ళకు, ఆత్మసాక్షి ఉంటే వెంటనే ఉరిపోసుకుని చచ్చి ఉండేవారు” అన్నారు.

నాకు రామారావు, హరిబాబు గారలకు గల వ్యక్తిగతాభిప్రాయాలకు సంబంధంలేదు. ఆ అభిప్రాయాలు రచనలయందు పొదుపబడినప్పుడు, అవి ఆ స్థలంలో రసభంగం కాకుండా సరిపోయినవా, కాదా అన్నదే నా పరిశీలనలోని ముఖ్యాంశం. తన రచనలో ‘ధనికులపై నింద’ జుగుప్సాకరంగా హరిబాబు చేశారన్నదే నా అభిప్రాయం. ప్రకృతిలోని కన్నీటి గాథలను సాహిత్యరూపంలోకి మల్చుకోవడంలో హరిబాబుగారికి నేర్పు చాలలేదు. రచనా విషయకంగా బరువులేని ఆ నాటికను నేను ప్రశంసించలేదని కినుక వహించడం రామారావుగారి అనుభవ రాహిత్యానికి, అల్పత్వానికి, అనల్పమైన ఉదాహరణం.

4 “శ్రీ హరిబాబుగారు చైనా పాక్ వాయుకులను శుంఠలని, వెధవలని దూషించి వ్రాశారని శ్రీ రామచంద్రమూర్తిగారు ఆరోపించారు. అయితే వాళ్ళను మరేవిధంగా దూషించాలిట ?” అని రామారావుగారు నాకు మాటి ప్రశ్న వేశారు. ఇందుకు నా సమీక్షలోనే సమాధానం ఉంది. దివాంధులు కనుక వారి కది కనుపడలేదు.



హంసక్షాలు

"పాకిస్థాన్ దౌర్జన్యం అణచడానికి పాకిస్థాన్ పాలకులను, ప్రజలను, అంతలనీ, వెధవలనీ తిట్టడం నాగరకతా చిహ్నం కాదు." అని నేను సమాధాన మిచ్చాను. అంటే మనం ఏపని చేసినా నాగరకమైన జాతి వ్యవహరించినట్లు వ్యవహరించవలెననే కదా నా సూచన. ఈలా చెప్పినందుకు నేను పాకిస్థాన్ పక్షపాతినని అతి హేయంగా నిందింపబడ్డాను. రామారావుగారు తన వాదనకు బలంగా, భుట్టో, చౌ—ఎన్—లై ప్రభృతుల మదోన్మత్త ప్రలాపాలను జ్ఞప్తికి తెచ్చారు. నిజమే ! వారట్లా మాట్లాడి తమ తమ అజ్ఞానాన్ని మౌఢ్యాన్ని బయట పెట్టు కున్నప్పటికీ, మన భారతీయ నాయకులు కానీ, ఆకాశవాణిగాని, పత్రికలు గాని, కంకు పదజాలంతో వాచాదోషానికి పూనుకొన్నాయా ? కారణం, "వెధవను వెధవ అని వాడి మొహంమీద అనడం పెద్దరిక లక్షణం కాదు." ఈమాత్రం రాజనీతి మర్యాద హరిబాబు, అతని అనుయాయి రామారావులకు తెలిసింది కాదు.

5. 'సిపాయి' కి 1964 బందరు యన్. సి. సి క్యాంపులో ఉత్తమ బహుమతి లభించింది కదా, మంచిది కానప్పుడు ఆ బహుమతి ఎట్లా వచ్చింది ? అన్నది వారి మరో ప్రశ్న.

రామారావుగారు ఈ ప్రశ్నను వేయవలసింది బహుమతిప్రదానం చేసిన ఆ మిలటరీ ఆఫీసర్ను, నన్ను కాదు. అయినా బహుమతి ప్రదానంలోని చిదంబర రహస్యాలు తెలియనంతటి అమాయకులా రామారావుగారు ? ఈ ఆరోపణం సలా ఉంచి పరిశీలించినా శ్రీ రామారావుకు తెలుగు భాష వ్రాయడం కూడా సరిగా చేతకానట్లుంది.

"నాటి విమర్శన వలన శ్రీరామచంద్రమూర్తి గారికి నాటకీయత, రంగస్థలానుభవం ఏమాత్రం లేనని తేలిపోయింది." అంటూ రాయన తమ ఉత్తరంలో ! నాటకీయతా అనుభవం లేకపోవడ మేమిటి? నాటకానుభవమని వారి ఉద్దేశ్యమా ? ఆ మహాను భావుని వయస్సు, నాకు గల అనుభవమంత లేదని దీనినిబట్టి నేను భావించవలసి వస్తున్నది.

నా విమర్శకు కారణమై, రామారావుగారి ఆదరణకు పాత్రమైన ఆ నాటికలోని హరిబాబుగారి ఈ క్రింది వాక్యాలను పాఠకులు గమనింపవలసింది.

"అనాదినుండి ఇలా వక్రమార్గాన్ని అనుసరించి సమాజ విచ్ఛిత్తికి దోహదం కలిగించారు గనుకనే మీసాలు గొరిగి, మతభ్రష్టుల్ని చేశారు. నాటినుండి చవటల్లా మీసాలు గొరుక్కుంటూ, సన్యాసుల్లా గెడ్డాలు పెంచుకుంటూ, విభిన్న మతాచారాలతో, దేశ నాశనానికి కారకులయ్యారు. నీచాతి నీచమైన ఆచారంతో మతద్వేషంతో లోకహింసలసాగించారు."

ఈ వ్రాతలు ఎవరిని గురించో నేను ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. ఇటువంటి పుస్తకమేనా దేశ ఐకమత్యాన్ని పోషించేదని ఆ మహా విమర్శకులు అంటున్నది?

"నిండు గర్భవతి పొట్టలు చీల్చి, ఆ పిండాన్ని బయటికి లాగి, ముక్కలు ముక్కలుగా తరిగారు. ఆఖరికి వచ్చి బాలింతరాలిని కూడా భుజాలు పట్టుకుని బరబర ఈడ్చుకొని వచ్చి, పదిమంది ముష్కరులు బలవంతంగా పాతం కమ్మి, రక్తపు నురగలు కక్కి చచ్చేంతవరకూ రమించారు."

ఈ రచన రామారావుగారి మాటల్లో "మహోత్తమ కళాసృష్టి." ఈ 'కళాసృష్టి' లో "ఉన్మాదత్వం— శాంతిదూత శ్రీ నెహ్రూ చేతులు సాచి మిత్రుడనగానే దురహంకారంలో— దుర్బుద్ధితో — కండరాల్లోని రక్తాన్నంతా పూర్తిగా త్రాగేస్తారు—నా శరీరంలో జీవం క్షీణించిపోయింది—కళ్ళలో జ్యోతి ఆరకుండా ఉంది—" వంటి ప్రయోగాలు లెక్కకు మిక్కిలి. రామారావుగారి మాటల్లోనే, "దాన్ని చదివి, నరనరాల్లో జీర్ణింపజేసుకున్న వాళ్ళకే తప్ప, దాని మాధుర్యం ఇతర్లకు అంత త్వరగా జీర్ణంకాదు."

అట్లా అర్థం చేసుకోకుండా మిగిలినవాళ్ళే రామారావుగారికి సమాధానం చెప్పవలసి వస్తున్నది, చిన్న పామునైనా పెద్ద కర్రతో చంపవలసి వస్తున్నది. దేశంలో సాహిత్య విమర్శనానికి సదవగాహనకూ కూడా కొన్ని అర్హతలు కావలెనని, అప్రియమైన పద్ధతిలోనైనా, గట్టిగా చెప్పవలసి వస్తున్నది.

—శ్రీరామచంద్రమూర్తి
('అమ్మకోసం' పుస్తక సమీక్షకులు)



మగవారు వంటనేర్చుకోవాలా?


శ్రీమతి నిర్మల

వంట చేయడమన్నది ఒక కళ. ఎవరో కవీశ్వరుడు అన్నట్లు ఆడదాని జీవితం వంట పొయ్యికి అంకితం. ఆడది అంటే వంట వచ్చి ఉండాలని ఓ షరతు కూడ ఉంది. అది ఈకాలంలో వర్తించదనుకోండి. ఎందుచేతనంటే మోడరన్ చదువులు ఎక్కువైపోయాయి. చదువుకున్నవాళ్లు వంట చేయటం అనాగరికమనే అభిప్రాయం ఈనాడు బలపడిపోయింది. ఒకవేళ పెద్దవాళ్లు మందలించినా, వంటమనిషిని పెట్టుకుంటామంటారు.

మాకు తెలిసిన ఓ ఫ్రెండు విషయంలో ఇలాగే జరిగింది. అమ్మాయి బియ్యేస్సీ పాస్ అయింది. చూడటానికి కాస్త అందంగానే ఉందనుకోండి. కట్నం వగైరా విషయాలన్నీ నచ్చాయి. వంట ఎలాగూ వచ్చివుంటుంది కదా అని పెళ్లి చూపుల్లో ఆ విషయం అడుగలేదు. పెళ్లి బ్రహ్మాండంగా జరిగింది. తరువాత తెలిసింది అమ్మాయిగారికి వంట రాదని. ఏం చేస్తాడు పాపం! వంట మనిషిని పెట్టుకున్నారు. ఆ వంటలు తనకు ఏమాత్రం సయించవని ఆయన మా వారితో చెప్పగా విన్నాను. ఇప్పటికీ ఆయన అవస్థ చూస్తే నాకు జాలి. ఈమధ్య ఆయన భార్య వంట నేర్చుకుంటున్నదని విన్నాను. దేశంలో ఇలా ఎంతమంది బాధ పడుతున్నారో! వంట రాకపోవడం అమ్మాయి తప్పుకాదు. వాళ్ల అమ్మ, కాలేజీలో చదువుతూ ఉంది కదా అని మురిపెం చేసి ఉంటుంది. లేదా అమ్మాయిగారికి చదువుకున్నాను కదా వంట ఎందుకు నేర్చుకోవాలి అని అనుకొని ఉంటుంది. కారణం ఏదైనా ఫలితం ఒక్కటే. ఆమె భర్తగారికి ఆమె చేతి వంట తినే అదృష్టంలేదు. అలా సాగిపోతుంది వాళ్ల సంసారం.

మా వనజ పెళ్లి చూపుల్లో ఓ తమాషా జరిగింది. వనజ ఏదో స్కూల్ ఫైనల్ చదివింది. వంట వార్పుల్లో ఫస్టు. అయినా పెళ్లికొడుకు ఏమేమి వంటలు వచ్చునని అడిగాడు. ఆ మాటకు వనజకు కోపంవచ్చి, హోటల్‌లో సర్వర్ మాదిరి అన్నం, రసం, పచ్చడి, టమోటో సూప్, దోసె, మసాలదోసె అంటూ వరసగా చెప్పింది. పాపం పెళ్లి కొడుకు ముఖం చిన్నబోయింది. తర్వాత తెలిసింది. ఆయనకు వంట బాగా చేతనవునట. ఒకవేళ అమ్మాయికి వంట రాదేమో. అయినా కష్టంలేదు యిష్టమేనని చెప్పాలనుకున్నాడట. ఇంతకూ పెళ్లి జరిగి ఇద్దరూ హాయిగా ఉన్నారనుకోండి.

ఇంతకూ చెప్పవచ్చే దేమంటే కొందరు మగాళ్లకు వంట చేయటం వచ్చిఉంటుంది. అంతమాత్రానికే ఆయన్ను అలుసుగా చూడటం వనితలకు తగదు. భర్తకి వంట వచ్చునని గర్వంగా చెప్పుకొనే భార్యలు లేకపోలేదు మనలో.



మాకు కొద్దిగా పరిచయమైన ఒకావిడ ఉంది. ఆమె భర్త కాలేజిలో లెక్చరర్. వచ్చిన చిక్కల్లా అతనికి వంట రావటమే. ఎప్పుడు ఎవరితో మాట్లాడినా, మాటల సందర్భంలో ఓసారి భర్త గురించి, ఆయన నైపుణ్యాన్ని (వంట చేయటంలో) గురించి చెప్తూంటుంది. ఓసారి ఆవిడ భర్త ఇది విని ఎంతో బాధపడ్డారు. ఆయనకంటే మాకు కూడా ఎంతో బాధ వేసింది. ఇద్దరూ సర్దుకొని సంసారం సాగిస్తే ఏ గొడవా ఉండదు.

మగళ్లు వంట చేయాలా? నేర్చుకోవాలా అన్న ప్రశ్న. వాళ్లు నేర్చినా, నేర్చుకున్నా మనం నేర్చుకోవడం ఎంతైనా మంచిది.



పై కలుషిత్సో వెళ్ళిన్న మ్మైగాను ఫిక్టరీ నుంచి ఏమైనా తెప్పించుకోవాలంటే ఆ విషయాలన్నీ రామారావే చూసిపెట్టాలి.

హోటలయ్యరు తన అల్లుడికి తెలుగు భాషలో ఉత్తరం రాయలేడు. అక్షరం బాగా తెలిసిన రామారావొక్కడే ఆ వూళ్లో ఆయనకా పని చేసిపెట్టగలడు. అందుకే రామారావంటే హోటలయ్యరుకి ప్రత్యేకమైన అభిమానం.

రామారావుంటున్న ఇంటి యజమాని కమలయ్యగారి మనవ లందరికీ కూడా రామారావుతో పని ఉంది—అత నింటికి రాగానే జేబులు తడిమేస్తారు. చాక్లెట్ల కోసం! అతడు వాళ్ల నెప్పుడూ నిరాశ పరచడు. అందుకే వాళ్ల దృష్టిలో కూడా రామారావు 'చాలా చాలా మంచి వాడు!'

ఆవూరు జనరల్ మర్చంటుగారి పిల్లల చదువుల విషయంలో రామారావే సలహా లివ్వాలి. ఆవూళ్లో ఎవరికైనా బాగా సుస్తీగా ఉంటే, వాళ్లని విశాఖపట్నం హాస్పిటల్లో జేర్పించడానికి రామారావే వెళ్లాలి.

మంచితనం

(12 వ పేజీ తరువాయి)

ఇదంతా చదువుతోంటే మీకు కొంచెం ఆశ్చర్యం కలగవచ్చు. కారణాలు చెప్తా వినండి. రామారావంత చదువుకున్న వ్యక్తులు ఆ వూళ్లో అసలు లేనేలేరు. అసలు రామారావుని చూడగానే ఎవరికైనా సరే వో అయిదు నిముషా లతనితో మాట్లాడుతే బాగుండు ననిపిస్తుంది. అతడు మంచి వయసులోనున్నవాడే అయినా, బాగా ఆధునిక యుగానికి చెందినవాడిలాగే వేష భాషల్లో కన్పించినా, రామారావుకి విశేషమైన ఓర్పు ఉంది, ఎదటివాళ్లను ఏ సందర్భంలోనూ చిన్నబుచ్చడు రామారావు. ఎదటివాళ్ల మాటలు తనకు అస్సలు నచ్చకపోయినా శ్రద్ధగా విని వూరుకుంటాడు బోళ్లన్ని పనులలో తను నిర్విరామంగా ఉన్నా సరే, ఎవరే చిన్న సహాయం కోరినా చేయననడు రామారావు 'నడిచే ఎద్దునే పొడుస్తా ర'న్నట్టు అందుకే అతనికి పని చెప్పడాని కెవరూ సందేహించరు.

అందరూ రామారావుని మంచివా డనడం మాట అలా ఉంచండి. ఆవూరన్నా, ఆ వూరువాళ్లన్నా కూడా రామారావు కెంతో ఇష్టం! అనాగరికులయిన ఆ వూరు ప్రజల్ని అసహ్యించుకోడం బదులు జాలిపడ్డాడు. ఆ వూరికి నడుమటగా ప్రవహించే చిన్న నది, ప్రక్కనున్న ఇసుకతెన్నెలు, మామిడి తోటలు, ఇవన్నీ అతని అలసటను తేలిగ్గా మరపింపజేస్తాయి. ఆ నది వడ్డున కూర్చుంటే చాలు—గంటలు నిముషాల్లా గడిచి పోతాయి రామారావుకి!

రామారావుని అందరూ మెచ్చుకుంటా రని చెప్పాను. అతని ప్రవర్తనని హర్షించని వ్యక్తులు కూడా ఆవూళ్లో ఒకళ్లిద్దరున్నారని చెప్తే ఆశ్చర్యపోతారేమో! — ఆ వూరు హైస్కూల్లోనే పదవ తరగతి చదువుతున్న పదహారేళ్ల 'కమల' (హెడ్మాస్టరుగారమ్మాయి) రామారావా దారిన ఎప్పుడు పోతున్నా ఆశగా మేడమీంచి చూస్తుంది, రామారావొక్కసారైనా తల పైకెత్తి తన వైపు చూస్తాడేమోనని! ఆ విషయం బహుశా రామారావుకు తెలిసి ఉండదు—పాపం, ఆమె ఎప్పుడూ నిరాశ చెందవలసి వస్తుంది.''

ఈ ఆఖరి పేరా ఎందుకు రాశానో మీరు గ్రహించగల రనుకుంటాను. తనలో ఉన్న ఆ చిన్ని లోపం అన్నయ్య సరిదిద్దుకో గలుగుతాడనే !

అన్నయ్య నుండి ఎలాటి జాబు వస్తుందో నని ఒకే భయంగా ఉండేది ఆ వారం రోజులూ ! అన్నయ్య వెంటనే ఉత్తరం వ్రాశాడు.

“తమ్ముడూ ! నీవు రాసి పంపించిన విషయాలు చదివి, నువ్వు నన్నంత మంచిగా అర్థం చేసుకున్నందుకు ఎంతో సంతోషించాను. నాకు తెలియకుండానే రీవిపని సాధించగలిగినందుకు అభినందిస్తున్నాను. అయితే చిన్న కోరిక! ఆ ఆఖరి పేరా మాత్రం తీసేసి, ఈ క్రింది నాలుగు మాటలూ పై విషయాలతో జతపరచి, నీ అభిప్రాయాన్ని తెలియజెయ్యి!'' అంటూ మొదలెట్టి, అన్నయ్య తన ఉత్తరంలో బలే బలే విషయాలు, తీయతీయని మాటలలో రాశాడు నాకు పరమ సంతోషమయింది !—అన్నయ్య అంత నిర్విరామంగా ఉంటూ కూడా, తన హాబీల విషయం మరువడట ! అలా సాయంకాలాల్లో నది వడ్డుకు వెళ్లినప్పుడు తన మనసులో కలిగే భావాలన్నీ తన కవిత్వధోరణిలో కాగితంమీద రాసేసుకుంటాడట. వో మూడు నెల్ల నుండి ఆవూరుకు ప్రక్క వూళ్లోనే ఉంటున్న వో చక్కని చుక్కతో పరిచయం కూడా ఏర్పడిందట ఆమె తండ్రిగారు డిఫెన్సు సర్వీసులో రిటైరయి శాశ్వతంగా నివాస మేర్పరచుకోడం కోసం తమ స్వగ్రామానికి వచ్చేశారుట. ఆమెకు పాపం తల్లి లేదుట లూధియానాలో వో మంచి కాన్వెంటులో చదివి బి. ఎస్. సి. చదువు పూర్తిచేసుకున్న 'ఆమె' అన్నయ్యను తేలికగానే ఆకర్షించ గలిగిందట. ఇంటి పని అంతా చూసుకుంటూనే అలా సాయం సమయాల్లో నది వడ్డుకు పదేళ్ల తన తమ్ముడితో షికారు రావడానికి వీలుచేసుకునే ఆమెను చూస్తే అన్నయ్య కెంతో జాలి కలుగుతుందట. వాళ్లిద్దరి మధ్యా స్నేహం ఎలా ఏర్పడిందో అది ఎలా అభివృద్ధి చెందుతోందో కూడా రాశా డన్నయ్య. భరతనాట్యం నేర్చుకుందట. చక్కగా పాటలు పాడుతుందట. 'ట్విస్ట్' కూడా తెలుసునట. ఆమె పేరు 'రమ'. తన నెలా నవ్విస్తుందో, ఎలా కవ్విస్తుందో వర్ణిస్తూ రాశాడన్నయ్య.

అన్నయ్య నెలా అభినందించాలో అర్థం కాలేదు. దగ్గరుంటే ఎత్తి కుదేసేవాణ్ణి, “ఇప్పుడు నా 'హీరో' లో నూటికి నూరు

వాళ్ళు కథానాయకుడి లక్షణాలు ఉన్నాయి." అనుకుంటూ నన్ను నేనే అభినందించుకున్నాను.

*　　*　　*

ఆయేటి వేసవి సెలవలకి ముందుగా అన్నయ్య దగ్గర కెళ్ళాను. ఒకనాడు సాయంకాలం ఆ నది ఒడ్డుకు నన్ను తీసుకెళ్ళా డన్నయ్య ! 'ఆమె' తన తమ్ముడితో వచ్చి అవతలి గట్టున నిలబడింది. మేమే అవతలి వైపుకి వెళ్ళాము.. ఆమెను నాకు పరిచయం చేశా డన్నయ్య! ఓ గంటన్నర పైగా కాలక్షేపం చేశాము. ఆ కొద్ది నిముషాల్లోనే ఆమెను బాగా అర్థం చేసుకోగలిగాను. చాలా ఆశ్చర్య మనిపించింది. ఆమె మాటలో, నడవడికలో అత్యాధునిక మైన నాగరికత ఉట్టిపడుతోంది. అంత చురుకైన పిల్ల ముందు అన్నయ్య ఒక జడపదార్థంలా కనుపించాడు. అయినా, అన్నయ్యంటే ఆమెకు ప్రాణం. ఆమెకు భాషను బాగా తెలుసు. అన్నయ్య వాటిని మెచ్చుకున్నాడు. అన్నయ్యలో మంచితనం ఉంది. దాన్ని ఆమె అర్థం చేసుకుంది. ఇద్దర్లోనూ అందం ఉంది. దాంతోపాటు యిద్దరికీ మంచి నిగ్రహం ఉంది. అందుకే చాలారోజు లలా మెల్లిగా జరుగనిస్తున్నారు.

"సుఖంగా ఓ స్కూటర్ కొనుక్కోరా! హాయిగా తిరగొచ్చు!" అన్నాను. అన్నయ్య నవ్వేశాడు. "రోమ్‌లో ఉన్నప్పుడు రోమన్ లాగేఉండాలి ! ఈవూళ్లో స్కూట రెక్కితే ఇంకేమైనా ఉందా ?" అన్నాడు. అంత కంటె అన్నయ్య స్వవిషయంలో నే జోక్యం కలిగించుకోలేదు. తన ప్రేమ వ్యవహారాన్ని నాన్నగారికి కూడా తెలియనియ్యవద్దన్నా డన్నయ్య.

తిరిగి బొంబాయి వచ్చేశాను. నా ఎం. ఎస్. సి. చదువు పూర్తయ్యేలోపున జరిగిన విశేషాలు మరేమీలేవు కాని, ఒక్కటే ఒక్క విషయం చెప్పాలి ! ఆ ఏడు నాలుగైదుసార్లు పూనా వెళ్లవలసిన పను తగిలాయి. అక్కడ కెళ్లినప్పుడలా శ్యామలను కలుసుకోడం జరిగింది. శ్యామల ఒకటి, రెండుసార్లు బొంబాయి వచ్చిన సందర్భాలలో నన్ను కలుసుకుని మరీ వెళ్లేది.

శ్యామల చాలా చురుకైన పిల్ల, ఇంచుమించు అన్నీ నా లక్షణాలే! తను చేయా లనుకున్న పని, ఎవరో ఏదో అనుకుంటారని భయపడకుండా చేసేస్తుంది. ఈ సొసైటీమీద తనకున్న అసహ్యాన్నీ, నిర్లక్ష్యాన్నీ వ్యక్తపరుస్తూ "మానవుడూ,— మట్టిముద్దా!" అనే పేరుతో తాను వ్రాసిన వ్యాసా న్నొకదానిని నాకు చూపించింది. అందులో శ్యామల చెబుతుంది— "మానవుడి సమాజంలోనికి అయిష్టతతోనే వస్తాడు కాని, చిత్రం ఈ సమాజాన్ని విడనాడడానికి కూడా ఇష్టపడడు. కొంత కాలానికి. ఈ భూమిమీద అతన్ని అందరూ అపార్థం చేసుకునేవాళ్ళే. పసి పాపగా ఉన్నాడా దేవతతో సమంగా చూస్తారు. అదే కాస్త పిల్లవాడిగా ఎదిగాడా అందరి దృష్టిలోనూ అతడొక దెయ్యం. దానం చేసినవాడు, 'షోబిసినెస్ కోసం పాటు బడే మనిషి' గా పరిగణింపబడతాడు. చెయ్యని వాణ్ని 'లోభి' అంటారు. ఏదైనా క్లబ్బుల్లోంచి బయటకు వస్తే చాలు వాడు తాగుబోతుగానే అగపడతా డందరి కళ్లకీ! తెలివి లేకపోతే తెలివితక్కువ వాడంటారు. తెలివున్నవాడిని నమ్మడానికే భయపడతారు! అన్ని తరహాల్లోనూ, అన్ని స్థితుల్లోనూ మానవుడిని చెడుగా అర్థం చేసుకుందికే ప్రయత్నిస్తుంది సొసైటీ! ముసలికాలం వచ్చేవరకూ బతికాడా, వాడిపాట్లు కుక్కలు కూడా అనుభవించవు. చిన్నప్పుడే చచ్చి పోయాడా, 'పాపం, ఎంతో ఉజ్జ్వలమైన భవిష్యత్తు కల మనిషి!' అంటారు! అందుకే మానవుడి కంటె మట్టిముద్ద మేలు!"


శ్యామల రాసుకున్న పై వ్యాసాన్ని చదివిన నాటి నుండే ఆమెపై నాకొక ప్రత్యేకమైన అభిమానం ఏర్పడింది. ఆమె బొంబాయి వచ్చిన సందర్భంలో, ఒకసారి ఆమెతో అన్నాను—"మనిద్దరిలోనూ చాలా పోలికలు కనుపిస్తున్నాయి. నా అభిరుచులు నీ అభిరుచులు ఇంచుమించు ఒకలాగే వున్నాయి. మనం పెళ్లి చేసుకుందుకు అడ్డేమిటి?" అని.

శ్యామల ఒకక్షణం ఆలోచించింది. "వెల్! అందుకు నా అభ్యంతరం కూడా ఏమీలేదు! అయితే మీ నాన్నగారికీ మా నాన్నగారికీ మధ్య మంచి సంబంధాలు లేవుగా! మన నిర్ణయాన్ని వాళ్లిద్దరూ కూడా మెచ్చుకోలేరేమో!" అంది.

"వాళ్లమధ్య మంచి సంబంధాలు మనం ఏర్పరుద్దాం! ఇదేమంత విడివడని సమస్య కాదే! పైగా అన్నయ్య మీ వూరు వెళ్లిన దగ్గర్నుంచి కొంచెం పరిస్థితులు బాగు పడ్డాయి. నీ అభ్యంతరం లేకపోతే మన చదువులయ్యాక మనం వివాహమాడుదాం!" అన్నాను. శ్యామల ఒప్పుకుంది. కాని యిలా అంది "బావా డియర్, ప్రేమ వ్యవహారాలు సాగించడం, అదే పనిగా ఒకళ్ల నొకళ్లారాధించుకోడం లాంటి పంటే నాకు చిరాకు. మన చదువులవనీయ్ చూదాం! ప్రేమించుకోడం, పెళ్లి చేసుకోడం అన్నీ ఒక్కసారే జరిగిపోవాలి! దయచేసి, ఇప్పట్నించి ప్రేమలేఖలు మాత్రం రాయకు సుమా!" (సశేషం)



వీరు ప్రఖ్యాత విమర్శకులు...ఇటీవలనే ఒక మహిళాసభలో వీరు స్త్రీలను తీవ్రంగా విమర్శించారు


కుమారి రత్న

తెలుగు చిత్రసీమలో...

సినిమా నటికి కావలసిన ముఖ్య లక్షణాలు అందచందాలు, నటనా ప్రతిభ మాత్రమే. పెద్ద చదువు సంధ్యలతో పూర్తిగా నిమిత్తం లేదని చాలమంది తారలు ఋజువుచేసి పైకి వచ్చారు. రత్నకు అంద చందాలు, నటనతోపాటు మంచి కాన్వెంటు చదువు కూడ వుంది. వీటి మేళి కలయికవల్ల రత్న మరింత శోభాయమానంగా, ఆకర్షణీయంగా కనిపిస్తుంటుంది.

చదువుకునే రోజుల్లో అంటే—యిప్పటికి ఆరేళ్ళకుముందు తను సినిమా తారవవుతానని ఎప్పుడూ అనుకోలేదు. ఆమె కన్న కలలు వేరన్ని, జరిగింది మరొకటని తలచుకొని తనకు తానే విస్తుపోతుంది అప్పుడప్పుడు. చదువుకునే రోజుల్లో చదువులో ఎంత ముందు ఉండేదో మామూలుగా చదువుకునే విద్యార్థినుల తోరణులకి అంత దూరాన ఉండేది. అటువంటి అమ్మాయి సినిమా తారగా ఉన్నత స్థితికి రాగలదని ఎవరూహించగలరు?

కాన్వెంట్‌లో చదువు పూర్తి చేసి పై చదువులకు పంపాలా? మూడు ముళ్ళూ వేసి అత్తవారింటికి పంపాలా? అన్న తల్లి సుందరమ్మ సమస్యను శ్రీ ఎన్. టి. రామారావుగారు సులువుగా పరిష్కరించారు. శ్రీ రామారావుగారు తీస్తున్న 'గులేబకావళి' కి కావాలనుకొన్నారు. 'ఇదేమిటి? సినిమాల్లో నటించడమేమిటి?' అని ఆశ్చర్యపోయింది సుందరమ్మ. "అదంతా మేము చూసుకుంటాం" అన్నారు శ్రీ రామారావు సోదరులు. చిత్రం విడుదలయేవరకు తల్లి సుందరమ్మకు, పినతల్లి జి. వరలక్ష్మికి అనుమానాలు పీడిస్తూనే ఉన్నాయి. యుక్తవయసురాని పదమూడేళ్ళ పసిపిల్ల ఏమిటి? అంత వయసు ప్రక్కన నటించడమేమిటి అన్నారు అందరూ. బి. సరోజాదేవి, వహీదా రహిమాన్‌లను సృష్టించి, మెప్పించిన ఘనతను రత్న విషయంలో కూడా శ్రీ రామారావు నిరూపించుకున్నారు. సంభాషణలంతగా లేకపోయినా—భావ ప్రకటనకు వయసు చాలకపోయినా—అంతవరకు శృంగారం అంటే తెలియకపోయినా ఆ పాత్రలో మనకు [illegible] కనిపించటం విశేషం.

ఆమధ్య వచ్చిన 'అనుబంధాలు' చిత్రంలో వేశ్యగా కనిపించి, మళ్ళా చాలా కాలానికి 'మొనగాళ్ళకు మొనగాడు' చిత్రంలో ఒక మంచి పాత్రలో ప్రేక్షకుల్ని ఉత్తేజపరచనున్నది. రత్నలో వేష, భాష, అభినయ ప్రకటనలో, ముఖ కవళికల్లో, పోలికల్లో పినతల్లి జి. వరలక్ష్మి కనిపిస్తుంటుంది. రత్న వయసు యిప్పుడు పందొమ్మిది. ఇది మాత్రమే యిద్దరికీ తేడా.


తమిళంలో యం. జి. రామచంద్రన్, ముత్తురామన్‌వంటి నటులతో ఆమె కొన్ని చిత్రాల్లో నటించింది. తమిళనాడును కూడ ఆకర్షించింది. '[illegible]' రజితోత్సవ, శత దినోత్సవ వేడుకలు యిప్పటికే అందుకుంటూనే వుంది. హిందీ చిత్రాలు కూడా కొన్ని ఉన్నాయి.

చిన్న వయసులో తెలుగులో నటించిన నాలుగు చిత్రాల్లోనూ, నాలుగు విభిన్న పాత్రలను నటించి మెప్పించడం కొందరికే సాధ్యం. అందుకు 'గులేబకావళి', 'అనుబంధాలు', 'శ్రీకృష్ణ పాండవీయం', 'మొనగాళ్ళకు మొనగాడు' చిత్రాలే నిదర్శనం.

రత్నలో ఉన్న మరో ప్రత్యేకత మంచి వక్త కూడా కావడం. అందువల్లనే వాళ్ళు తారగాను, [illegible] సర్వత్రా.

— [illegible]

నటి రత్న


గౌరి ప్రొడక్షన్స్
అద్భుత అపరాధ పరిశోధక చిత్రం
నిర్మాత: S. భావనారాయణ
దర్శకత్వం: K.S.R. దాస్
NAVRANG

నాటక సినీ రంగాలలో రామతిలకం



రామతిలకం ప్రస్తుతం చిలక—గోరింకలో నటిస్తోంది.

ఎవరీ నారీతిలకం? అశేష విశాలాంధ్రుల ప్రశంసలందుకొని, ప్రేక్షకులనుర్రూత లూగించిన ఒకనాటి రామతిలకమూ కాదు. ఆనాటి దాసరితిలకంకాదు. ఈమె యం. రామతిలకం. అలా అన్నా ఎవరికీ తెలియక పోవచ్చు. కాని 'పెంకిపిల్ల' తిలకమంటే సులభంగా తెలుస్తుంది. ఆమె నిత్యజీవితంలో అల్లరి చేస్తూ తిరిగే 'పెంకిపిల్ల' అనికాదు. శ్రీ బి. వి. రామానందం దర్శకత్వంలో నిర్మించిన 'పెంకిపిల్ల'—చిత్రంలో కథానాయిక. అందుకే 'పెంకిపిల్ల' తిలకం అంటారు.

శ్రీ చిన్నయ్య, శ్రీమతి రాజేశ్వరిగారలకు వరప్రసాదం యీతిలకం. నటనావైదుష్యం ఈమె వారసత్వంగానే వచ్చింది. తల్లి రాజేశ్వరి యిప్పటికీ తెలుగునాటకరంగంలో తనపాత్రల్ని చూపుతూనే వుంటుంది. నటనలో తిలకం తనతల్లి అడుగుజాడలో నడిచి తల్లికి మించిన పిల్ల అయింది.

ఈమె జన్మస్థలం బ్రాహ్మణకోడూరు. పసితనంనుండీ ఈమెకు నటనయందు అభిలాష చాలఎక్కువ. ఊహతెలిసిననాటి నుండే ఈమె లోహితాస్యునిగా, చిన్న కృష్ణుడుగా నాటకాలలో వేషాలు వేస్తూ వుండేది. ఈవేషాలకు సమాజంవాళ్ళు కిరాయి యిచ్చేవాళ్ళు. ప్రేక్షకులు, కొన్ని నాటక సమాజములవారు పెన్నులు, పటికబెల్లం పొట్లాలు బహుమతులుగా యిచ్చేవారు. ఈమెకు చిన్నప్పటినుంచి వేషాలవలన అర్జన ఆరంభమైంది. ఈమె గాత్ర మాధుర్యానికి ఆరోజులలోనే చాలమంది పెద్దలు ఆశ్చర్య పడేవారు.


అదే నాటకవాతావరణంలో పెరగడం వల్ల ఈమెకు ప్రాయంతోపాటు నాటకకళా శిక్షణ, నటనా ప్రావీణ్యత కూడావృద్ధి చంద్రునిలా పెరిగింది.

నాటకరంగంలో యీమె మొదటిసారిగా 'సక్కుబాయి' లో కథానాయికపాత్ర ధరించింది. పుష్పపుట్టగానే పరిమళించినట్లు ఆనాడే యీమె విశిష్టత నలువైపుల ఎల్లల్లోకి ప్రాకిపోయింది.

శ్రీ వేదాంతకవిగారి, 'తెలుగుతల్లి' నాటకంలో 'భారతి' వేషంవేసి పండిత పామరుల చేతకూడ శభాష్ అనిపించుకుంది.

1949 లో ఆంధ్రనాటక కళా పరిషత్‌వారు ఏలూరులో నాటకాలపోటీలు జరిపారు. 'పరిత్రాణం' నాటకంలో కథానాయికగా వేసింది. ఆసంవత్సరం పరిషత్ జడ్జీలుగా మాధవపెద్ది వెంకట్రామయ్య, డాక్టరు గోవిందరాజుల సుబ్బారావు, టి. వి. సుబ్బారావు, స్థానంనరసింహారావు, బందా కనక లింగేశ్వరరావుగార్లున్నారు. ఉత్తమ నటిగా తిలకంను ఎన్నిక చేశారు. ఈమె ప్రజ్ఞా పాటవం మరింత విస్తృత మయింది. ఆంధ్రదేశంలో పలుచోట్ల మరికొన్ని నాటకాల్లో ఈమె నటనాశక్తిని చూపించే అవకాశం కలిగింది.

అమలాపురంలో శ్రీపినిసెట్టి శ్రీరామమూర్తి వ్రాసిన 'కులంలేనిపిల్ల' నాటకం ప్రదర్శన జరిగింది. ఆనాటకప్రదర్శనలో యీమె నటనను ప్రముఖ తెలుగు సిని చిత్రహాస్య నటుడు కీ. శే జోగారావుచూశారు. ఈమె నటనకంటే గానమాధుర్యం అతనిని ఎక్కువగా ఆకర్షించింది. జోగారావు శ్రీ బి. వి. రామానందంగారికి నేపథ్య గాయనిగా పరిచయం చేశారు. కాని శ్రీ రామానందంగారు ఈమెముఖకవళికలూ వాటిలోగల భావప్రకటనాశక్తిని చూసి, తనుతీయబోయే 'పెంకిపిల్ల' చిత్రానికి కథానాయికగా ఎన్నుకున్నారు. ప్రథమ సోపానంలోనే ఈమె చిత్రరంగంలో కథానాయికస్థానం అలంకరించుకుంది. కాని కాలగమనంలో యీమె చిత్రరంగానికిదూరమైంది. అయినా యీమెలో ఉత్సాహం



నటి రామతిలకం

ఆగిపోయిన పరిశ్రమలో సేవచేయాలనే ఆకాంక్షతో 1956 లో అనువాద చిత్రాలలో నటించడం ప్రారంభించింది. ప్రముఖ తారలకు ఈమె తనగొంతు నెరువిచ్చి ఆయాపాత్రలకు న్యాయం చేకూర్చింది.

క్రమేణా వరుణవారి 'చక్రపాణి' లోను, అంజలీపిక్చర్సువారి 'అనార్కలి' లోనూ, విహారిణివారి 'బండరాముడు' మొదలైన చిత్రాలలో—ధరించినవి చిన్నవేషాలైనా—ఎంతో రసవత్తరంగా, సహజంగా నటించింది ఇప్పటికీ అవకాశం కలిగినప్పుడు నాటకాలలో వేషాలు వేస్తూనేఉంది

నేటి యువదర్శకులలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న శ్రీ ప్రత్యగాత్మ గారు తమ అంతర్గర్భిత మైన కళా ప్రౌఢిమను వెలిగించి 'ఆత్మఆర్ట్స్' అను బేనర్ లో, తనే దర్శకత్వ సారధ్యం వహిస్తూ, నిర్మిస్తున్న 'చిలుకా—గోరింకా' చిత్రంలో 'సంతాన సౌభాగ్యలక్ష్మి' పాత్ర నిచ్చారు సమర్థులైన వారిని వెతికి వెలుగులోకి తిరిగి తీసుకురావడంలో, శ్రీ ప్రత్యగాత్మలో ఒక ప్రత్యేక ఆత్మ విశ్వాసం మాత్రానేవుంది

శ్రీ మానాపురం అప్పారావు దర్శకత్వంలో తయారవుతున్న రామకృష్ణా పిక్చర్సువారి 'తారాశశాంకం', దేవిచిత్రాలయా వారి 'లక్ష్మీ నారాయణ' చిత్రాలలోనూ ఈమె చక్కని పాత్రలు ధరిస్తుంది.

తిలకం తన కళాపథంలో పురోగమించే అవకాశం తెలుగు చిత్రరంగం ఎలాకల్పిస్తుందో వేచి చూద్దాం

—ధర్మాజీ ●



హిందీ 'మృగనయన' షూటింగ్ సందర్భంలో నటి రాజశ్రీతో సంభాషిస్తున్న దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు.

సినిమా వార్తలు

హైదరాబాద్ మూవీస్ అర్ధరాత్రి

హైదరాబాద్ మూవీస్‌వారు తాజాగా హారిఫిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జనవరి 13వ తేదీన వాహినీస్టూడియోలో శాంత కాలితో శాస్త్రయుక్తమైన పూజతో చిత్రం షూటింగ్ ప్రారంభించారు. ఆరోజు యీ చిత్రంలో కథానాయకిగా కనిపించనున్న శారదతో చిత్రీకరణ చేశారు. హైదరాబాద్ మూవీస్‌వారు ఇదివరకు ఎన్నడూ ముహూర్తాలు, పూజలు చేసి చిత్రాల షూటింగ్ ప్రారంభించలేదు. ఈ చిత్రానికి 'అర్ధరాత్రి' అని నామకరణం చేశారు.

ప్రారంభోత్సవానికి శ్రీయుతులు జగ్గయ్య, సి. యస్. రావు మొదలగు ప్రముఖులు హాజరైనారు. ఈ చిత్రంలో కథానాయకుడు జగ్గయ్య. కొన్ని చిత్రాలలో మనకు సాత్విక పాత్రలలో కనిపించే నిర్మల యీ చిత్రంలో పరుష గయ్యాళి వేషం వేస్తున్నది.

తెలుగుకు క్రొత్త యువతీ యువకుల్ని కూడా యీ చిత్రం ద్వారా వెండి తెరకు పరిచయము చేయాలని నిర్మాత శ్రీ పి. గంగాధరరావు అన్వేషిస్తున్నారు.

రచన—ఆత్రేయ, సంగీతం—కోదండపాణి. ఈ చిత్రానికి దర్శకత్వం నూతన దర్శకుడు పి. సాంబశివరావు వహిస్తున్నారు.

నూతన్ గానం

ఆత్మా ఆర్ట్స్ అధినేత శ్రీ ప్రత్యగాత్మ తన స్వంత చిత్రం 'చిలకా—గోరింకా' నిర్మాణం చివరి దశలో ఉంది. ఈ చిత్రంలోని ఒక ముఖ్యమైన సన్నివేశంలో 'కల' ఉంది. కలలో పాట కృష్ణకుమారి, కృష్ణంరాజు, శాంతలతో చిత్రీకరిస్తారు.

ఈ పాటను శ్రీ శ్రీ వ్రాశారు. ప్రముఖ హిందీ నటి నూతన్, పి. సుశీల, జానకి, జయదేవ్ పాడగా రికార్డింగ్ చేశారు.

ఈ చిత్రానికి కావలసిన పాటలు అన్నీ శ్రీశ్రీ వ్రాశారు. సంభాషణలు—ఆచార్య ఆత్రేయ వ్రాశారు. సంగీతం—టి. వి. నలతిరావు. నిర్మాత, దర్శకుడు—కె. ప్రత్యగాత్మ.

పాదుకాపట్టాభిషేకం

అమరావతి చిత్ర వారి 'పాదుకా పట్టాభిషేకం' చిత్రానికి యీ నెలలో ఎనిమిది రోజులు షూటింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి నెలతో యీ చిత్రం పూర్తి అవుతుంది.

ఈ చిత్రంలో కాంతారావు, బాలయ్య, నూతన నటుడు శశికాంత్, నాగరాజా, ధూళిపాళ, రమణారెడ్డి, కృష్ణకుమారి, జయంతి, లీలావతి, మాలతి, విద్యావతి, సూర్యకాంతం మొదలగువారు నటిస్తున్నారు. హరనాథ్, వాణిశ్రీ గెస్టు ఆర్టిస్టులుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఘంటసాల సమకూరుస్తున్నారు. దర్శకత్వం: టెక్నికల్ యూనిట్.

రాజలక్ష్మీ లో కృష్ణ-జయలలితలు

రాజలక్ష్మీ వారు తాజాగా నిర్మించనున్న హారిఫిక చిత్రానికి రచన ఆత్రేయ, కథానాయకుడుగా కృష్ణ (తేనె మనసులు) నాయకిగా జయలలితను ఎన్నుకున్నారు. మిగతా తారాగణం ఎన్నిక జరుగుతుంది.

ఈ చిత్రానికి దర్శకత్వం—శ్రీ మల్లికార్జునరావు వహిస్తారు. నిర్మాతలు—సుందరలాల్ నహతా, డూండీ.

భక్తప్రహ్లాదకు మరోపాట రికార్డింగ్

ఏ. వి. యం. వారు తెలుగులో నిర్మిస్తున్న 'భక్త ప్రహ్లాద' చిత్రం పూర్తిగా రంగులలో తీస్తున్నారు. ఈ చిత్రానికి కావలసిన ఒకపాటను జనవరి 22 తేదీ: శ్రీమతులు పి. సుశీల, యస్. జానకిలు పాడగా ఏ. వి. యం. లోనే రికార్డింగ్ చేశారు. సంగీత దర్శకత్వం—యస్. రాజేశ్వరరావు వహించారు.

ఈ చిత్రంలో యస్. వి. రంగారావు, అంజలీదేవి, ధూళిపాళ, బేబి రోజారాణి మొదలగువారు నటిస్తున్నారు.

ఏ. వి. యం. వారే తెలుగులో హారిఫిక చిత్రాన్ని కూడా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రేలంగి, హరనాథ్, జి. వరలక్ష్మి, జమున, బేబి పద్మిని మొదలగువారు నటిస్తున్నారు.

తెలుగులో కన్నడచిత్రం

'బెట్టద హులి' అంటే కొండ పులి అని అర్థం. కన్నడంలో 'బెట్టద హులి' అనే చిత్రం విజయవంతమైంది. ఈ చిత్రానికి దర్శకుడు అమంచర్ల శేషగిరిరావు. కన్నడంలో విజయవంతమైన ఆ చిత్ర కథను ప్రముఖ తారాగణంతో తెలుగు, తమిళ భాషలలో శ్రీ అమంచర్ల శేషగిరిరావు దర

కష్టంతో నిర్మించడానికి సర్వ సన్నాహాలు చేస్తున్నారు. నర్తకీమణి నిర్మల బరుగ గానే పెళ్ళిమాదయి చేశారు.

తారా శశాంకం
ఔట్ డోర్ షూటింగ్

'రామకృష్ణ పిక్చర్సువారు నిర్మిస్తున్న 'తారాశశాంకం' చిత్రం అవుట్‌డోరు షూటింగ్ ఈ మధ్య జరిపారు. ఈ షూటింగ్‌లో దేవిక, రామకృష్ణ, అల్లు రామలింగయ్య, బాలకృష్ణ, వాణిశ్రీ పాల్గొన్నారు.

ఈ చిత్రంలోకి కావలసిన నాలుగు పాటలను కూడా రికార్డింగ్ చేశారు: గాయకులు పి. బి. శ్రీనివాస్, పి. సుశీల, పి.పి. కోమల పాడగా రికార్డింగ్ చేశారు. సంగీతం—శ్రీ టి. వి. రాజు సమకూర్చారు.

ఇంకా ఈ చిత్రంలో గుమ్మడి కాంతారావు, పి. సూరిబాబు, లింగమూర్తి వగైరాలు నటిస్తున్నారు. ఈ చిత్రానికి నిర్మాత—కె. సత్యనారాయణ, దర్శకుడు—మానాపురం అప్పారావు.


పిటుదల్ వారి చిత్రం
తెలుగు పెళ్ళి పూర్తి

పిటుదల్‌వారు మళ్ళా తెలుగు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీ రామకృష్ణ నాయక్ నాయకుడు. ఇంకా ఈ చిత్రంలో శశి, సూర్యకాంతం, రాజబాబు, జూపల్లి కుటుంబరావు, రావి కొండలరావు, జయంతి, వాణిశ్రీ మొదలగువారు నటిస్తున్నారు.

ఇంతవరకు రెండు పెళ్ళి పాటి పూర్తి చేశారు. కథ—ముళ్ళపూడి కృష్ణ, సంగీతం—కె.వి. మహాదేవన్ సమకూర్చుతున్నారు. పిటుదల్ స్టూడియో అదివరకు 'మనసు మాంగల్యం' చిత్ర నిర్మాత—దర్శకుడు అయిన జోసెఫ్ తలియత్ ఈ చిత్రానికి నిర్మాత—దర్శకుడు. ఈ చిత్రం వారి స్వంత స్టూడియో 'పిటుదల్'లో నిర్మిస్తున్నారు.

'కన్నె మనసులు' చివరి రీళ్ళు పూర్తి

బాబూ మూవీస్‌వారి 'కన్నె మనసులు' చిత్రం ఇంతవరకు ఎనిమిది రీళ్ళు పూర్తి అయింది. చిత్రంలో జరిగే నాటిక సెట్లో మద్రాసులో షూటింగ్ పూర్తి



'పరమానందయ్య శిష్యుల కథ'లో కె. ఆర్. విజయ, ఎల్. విజయలక్ష్మి


అవుతుంది. మిగిలినదంతా అవుట్‌డోర్ షూటింగుకు సంబంధించిన దృశ్యాలు. ఇంతవరకు ఎవరూ చిత్రీకరించని ప్రదేశాల్లో ఈ అవుట్‌డోరు దృశ్యాలు చిత్రీకరిస్తారు.

ఇంతవరకు ఐదు పాటలను రికార్డింగ్ చేసి చిత్రీకరించారు. ఇంకా మూడు పాటలను రికార్డింగ్ జరిపి చిత్రీకరించాలి.

ఈ చిత్రంలో గుమ్మడి, రామ్మోహన్, కృష్ణ, కృష్ణమూర్తి, కె. వి. చలం, వెంకటేశ్వరరావు, చలపతిరావు, సుకన్య, సంధ్యారాణి, సూర్యకాంతం, పుష్పకుమారి మొదలగువారు నటిస్తున్నారు.

కథ—ముళ్ళపూడి వెంకట రమణ, సంభాషణలు—యస్. ఆర్. నంది సమకూర్చారు. సంగీతం—కె. వి. మహాదేవన్. నిర్మాత—సి. సుందరం. దర్శకుడు—ఆదుర్తి సుబ్బారావు.

—ప్రకాశ్



'పుణ్యగౌరవం'లో కాంచన, అన్నపూర్ణ, రామచంద్ర

కూచిపూడి నృత్యాలు

మద్రాసు నగరంలో ఎల్లప్పుడూ ఏదో విశేషం వుంటుంది. సంగీత కచ్చేరీలు, నృత్య ప్రదర్శనలతో ఎప్పుడూ కళకళలాడే యీ నగరంలో ఉంటున్న తెలుగువారు—అచ్చమైన సిసలైన తెలుగువారి నృత్యం 'కూచిపూడి' ని మరువజాలరు.

'త్యాగరాయనగర్'లోని 'వాణీమహల్'లో కుమారి యువశ్రీ రమ నృత్య ప్రదర్శన ఇచ్చింది. కుమారి రమ తొలుతనుంచి 'కూచిపూడి'లో మంచి ప్రవేశాన్ని పొంది ఉన్నది. లోగడ ఎన్నో ప్రదర్శనలలో రసికుల మన్ననలను పొందారు. అందువల్ల రమ నృత్యం మద్రాసువారికి కొత్త కాదు.

అచ్చమైన తెలుగువారి నృత్యం 'కూచిపూడి' అంటారు. కేవలం భరత నాట్య సంప్రదాయాలతో నిండిపోయిన మద్రాసులో 'కూచిపూడి' నిజంగా క్రొత్తదే. త్యాగరాయనగర్‌లో శ్రీ వెంపటి చిన సత్యంగారి ఆధ్వర్యాన స్థాపించబడిన 'కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ' యీ నృత్యాలను ప్రచారంలోకి తీసుక రావటం జరుగుతున్నది.


కుమారి రమ నృత్య ప్రదర్శనకు మెడ్రాస్ అధికారి శ్రీ కె. వి. నాగేశ్వర అధ్యక్షత వహించారు. ప్రముఖ సినిమా నటులు శ్రీ కె. జగ్గయ్య ప్రసంగించారు. బహుమతులు శ్రీమతి రాజలక్ష్మి సుబ్రహ్మణ్యం ప్రదానం చేశారు. కూచిపూడి నృత్యం యొక్క



చంద్రకళ

విశిష్టతను గురించి, దీని ప్రారంభం గురించి ప్రధాన అతిథులు ముగ్గురు ప్రసంగించారు.

కుమారి రమ ఆనాటి కార్యక్రమంలో ఎందరో రసజ్ఞులు, కళాకారుల సమక్షంలో 'కూచిపూడి' నృత్యంలోని వివిధ రీతులను ప్రశంసనీయంగా ప్రదర్శించారు. కుమారి రమ ప్రదర్శించిన నృత్య ప్రదర్శనకు, వారి సోదరి కుమారి స్వర్ణకుమారి



యువశ్రీ రమ

గానం నిండుదనాన్ని చేకూర్చింది.

నర్తకి రమ, ఆమె బృందమూ కలిసి పశ్చిమ బెంగాల్ మొదలైన రాష్ట్రాలలో ప్రదర్శనల నిమిత్తం వెళుతున్న సందర్భంలో యీ కార్యక్రమాలను వాణీమహల్‌లో ఏర్పాటు చేశారు. ఇందులో విరామ సమయాలలో బేబి సురేఖ, బేబీ విజయలక్ష్మి జానపద గేయాలకు నృత్యాలుగా ప్రదర్శించారు. వీరిద్దరూ శ్రీ కృష్ణా శిష్యురాండ్రు.

ఆదివారంనాడు జరిగిన మరో సాంస్కృతిక కార్యక్రమంలో కుమారి చంద్రకళ, చక్కని నృత్యాలను ప్రదర్శించింది. చంద్రకళ కూడా కూచిపూడి నృత్యాలను ప్రదర్శించింది. లోగడనే ఒక తెలుగు చిత్రంలో నటిగా పరిచయం అయిన చంద్రకళ హావభావ ప్రకటనలో చూపిన నేర్పు ప్రేక్షకులను ముగ్ధులను చేసింది. నర్తకికి కావలసిన శరీర సౌష్ఠవం చంద్రకళలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అందువల్లనే యీ నృత్యం కూడా బాగా రక్తి కట్టింది. కూచిపూడి ఆర్ట్స్ అకాడమీవారు యీ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

మొత్తంమీద శ్రీ వెంపటి చిన సత్యం ఆధ్వర్యాన కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ'లో శిక్షణ పొందిన యిద్దరు నర్తకీమణులు మద్రాసువారి ప్రశంసను బాగా పొందారు. అందుకు కారణం నృత్య రీతులపట్ల వారికున్న అభినివేశమే!

(ఒక విలేఖరి)

అత్తగారి కథలు

[అత్తగారి కథలు : సాహిత్య అకాడమీ అవార్డు అందుకొన్న కథల సంపుటి. రచన : భానుమతీ రామకృష్ణ. ప్రచురణ : యం. శేషాచలం అండ్ కంపెనీ, మద్రాసు, మచిలీపట్టణము, సికింద్రాబాదు. వెల రూ. 2—50.]

తెలుగు సినిమారంగంలో ప్రముఖనటిగాను, మధుర గాయనిగాను ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొన్న శ్రీమతి భానుమతీరామకృష్ణ తెలుగు పాఠకులకు 'అత్తగారి కథలు' రచయిత్రిగా కూడా పరిచితులే.

సాహిత్య అకాడమీ అవార్డు అందుకొన్న యీ కథల సంపుటికి రెండవ ముద్రణ కూడా మొన్ననే సంక్రాంతికి వెలువడింది. శ్రీయుతులు వి. వి. రామన్నార్, కొడవటిగంటి కుటుంబరావుగార్ల పీఠిక, పరిచయాలతో వెలువడిన యీ పుస్తకానికి శ్రీ బాపు బొమ్మలు ప్రత్యేకమైన ఆకర్షణ.

కథలను గురించి కొత్తగా చెప్పవలసిన పనిలేదు. ఆంధ్ర సచిత్ర వారపత్రికలో యివి లోగడనే ప్రచురితమయ్యాయి. బహుధా ప్రశంసలందుకొన్నాయి. అత్తగారిపాత్ర, తెలుగువారి యింట బాగా ప్రసిద్ధి కెక్కినదే. అలాంటి అత్తగార్ని మరో కోణంనుంచి ప్రతిభావంతంగా చిత్రించారీ రచయిత్రి.

యం. శేషాచలం అండ్ కో వారు ప్రచురించిన యీ పుస్తకం అందంగా ఉంది. గెటప్ కొత్తగాను, రమ్యంగాను ఉంది. —వి.



'పద్మశ్రీ' బిరుదు అందుకొన్న శ్రీమతి భానుమతీరామకృష్ణ

పుస్తకాలు

మహాభక్త శ్రీ గోస్వామి తులసీదాస్ జీవిత చరిత్ర:

కృతికర్త: సాహిత్యసుధాకర్ డా. బుడ్డిగ [illegible]దినారాయణమూర్తి. ప్రచురణ కర్తలు: శ్రీ శివరామకృష్ణ బుక్‌హౌస్, విద్యావిషయిక ప్రకాశకులు, మెయిన్‌రోడ్, భీమవరం. ప. గో. జిల్లా, పేజీలు: 255, వెల: రు. 3—75 పై.

భారతదేశము పుణ్యభూమి. మహాభక్తులు [illegible]నించిన ఆర్యావర్తము. సూరదాసు, కబీర్‌దాసు, తులసీదాసు, రామదాసు ఇత్యాది దాసులు జన్మించి గాన మొనరించిన పుణ్యభూమి దేశము. ఈ దాసులవలలో [illegible]తిత వరసరము [illegible]ంచిపోయినది. భగవద్భక్తి [illegible] చోట భాగవత స్మరణము జరుగుట కూడ ప్రసాద [illegible] విషయము. ఈ కారణమువలనే భారతీయు [illegible] మహాభక్తుల చరిత్రములు [illegible]ముగ, నాటకములుగ, జీవిత చరిత్రములుగ [illegible]బడుచున్నవి. [illegible] ఆ భాగవత [illegible] కవిశ్రేష్ఠులు కూడ అయినచో, వారిని [illegible] కథలు మరింత ప్రాచుర్యము వహించును. [illegible] భాషయందు తులసీదాసు రామాయణమును [illegible] ప్రాచుర్యము, [illegible] గల ప్రాము[illegible], ఆ భాషయందు మరియే యితర కావ్యము[illegible], కావ్యకర్తలకు లేవు. తులసీదాసు భక్తులలో మహాభక్తుడు. తులసీదాసువిరచిత 'రామచరిత మానస్' మహాకావ్యములకు [illegible].

రామచరిత మానసమునకే వచ్చే [illegible]. [illegible] తెనుగున [illegible]. వాల్మీకి రామాయణ[illegible], వరియును అనువాదము తెనుగున [illegible] తులసీదాస విరచితమగు రామాయణ మానసము [illegible] ప్రశస్త్యకారణము [illegible], తెనుగునాట తులసీరామాయణమునకు విశేషమగు ప్రాచుర్యము, [illegible]. రామాయణమువలన [illegible] తులసీదాసునకు గూడ తెనుగు [illegible] శాశ్వతమగు స్థానము లభించినది. ఆ మహా భక్తుని జీవిత చరిత్ర [illegible] మరింత [illegible].

డా. బుడ్డిగ ఆదినారాయణమూర్తిగారు 1959 సంవత్సరములో తీర్థయాత్రలు చేయుచు, ఉత్తర [illegible] కాకతాళీయముగ 'తత్త్వ [illegible]' యను గ్రంథమును [illegible].

ఆ [illegible] వారు శ్రీరామచరిత మానసమును [illegible] ఆ పుస్తకమునందు ప్రకాశకులు [illegible] శ్రీ గోస్వామి తులసీదాసు సంక్షిప్త జీవితమును [illegible] "మహామహుని జీవితచరిత్ర [illegible]" [illegible] రచించిన [illegible] [illegible] యాయన చరిత్రకు సంబంధించిన విషయములను [illegible] తెలిసికొనుచు, [illegible] వారిని [illegible] కొని, యూరపు [illegible] పలుమారులు తిరిగి, శ్రీ తులసీదాసు పర్యటించిన ప్రదేశములను, నివసించిన యిండ్లను, [illegible] యితర గ్రంథములు రచించిన తావులను చూచి పుస్తక విక్రేతలను, సాధువులను, సన్యాసులను, వర్తకులు మొదలుగాగల వారలనుండి విషయము సేకరించు గాపించ్చుచు," చివరకు 1960 మార్చి నాటికి [illegible] గ్రంథరూపమున వ్రాయుట్టి వారట. ఈ గ్రంథము శ్రీ శ్రీ శ్రీ కాళ్యారి నరసింహ మూర్తిగారికి అంకితమీయబడినది.

డా. నారాయణమూర్తిగారికి రచనలు చేయు వేళయున్న [illegible] మెండుగ నున్నట్లు యున్నది. రచనలు చేయుట కత్తి [illegible] అను విషయము వారు తెలిసికొనవలయును. జీవితచరిత్రలు వ్రాయుటకు [illegible] ఆ వ్యక్తితో [illegible] పరిచయము లేనిచో ఆ జీవితచరిత్ర రచన అవాస్తవికముగ అభూత కల్పనలతో నిండియుండుట [illegible]. వ్యక్తిగత పరిచయమేర్పడుటకు [illegible] లేనపుడు, కనీసము ఆ వ్యక్తి పూర్వాపరములు తెలిసిన వ్యక్తులతోగాని, ఆ వ్యక్తిని గూర్చి వ్రాసి సంఘటనలాధారముగ వ్రాయబడిన గ్రంథములతో గాని సన్నిహిత సంబంధము [illegible] యును. తులసీదాసుతో వ్యాసరు గారికి వ్యక్తిగత పరిచయ మేర్పడుట కవకాశము లేదు. కనీసము తులసీదాసును చూచిన వ్యక్తులతో సంబంధము శ్రీ బుడ్డిగ వారికి ఏర్పడు సంబంధమును ఏర్పడు వలను పడదు. అందువలన నారాయణమూర్తిగారు ఎంతగా యత్నించినను, హేతుయుక్తమగు గ్రంథమును సమర్పింప లేకపోయినారు. ముఖ్యముగా [illegible] నుండి రచయిత [illegible] తాము ప్రాపించునట్లు అద్భుత మాంత్రికుని చిత్రించినారేగాని, మహాభక్తు



ఫోటో: ప్రభాకర్ మహాదిక్

నీగ తులసీదాసుని చిత్రించలేకపోయినారు. 'తులసీదాసు ప్రార్థనపై హనుమంతుడు కోట్లకొలది వానరముల రావించి ఢిల్లీ పాదుషాకు బుద్ధి చెప్పును! మృతుడైన బ్రాహ్మణ బాలకునకు హనుమంతుని ద్వారా ప్రాణదానము చేయించును!! భగవన్నామ సంకీర్తన ప్రభావమునకై నందీశ్వరుని రావించి వానిచే అన్నమును దినిపించును!!!' డాక్టరుగారి దృష్టిలో మహాపురుషులీ అద్భుతముల నన్నింటిని జూపించినచే మహాపురుషులగుదురన్న గాబోలు! భగవాన్ రమణమహర్షి ఏమి అద్భుతములను జూపించెను? యోగిపుంగవులగు కంచికామకోటి పీఠాధిపతులు ఎన్నెన్ని అద్భుతములను జూపించినారు? అద్భుతములను చేయుట, భగవత్ సాక్షాత్కారము పొందిన మహానుభావునకు ఒక క్షుద్ర ప్రక్రియ. శ్రీ నారాయణమూర్తిగారు నిట్టనిలువుగ ఆ భ్రాంతియందు పడిపోయి, జీవితచరిత్ర చిత్రణమును ఒక గారడి పుస్తకము చేసినారు. విషయప్రాధాన్యముగల ఈ పుస్తకమున విషయమంతయు నిటుల కాకమ్మ, పిచ్చికమ్మ కథలమయమై పోయినది. శైలి చూచినను, ఈ గ్రంథము, పదునెనిమిది, పందొమ్మిదియవ శతాబ్దుల యందు వెలువడవలసినదిగా నున్నదిగాని, ఇరువదియవ శతాబ్దపు రచనగా తోచుటలేదు. ఉదాహరణమునకు ఈ క్రింది వాక్యములు చాలును.

"అందెలచప్పుడు శాంతింపగ నొడ్డాణపు ధ్వనుల చెలరేగెను. భర్త రతిచేత సలసిపోగా గాంతయే పురుషుడై పురుషాయితము నాచరించుచున్నది. విపరీతమగు రతము నవిపరీతముగను, నవిపరీతములగు రతము విపరీతముగను నగుచున్నది. ఏలన? లోకమున లతయే వృక్షము నధిరోహించును గాని, తరువు లత నారోహింపదు. కాని యీ రతమునందు లతపై వృక్షమును,వృక్షముపై లతయు నెక్కుచుండును..." "చలించుచుండు కుచంబులు గలిగినట్టియు, చెదరిన ముంగురులు గలదియు, చెమటతో గూడిన ముఖము కలదియు, స్వీకరింపబడిన చిరునవ్వులు గలదియు నగు నీ యువతియొక్క పురుషాయితము తన కదృష్టవశమున లభించినదని రామభోలుడు సంతోషించుచుండెను"...."కాంచి, కళత్రమును ద్యజించి నిష్క్రమించెను. అధరము రాగమును విడచెను. చికురములు ముక్తిని బొందెను. ఈ యవస్థయందుండగా సురతాంతమున బ్రాహ్మేశ్వరుడు తన వలువ నీయక దాచుకొనగా నామె యెంతయో కష్టముపై నిలిచి తన వస్త్రమును దనకిమ్మని యాచించుచు గోపముతో బ్రియుని చూచుచుండగా నామె యవస్థనుగాంచిన"- మనసుకు జాలిపడవలసినదే తప్ప ఆ భర్తకేమియు జాలిలేదు. రామభోలునకు వివాహమైన పిదప అతని శృంగారచేష్టలు దాదాపు అరువది పుటలవరకు వర్ణింపబడినవి. ఈ భాగము గ్రంథమున లేక పోయినను గ్రంథమునకు కలుగు నష్టమేమియులేదు. 'కామిగానివాడు మోక్షకామిగాడు' అను దానిని బోధించుటకు ఇది మార్గముగాదు. దివాకర్ల వేంకటావధానిగారు, 'పీఠిక'లో ఈ జీవిత చరిత్రమున గ్రంథకర్త ప్రసక్తానుప్రసక్తముగా పెక్కు వర్ణనలు కావించియున్నారు. వానిలో విరహ విలాసక్రీడాదులు ముఖ్యములైనవి. ఈ వర్ణనలన్నియు ప్రబంధ వర్ణనలను జ్ఞప్తికి తెచ్చుచున్నవి. వారు వాడిన భాష సరళమై, సరసమై యున్నది. కాని యెడనెడ కొన్ని

పుస్తకాలం

వ్యాకరణస్ఖాలిత్యములు, వైరిసమాసములు దొర్లినవి." అని వ్రాసినారు.

W. G. B. కాలేజీ ప్రిన్సిపాలు గారు, "I dont claim a scholorship in Telugu, at lest so much of it, as can entitle me to write with Authority a review" అంటూనే, "The descriptions are verbose and reminiscent of old literature" అనీ, "It has been a real service that the author has done to the telugu literature by writing this biography" అన్నారు. అంతమాట అనే సాహసము నేను చేయలేను. జీవిత చరిత్రలు వ్రాయబడవలసిన పద్ధతిలో మాత్రము ఈపుస్తకము వ్రాయబడలేదు.

—శ్రీరామచంద్రమూర్తి ●

మనస్తత్వ శాస్త్రము

రచయిత : శ్రీ డి. శ్రీధరబాబు, ఎమ్. ఏ. క్రౌను సైజు, 124 పుటలు. వెల. రెండు రూపాయలు. ప్రకాశకులు—దేశిబుక్ డిస్ట్రిబ్యూటర్స్, శరత్ బిల్డింగ్సు, విజయవాడ—2.

తక్కిన శాస్త్రాలను గురించిన పుస్తకాలు మన భాషలో ఎక్కువసంఖ్యలో వున్నా — మనస్తత్వ శాస్త్రాన్ని—అనగా—సైకాలజీనిగురించినవిమాత్రం అల్పంగానే ఉన్నవి. ఉన్ననికూడా సులభంగా అవగాహనకావడం కష్టం. ఇది చాలా దురవగాహనమైనది. విద్యావేత్తలయిన రచయిత ఇట్టి శాస్త్రాన్ని అందరికీ అర్థమయే రీతిని సొందికగా, క్రమ పద్ధతిలో సంతరించారు. మనస్తత్వం శాస్త్ర ఆవశ్యకత, దాని పరిణామం, ఆనువంశిక లక్షణాలు, అనుభవాలు—ఆలోచనలు, శ్రద్ధావాన్ లభతే జ్ఞానం, ఉద్వేగాల ప్రభావం, జ్ఞాపకశక్తి, మానసిక వైపరీత్యాలు, అధ్యయనం—అలవాటు, వ్యక్తిత్వ రూపకల్పన—అనే శీర్షికల్లో ఆయా విషయాలు చక్కగా వివరించ బడ్డాయి. మనస్తత్వాన్ని అర్థం చేసుకోడానికి అనుకూలంగా శరీరశాస్త్రం, పిండోత్పత్తి, మున్నగు విషయాలు కూడా సందర్భోచితంగా వివరించ బడినవి. విషయ నిరూపణలో అవసరమైన చోట చక్కని ఉదాహరణలు ఈయబడినవి. సులభమైన పద్ధతిలో సైకాలజీలోని ప్రధానాంశాలను తెలుసుకోడానికి యీ పుస్తకం ఎంతో ఉపకరిస్తుంది. శ్రమపడి, విషయాలనన్నింటినీ సేకరించి గ్రంథరూపంలో యిచ్చిన రచయిత కృషి ప్రశంసించదగినది.

—అంగీరస

ఆనందో బ్రహ్మ

శ్రీ కొడాలి గోపాలరావు రచించిన 'ఆనందో బ్రహ్మ' సాంఘిక నాటకం మా కార్యాలయం చేరినది. 84 పేజీలు : వెల : రెండు రూపాయలు. ప్రతులకు : ఆంధ్ర రత్న బుక్‌డిపో, తెనాలికి వ్రాయాలి.

శిథిల హృదయాలు

శ్రీ గరికిపాటి రచించిన 'శిథిల హృదయాలు' సాంఘిక నాటకం మా కార్యాలయము చేరింది. 143 పేజీలు. వెల : రెండు రూపాయలు. కాపీలకు : ఆంధ్రరత్న బుక్ డిపో, తెనాలికి వ్రాయాలి.

వరకట్నాలు

శ్రీ పెండెం వీరయ్య (శ్రీరామశ్రీ) రచించిన 'వరకట్నాలు' సాంఘిక నాటకం మా కార్యాలయం చేరింది. 102 పేజీలు. వెల: రెండు రూపాయలు. ప్రతులకు : ఆంధ్ర రత్న బుక్ డిపో, తెనాలికి వ్రాయాలి.

తానొకటి తలిస్తే

శ్రీ కొడాలి గోపాలరావు రచించిన 'తానొకట తలిస్తే' సాంఘిక నాటకం మా కార్యాలయం చేరింది. 80 పేజీలు. వెల : రెండు రూపాయలు. కాపీలకు : ఆంధ్రరత్న బుక్ డిపో, తెనాలికి వ్రాయాలి.

పనివాడు అను హోటల్ వర్కర్

ఆంధ్రరత్న బుక్ డిపో, తెనాలి వారు ప్రచురించిన 'పనివాడు అను హోటల్ వర్కర్' నాటకం మా కార్యాలయం చేరింది. రచన: నాగశ్రీ, దరిశి వీరరాఘవస్వామి. 71 పేజీలు. వెల: రూపాయిన్నర. ప్రతులకు ప్రచురణకర్తలకు వ్రాయాలి.

జాగృతి

శ్రీ కొడాలి గోపాలరావు రచించిన 'జాగృతి' సాంఘిక నాటకం మా కార్యాలయం చేరింది. 88 పేజీలు. వెల రెండు రూపాయలు. ప్రతులకు : ఆంధ్రరత్న బుక్‌డిపో, తెనాలికి వ్రాయాలి.

ఇంట రంభలుండ....

శ్రీ కొడాలి గోపాలరావు రచించిన 'ఇంట రంభలుండ' సాంఘిక నాటకం మా కార్యాలయం చేరినది. 88 పేజీలు. వెల : రెండు రూపాయలు. ప్రతులకు : ఆంధ్రరత్న బుక్ డిపో, తెనాలికి వ్రాయాలి.

జై జవాన్


శ్రీ కె. బి. అర్జునరావు రచించిన 'జై జవాన్'—పాక్, చైనాల కుతంత్రాలను ఇతివృత్తంగా వ్రాసిన జాతీయ నాటకం మా కార్యాలయం చేరింది. 112 పేజీలు. వెల: రెండున్నర రూపాయలు. ప్రతులకు : శ్రీ వేంకటేశ్వర పబ్లికేషన్స్, విజయవాడ—1 కి వ్రాయాలి.

కనువిప్పు

శ్రీ ఆర్. కె. మోహన్ రచించిన 'కనువిప్పు' సాంఘిక నాటకం మా కార్యాలయం చేరినది. 76 పేజీలు. వెల: రూపాయిన్నర. ప్రతులకు : శ్రీమురళీ పబ్లికేషన్స్, పోర్టురోడ్, మచిలీపట్నం. ●

Edited Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7Thambu chetty Street Madras-1. Phones ;Editorial, 21747; Other depts ; 29766. Chief Editor; S. Sambhu Prasad.





అందమైన ముఖవర్చస్సునకు
ఎక్కువ కాలం నిలిచే పరిమళమునకు

టాల్కమ్ పౌడరు

CRITERION RP. 78